మన సమగ్ర
ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

రాజన్న సిరిసిల్ల	శనివారం	21.11.2026	సంపుటి : 01	సంచిక : 321	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	SATURDAY	21.11.2026	Volume : 01	Issue :321	Pages : 12	Cost : 2/-

మతం, కులం పేరుతో
బీజేపీ రాజకీయాలు!

● ఓట్ల కోసమే ప్రజల మధ్య విభజనలకు ప్రయత్నం ● అమిత్‌షాకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్..
దక్షిణాది ప్రయోజనాలకు డీలిమిటేషన్ ప్రమాదకరమని ఆందోళన



హైదరాబాద్,నవంబర్ 20 : ఓట్ల కోసం బీజేపీ కుల, మత రాజకీయాలకు పాల్పడుతోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హిందూ, ముస్లింల ఓట్ల కోసం ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వారి మధ్య పెద్దగా పోటీ లేదని వ్యాఖ్యానించారు. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే అమిత్‌షా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఓవైసీని ఓడించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ మాత్రం అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ హయత్‌లో శుక్రవారం జరిగిన 'ఏబీపీ న్యూస్ సదరన్ రైజింగ్ సమ్మిట్-2026'లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని జాతీయ,

మిగతా2లో...

నాగరికతల అనుసంధానానికి
సాంకేతికతే వారధి

● ఎస్‌సీఓ దేశాల మధ్య సాంస్కృతిక సహకారానికి ప్రధాని మోడీ పిలుపు
● తొలి నాగరికతా సంభాషణల వేదిక ప్రారంభం.. వారసత్వ సంపదనుడ
భవిష్యత్ తరాలకు అందించడంలో సాంకేతికత కీలకం



న్యూఢిల్లీ,నవంబర్ 20 : ప్రపంచ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడంలో ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, నాగరికతల మధ్య పరస్పర అవగాహన పెంపొందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఢిల్లీలో తొలి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నాగరికతా సంభాషణల వేదికను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యం, భద్రతకే పరిమితం కాకూడదని, సాంస్కృతిక అనుబంధానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వేల ఏండ్ల

మిగతా2లో...

ఉక్రెయిన్‌పై
రష్యా భీకర దాడులు

● 400 డ్రోన్లు, 100 క్షిపణులతో విరుచుకుపడిన రష్యా సేనలు ● 8 మంది మృతి.. 28 మందికి గాయాలు.. కీవ్‌లో మూడు వంతెనలు ధ్వంసం



కీవ్,నవంబర్ 20 : అమెరికా, చైనా దేశాధినేతలతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్రైపాక్షిక చర్చలు జరిపిన కొద్ది గంటల్లోనే ఉక్రెయిన్‌పై రష్యా సేనలు భారీ దాడులకు పాల్పడ్డాయి. శుక్రవారం

మిగతా2లో...

సిద్దిపేటలో పోటీకి రా.. ప్రజల ముందే
తేల్చుకుందాం!

కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్సే
299:512 నిష్పత్తికి అంగీకరించినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా..
నిరూపించలేకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా?



హైదరాబాద్, నవంబర్ 20 : సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి తనపై పోటీ చేయాలని, ప్రజల ముందే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట

మిగతా2లో...

విద్యారంగానికి దిక్సూచి..
చుక్కా రామయ్య

● 101వ జన్మదిన వేడుకల్లో ఘనంగా సత్కారం..
విద్యా సేవలను కొనియాడిన ప్రముఖులు



దుర్కి దుర్గామాత
ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం.

- ఉదారత చాటుకున్న బీఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాస్.
- ఆలయ కమిటీ,గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆర్థిక సహాయం.
- దాతను శాలువాతో ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు, నాయకులు.
- నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన మోరిల్ శ్రీనివాస్.





బాన్సువాడ/ప్రజావాణి:-
నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలోని శ్రీ దుర్గామాత ఆలయ అభివృద్ధికి బాన్సువాడ బీఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాస్ తన ఉదారతను చాటుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ బీఆర్ఎస్ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం ఆయన రూ.1,00,000 నగదును విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఆయనకు,ఆయన కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం మోరిల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.దుర్కి గ్రామస్తుల భక్తిశ్రద్ధలు, ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు చేస్తున్న కృషి నా మనసును ఎంతో పులకింపజేసిందని.ఆలయం మరింత అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో నా వంతుగా ఈ చిన్న సహాయం అందించానని.ఆ దుర్గామాత ఆశీస్సులు దుర్కి గ్రామంతో పాటు బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండి ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. నన్ను ఎల్లప్పుడూ ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాగౌడ్,జింక సుభాష్, ఉప్పని మోహన్,జి.దేవదాస్, బీఆర్ఎస్ నాయకులు అంజా గౌడ్,సంజీవులు, మోహన్,సాయ గౌడ్,సురేష్, లక్ష్మణ్, మద్దూర్ సాయి,బాలయ్య,గొట్టి సాయిలు,గ్రామ పెద్దలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కావేరి జలాలు ఉంటే తమిళనాడుకు
ఇచ్చేవాళ్లం

● మా రాష్ట్రంలో తాగడానికి కూడా నీళ్లు లేవు
● కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్ 20 : కావేరి జలాల వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలో సరిపడా నీటి నిల్వలు ఉంటే తప్పకుండా తమిళనాడుకు నీటిని విడుదల చేసేవారమని తెలిపారు. అయితే ప్రస్తుతం కర్ణాటకలో తాగునీటికి కూడా కొరత ఉందని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు.కావేరి జలాల విడుదల కోరుతూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. కర్ణాటక రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని, పరిస్థితి తీవ్రంగా ఉందని చెప్పారు. ఈ ఏడాది కావేరి నదికి సంప్రదాయంగా నిర్వహించే 'బాగిన' పూజను కూడా చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. 11 టీఎంసీల నీటి కోసం పిటిషన్లు కర్ణాటక నుంచి

మిగతా2లో...

మతం, కులం పేరుతో బీజేపీ రాజకీయాలు!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రాజకీయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. బీజేపీ జాతి, మతం, భాష పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం మతపరమైన అంశాలను ముందుకు తెస్తోందని విమర్శించారు. **దక్షిణాదికి డీలిమిటేషన్ ముప్పు** కేంద్ర ప్రభుత్వం చేపట్టాలనుకుంటున్న నియోజకవర్గాల పునర్విభజన దేశంలోని దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తుకు పెను సవాల్‌గా మారుతుందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే ఉత్తరాది రాష్ట్రాలకు అధిక సీట్లు దక్కి, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది ప్రాధాన్యం తగ్గిపోతుందని హెచ్చరించారు. మొత్తం 850 సీట్లలో ఉత్తరాదికి 650, దక్షిణాదికి 195 స్థానాలు మాత్రమే వచ్చే అవకాశం ఉందని వివరించారు.ప్రస్తుతం కేరళలో 20, ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని, 50 శాతం పెంపు తర్వాత కేరళలో 30, యూపీలో 120 స్థానాలు అవుతాయని తెలిపారు. దీంతో రెండు రాష్ట్రాల మధ్య సీట్ల వ్యత్యాసం 60 నుంచి 90కి పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. జనాభా, జీడీపీ ఆధారంగా '50 శాతం ఫార్ములా' అమలు చేయాలని సూచించారు. **543 స్థానాల్లోనే మహిళలకు రిజర్వేషన్లు** మహిళా రిజర్వేషన్ల అమలుకు కొత్త చట్టాలు, రాజ్యాంగ సవరణలు అవసరం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లోనే 181 స్థానాలను మహిళలకు కేటాయించవచ్చని సూచించారు. మహిళలకు నిజంగా ప్రాతినిధ్యం కల్పించాలనే చిత్తశుద్ధి కేంద్రానికి ఉంటే వెంటనే అమలు చేయాలని కోరారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కాంగ్రెస్ సహకరించిందని గుర్తుచేశారు. **తెలంగాణలో బీజేపీకి ఉనికి లేదు** తెలంగాణలో బీజేపీకి రాజకీయంగా పెద్దగా ఉనికి లేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తమకు ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తానని, కేటీఆర్‌ను మాత్రం సీరియస్‌గా తీసుకోనని అన్నారు. కేసీఆర్‌ను 'రావణాసురుడు'గా, కేటీఆర్‌ను 'మేనేజ్‌మెంట్ కోటా' నాయకుడిగా అభివర్ణించారు. బీఆర్ఎస్ నాయకులు పగటి కలల్లో జీవిస్తున్నారని విమర్శించారు. **మోడీ పాలనపై విమర్శలు** ప్రధాని మోడీని 'విజిటింగ్ ప్రైమ్ మినిస్టర్'గా అభివర్ణించిన రేవంత్‌రెడ్డి, ఆయన విదేశీ పర్యటనలపై విమర్శలు చేశారు. సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. మోడీ 12 ఏండ్ల పాలనలో రూ.120 లక్షల కోట్ల అప్పులు చేశారని, గత ప్రధానులందరి పాలనలో కలిపి అప్పులు సుమారు రూ.53 లక్షల కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు, విద్యాసంస్థల నిర్మాణంలో గత ప్రధానుల పాత్రను ప్రస్తావించారు.అదానీకి ప్రజల సొమ్మును మోడీ ప్రభుత్వం మళ్లిస్తోందని ఆరోపించిన సీఎం, తెలంగాణలో మాత్రం పెట్టుబడుల ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని చెప్పారు. రాహుల్‌గాంధీ చేపట్టిన 'ఓట్ చోర్‌గద్దీ చోర్' నినాదానికి దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. యువతలో మార్పు వస్తోందని, మోడీ పాలనపై ఉన్న భయాన్ని 12 రోజుల్లోనే జెన్‌జీ యువత తొలగించిందని వ్యాఖ్యానించారు.

సిద్దిపేటలో పోటీకి రా.. ప్రజల ముందే తేల్చుకుందాం!

(మొదటి పేజీ తరువాయి)

సభలో అభివృద్ధి, ప్రజా సమస్యలు, నిధుల గురించి మాట్లాడకుండా బీఆర్ఎస్ నేతలపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకే సీఎం ఎక్కువ సమయం కేటాయించారని ఆరోపించారు.రాష్ట్రంలో మూడేండ్ల కాంగ్రెస్ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని, సాగునీటిని సక్రమంగా వినియోగించుకోకుండా తెలంగాణను కరువు పరిస్థితుల్లోకి నెట్టిందని ఆరోపించారు. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్షంగా సహకరిస్తోందని మండిపడ్డారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై రుద్దిన కరువని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, అనిరుధ్‌రెడ్డి కమీషన్ల వ్యవహారాన్ని ప్రస్తావించగా, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాలన సరిగా లేదని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు.

దేశవ్యాప్త బీసీ కులగణనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి..
బీసీలకు సామాజిక న్యాయం జరగాలి: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 20 : దేశవ్యాప్తంగా ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) కులగణన చేపట్టాలన్న డిమాండ్‌కు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలంటే సమగ్ర కులగణన అవసరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ మేరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలన్న తమ డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన కేటీఆర్.. బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం చేపట్టే కులగణనకు బీఆర్ఎస్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.కులగణన ద్వారా దేశంలోని బీసీల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థి తులు, విద్యా, ఉద్యోగ రంగాల్లో వారి ప్రాతినిధ్యంపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. జనాభాకు అనుగుణంగా హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ఇది కీలకమని అభిప్రాయపడ్డారు. కేవలం జనాభా లెక్కలతో సరిపెట్టకుండా, ఆ వివరాల ఆధారంగా బీసీల అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.గతంలోనే తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశంపై చొరవ తీసుకుందని వివరించారు. అలాగే, బీసీల సమస్యలు, రిజర్వేషన్ల అంశాన్ని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్‌లోనూ ప్రస్తావించారని తెలిపారు. బీసీలకు న్యాయమైన వాటా దక్కాలంటే కులగణనతో పాటు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుపై కూడా కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా రు. దేశవ్యాప్తంగా ఓబీసీ కులగణన కోసం విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాలు చేస్తున్న ప్రయత్నాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజామున డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడ్డాయి. ప్రపంచ శాంతికి కట్టుబడి ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పుతిన్ ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన తర్వాత ఈ దాడులు జరగడం గమనార్హం. ఎనిమిది గంటలకు పైగా కొనసాగిన దాడుల్లో ఎనిమిది మంది మరణించగా, 28 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. **400 డ్రోన్లు.. 100 క్షిపణులు**రష్యా సేనలు సుమారు 400 డ్రోన్లు, కనీసం 100 క్షిపణులను ప్రయోగించాయని ఉక్రెయిన్ ఆరోపించింది. వీటిలో 120 జెట్ ఆధారిత డ్రోన్లు ఉన్నాయని తెలిపింది. రష్యా దాడులతో రాజధాని కీవ్ తీవ్రంగా దెబ్బతింది. నగరంలో పేలుళ్ల శబ్దాలు వినిపించగా, దట్టమైన పొగలు అలుముకున్నాయి. మూడు వంతెనలు ధ్వంసమవడంతో రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. **పోలాండ్ గగనతలంలోకి రష్యా డ్రోన్లు** దాడుల సమయంలో రష్యా దళాలు పోలాండ్ గగనతలాన్ని ఉల్లంఘించాయని ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. తమ భూభాగంలో కొన్ని వస్తువులు పడటంతో యుద్ధ విమానాలను రంగంలోకి దించడంతోపాటు పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను అప్రమత్తం చేసినట్టు వెల్లడించింది. **జనావాసాలపైనా దాడులు** ఉక్రెయిన్ సైనిక, ఇంధన కేంద్రాలు, ఓడరేవులు, రవాణా మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు చేసినట్టు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఖార్కివ్‌లోని ఆస్పత్రితోపాటు పలు ప్రాంతాల్లో నివాస భవనాలపైనా దాడులు జరిగాయని ఉక్రెయిన్ ఆరోపించింది. మరోవైపు ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువకు పడిపోతున్న సమయంలో దాడుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

కరీంనగర్‌లో బీజేపీ మహా పాదయాత్ర

- 23న జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాక.. రాష్ట్ర నేతలతో కలిసి రెండు కిలోమీటర్ల మేర యాత్ర



హైదరాబాద్,నవంబర్ 20 : కరీంనగర్‌లో ఈ నెల 23న నిర్వహించనున్న బీజేపీ మహా పాదయాత్రలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొననున్నారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకత్వాన్ని పాతరేద్దాం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షిస్తోంది.ఈ నెల 23న ఉదయం 11 గంటలకు నితిన్ నబీన్ హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం కరీంనగర్ వైశ్య భవన్‌కు వెళ్లి మహా పాదయాత్రలో పాల్గొంటారు. వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొనను న్నారు. పాదయాత్రను విజయవంతం చేయాలని రామచందర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. **ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు వివరణ** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో రాజ్యాంగ సంస్థలపై ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు, ఈ ప్రక్రియకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు వివరించడమే పాదయాత్ర ఉద్దేశమని బీజేపీ నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

నాగరికతల అనుసంధానానికి సాంకేతికతే వారధి

(మొదటి పేజీ తరువాయి)

చరిత్ర కలిగిన భారతీయ నాగరికత ప్రపంచానికి ఎన్నో విలువలను అందించిందని పేర్కొన్నారు. దేశంలోని మ్యూజియంలు, గ్రంథాలయాలు, పురావస్తు కేంద్రాల్లో భద్రపరిచిన అపారమైన వారసత్వ సంపదను ఆధునిక సాంకేతికత సాయంతో ప్రపంచానికి పరిచయం చేయవచ్చని తెలిపారు.డిజిటల్ వేదికలు వివిధ దేశాల ప్రజలను, సంస్కృతులను దగ్గర చేస్తున్నాయని చెప్పారు. ఎస్సీఓ సభ్య దేశాల మధ్య భద్రత, ఆర్థిక వ్యవస్థ, అనుసంధాన రంగాల్లో సహకారంతోపాటు నాగరికతల పరస్పర మార్పిడికి కూడా అవకాశాలు విస్తరించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి చరిత్ర, సంప్రదాయాలు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని వివరించారు.మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి భారత్ ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిల్లాలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల్లో పాకిస్తాన్ సహా పలు ఎస్సీఓ సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, నాగరికతల మధ్య సంభాషణలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై ఇందులో చర్చించనున్నారు.

విద్యారంగానికి దిక్సూచి.. చుక్కా రామయ్య

హైదరాబాద్,నవంబర్ 20 : ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య 101వ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు రూపొందించిన 'మన చుక్కా రామయ్య.. వందేళ్ల పండుగ' పుస్తకాన్ని జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమానికి పలువురు రాజకీయ, విద్యా, సామాజిక రంగాల ప్రముఖులు హాజరై రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చుక్కా రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్రను గుర్తుచేశారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు ఎంతో విలువైనవని, ఐఐటీ విద్యను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణలో ఆయనకు సమకాలీకులు లేరని పేర్కొన్నారు.జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. చుక్కా రామయ్య రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలిచారని ప్రశంసించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాకుండా సమాజ మార్పునకు మార్గంగా భావించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు.వందేళ్లు దాటిన వయసులోనూ విద్య, సమాజం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, నాణ్యమైన విద్య అందరికీ చేరాలనే లక్ష్యంతో ఆయన సాగించిన ప్రయాణం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

కావేరి జలాలు ఉంటే తమిళనాడుకు ఇచ్చేవాళ్లం

(మొదటి పేజీ తరువాయి)

11 టీఎంసీల కావేరి జలాలను విడుదల చేయాలని ఆదేశించాలంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. అదనపు పత్రాలను సమర్పించేందుకు తమిళనాడు దాఖలు చేసిన మరో దరఖాస్తును కూడా కొట్టివేయనున్నట్టు ధర్మాసనం సూచించింది.కావేరి జలాలు, మేకెదాటు ప్రాజెక్టుపై తమిళనాడు కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో మాట్లాడతానని డీకే శివకుమార్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, వాస్తవ పరిస్థితులను పార్టీ నాయకులకు వివరిస్తానని పేర్కొన్నారు.

ఏఐ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా మలుస్తామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పెట్టుబడులకు తెలంగాణలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు.

భూముల లీ సర్వేకు మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయి కొలతలకు తేడాలుంటే వాటి కారణాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని పేర్కొన్నారు.భూ వివాదాల పరిష్కారానికి తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి శిబిరాలు నిర్వహించాలి. శిబిరాల అనంతరం మూడు, నాలుగు రోజుల్లో కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. గ్రామ పెద్దలు, బాధిత రైతులు, పక్క భూముల యజమానులతో చర్చించి వివాదాలను పరిష్కరించాలని ఆదేశించారు. ఉమ్మడి భూముల విభజనకు పరస్పర అంగీకారం, చట్టబద్ధత ఉంటేనే అనుమతించాలని స్పష్టం చేశారు.అభ్యంతరాలు, అప్పీళ్ల విచారణ సమయంలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు క్షేత్రస్థాయి పరిశీలనలు చేయాలని సూచించారు. అన్ని అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాతే సెక్షన్ 13 కింద తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆ తర్వాతే భూభారతి రికార్డుల్లో సవరణలు చేపట్టాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు ఈ మార్గదర్శకాలను అమలు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

బాలల ప్రతిభకు బాలోత్సవం వేదిక

- **మార్కులు, ర్యాంకులకే విద్య పరిమితం కాకూడదు**
- **బాలోత్సవ నిర్వహణకు రూ.25 లక్షలు మంజూరు చేసిన మంత్రి జూపల్లి**



హైదరాబాద్,నవంబర్ 20 : పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవాలు మంచి వేదికగా నిలుస్తాయని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విద్యను కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం చేయకుండా విద్యార్థుల్లో కళలు, క్రీడలు, సృజనాత్మకతను ప్రోత్సహించాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీ రమణాచారి అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ బాలల ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాలల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బాలోత్సవ నిర్వహణతోపాటు కళల అభివృద్ధికి సాంస్కృతిక శాఖ తరఫున రూ.25 లక్షలు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను అక్షరాస్యులుగా మార్చడంతోపాటు సమాజంలోని సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించాలని సూచించారు.విద్య, వైద్యం వ్యాపారంగా మారడం ఆందోళనకరమని, కార్పొరేట్ విద్యా విధానం వల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పిల్లల్లోని ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు.రెండు రోజులపాటు జరిగే ఆరో తెలంగాణ బాలోత్సవంలో 25 విభాగాల్లో సుమారు 10 వేల మంది విద్యార్థులు పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత సుద్దాల అశోక్‌తేజ, చొక్కాపు వెంకటరమణ, బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌరీ దేవి పేట సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థి ఉలవల సంధ్యారాణి నామినేషన్!



మన ప్రజావాణి. నవంబర్ 20. ఎటపాక మండలం! పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఉలవల సంధ్యారాణి. గారు. నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని ఆమె నామినేషన్ కార్యక్రమంలో. తెలియ చేశారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత!

గ్రామంలోని. ప్రతి వీధికి. ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేస్తానన్నారు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.. యువతకు ప్రోత్సాహం... మహిళలకు అండ!

తనకు ఒక అవకాశాన్ని కల్పించి. గ్రామ అభివృద్ధికి. తోడ్పడాలని. ఆమె కోరారు!

చౌడేపల్లి జడ్పీటీసీగా జి. కవిత ప్రమాణ స్వీకారం

- భారీ మెజారిటీతో గెలుపొందిన టీడీపీ అభ్యర్థి.. ప్రజాప్రతినిధిగా బాధ్యతల స్వీకరణ





మాన ప్రజావాణిమదనపల్లి: నవంబర్ 20చౌడేపల్లి మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ) సభ్యురాలిగా తెలుగుదేశం పార్టీకి చెందిన జి. కవిత ప్రమాణ స్వీకారం చేశారు. గడ్డంవారిపల్లి పంచాయతీ పరిధిలోని బతలాపురానికి చెందిన జి. కవిత ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసి ప్రత్యర్థులపై భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు.సాధారణ గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె, ప్రజల ఆదరాభిమానాలను సంపాదించుకుని ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం విశేషం. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగిన కవితకు ఓటర్లు విశేష మద్దతు పలికారు. దీంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన మదనపల్లిలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారి జి. కవితతో జడ్పీటీసీ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజాప్రతినిధిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, స్థానికులు అభినందనలు తెలియజేశారు.ఎన్నికల్లో తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని, చౌడేపల్లి మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి జడ్పీటీసీగా కవిత చొరవ చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సంత లక్ష్మీపురం సర్పంచ్ అభ్యర్థిగా అన్నిపు.కైలాస్ రావు

- గ్రామాల అభివృద్ధే లక్ష్యం -- మౌలిక సదుపాయాల కల్పనకు కృషి





పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం సంత లక్ష్మిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అన్నిపు.కైలాస్ రావు శుక్రవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెస్సీ బీఈడీఉన్నత విద్యను అభ్యసించి, గ్రామ అభివృద్ధికై ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, సాగునీటి వసతుల, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సంత లక్ష్మీపురం పంచాయతీ లో గ్రామాలు సంత లక్ష్మీపురం, గుడ్డిభద్ర, గంగన్నపేట,గణేపేట,టకోయి,మరియు గాతలవలస ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని సంత లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అన్నిపు.కైలాస్ రావు వెల్లడించారు.

మానవత్వానికి మారుపేరు మంత్రి సీతక్క.. బాధితుల సంక్షేమానికి మరో ముందడుగు.

- ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు.



ఏటూరునాగారం , నవంబర్ 20,ప్రజావాణి:నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మానవతా దృక్పథంతో పనిచేస్తున్న మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) కి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎయిడ్స్, సికిల్ సెల్, డయాలసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి శుభవార్త అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. బాధితుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి పెన్షన్లు అందేలా కృషి చేయడం అభినందనీయమన్నారు.గతంలో తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారి సమస్యలను సైతం మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పుడు వెంటనే స్పందించి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు .అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.67 లక్షల పెన్షన్లు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనమని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతూ జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ఈ పెన్షన్లు ఎంతో అండగా నిలుస్తాయని తెలిపారు.లిబాధితుల కన్నీళ్లు తుడుస్తూ, పేదల జీవితాల్లో భరోసా నింపుతున్న మంత్రి సీతక్క కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి బాధితుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చిటమట రఘు పేర్కొన్నారు.

ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఘనంగా మహాకవి కాళిదాసు జయంతి వేడుకలు

కడప : ప్రజావాణి నవంబర్ (20)కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో సంస్కృత శాఖ ఆధ్వర్యంలో మహాకవి కాళిదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రముఖ అతిథులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మహాకవి కాళిదాసు సాహిత్య ప్రతిభను, సంస్కృత భాషకు ఆయన అందించిన అపారమైన సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా, బ్రౌన్ గ్రంథాలయ పరిశీలకులు శ్రీ చింతకుంట శివారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహాకవి కాళిదాసు జీవిత విశేషాలు, ఆయన రచనల గొప్పతనం, భారతీయ సాహిత్యంపై ఆయన చూపిన ప్రభావం గురించి ప్రసంగించారు.ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ, సంస్కృత సాహిత్యంలో అత్యంత ప్రతిభావంతులైన మహాకవుల్లో కాళిదాసు ఒకరని, ఆయన సాహిత్య సృజన, కవితా వైభవం, ప్రకృతిని వర్ణించే అద్భుతమైన శైలి ప్రపంచ సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని పేర్కొన్నారు. విద్యార్థులు గొప్ప కవులు, రచయితల జీవితాలను అధ్యయనం చేసి, వారి కృషి, పట్టుదల, సృజనాత్మకతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యతో పాటు సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించుకోవడం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భాషా వైభవాన్ని తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.



విశిష్ట అతిథి శ్రీ చింతకుంట శివారెడ్డి మహాకవి కాళిదాసు రచించిన ప్రసిద్ధ గ్రంథాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వాటి సాహిత్య విలువలు, ఇతివృత్తాలు, అంతర్లీన సందేశాలను వివరించారు. అభిజ్ఞాన శాకుంతలం, రఘువంశం, మేఘసందేశం, ఋతుసంహారం, మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం వంటి గొప్ప రచనల గురించి వివరిస్తూ, ప్రతి రచనలోనూ కాళిదాసు ప్రతిభ, భావ వ్యక్తీకరణ, ప్రకృతి సౌందర్య వర్ణన, మానవ జీవితంలోని భావోద్వేగాలను చిత్రీకరించే నైపుణ్యం ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.కాళిదాసు రచనలు కేవలం సాహిత్య పరమైన గొప్పతనానికే పరిమితం కాకుండా, మానవ విలువలు, ప్రేమ, అనుబంధాలు, ధర్మం, ప్రకృతి పట్ల మమకారం, జీవన తాత్వికత వంటి అంశాలను కూడా ప్రతిబింబిస్తాయని వివరించారు. విద్యార్థులు ఈ రచనల ద్వారా భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్చుకోవాలని సూచించారు. భారతీయ సాహిత్య సంపదను అర్థం చేసుకోవడం, ప్రాచీన సాహిత్యాన్ని ఆధునిక తరానికి పరిచయం చేయడం ప్రతి విద్యార్థి బాధ్యతగా భావించాలని తెలిపారు.ఈ జయంతి వేడుకలు విద్యార్థుల్లో సంస్కృత భాష పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు మహాకవుల సాహిత్యాన్ని చదవాలనే ప్రేరణ కలిగించాయి. మహాకవి కాళిదాసు వంటి సాహిత్య దిగ్గజాల రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, వారి సాహిత్య వారసత్వాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, సంస్కృత శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మహాకవి కాళిదాసు సాహిత్య వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన రచనల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా వజ్రపు కొత్తూరు మండలానికి చెందిన గుంటూ విజయ్ కు అవకాశము ఇచ్చిన ఎమ్మెల్యే గౌతు శిరీష

- ఫలించిన ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి.. జెడ్పీ వైస్ చైర్మన్‌గా గుంటు విజయ్ కుమార్
- మత్స్యకారులకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండల జడ్పీటీసీ సభ్యులు గుంటు విజయ్ కుమార్ ఎంపిక కావడం పట్ల పలాస నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియామకం వెనుక పలాస శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి గౌతు శిరీష గారి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి కీలకంగా నిలిచాయని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకులకు సముచిత గుర్తింపు కల్పించాలనే ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రయత్నాలు ఫలించడంతో వజ్రపుకొత్తూరు మండలానికి, పలాస నియోజకవర్గానికి జిల్లా స్థాయిలో కీలక పదవి దక్కిందని స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు మత్స్యకారుల పట్ల మరోసారి చాటుకున్న అభిమానం,మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన గుంటు విజయ్ కుమార్‌కు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వంటి కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల పట్ల తనకున్న అభిమానాన్ని, గౌరవాన్ని మరోసారి చాటుకున్నారని పలువురు పేర్కొన్నారు. బీసీలు, మత్స్యకారులు, బలహీన వర్గాలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందనే విషయానికి ఈ నియామకం నిదర్శనంగా నిలుస్తోందన్నారు.







ఎమ్మెల్యే గౌతు శిరీషకు ప్రత్యేక కృతజ్ఞతలు

గుంటు విజయ్ కుమార్‌కు ఈ కీలక పదవి లభించడంలో ఎమ్మెల్యే గౌతు శిరీష కు కృషి ప్రత్యేకంగా నిలిచిందని నియోజకవర్గ నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలాస నియోజకవర్గానికి జిల్లా స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అదేవిధంగా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి ఇంతటి కీలక బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, యువనేత నారా లోకేష్ కు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారికి, జిల్లా పార్టీ నాయకత్వానికి పలాస నియోజకవర్గ నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

గుంటు విజయ్ కుమార్ ఎంపికతో వజ్రపుకొత్తూరు మండలంతో పాటు పలాస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొందని, మత్స్యకార సామాజిక వర్గంలో ఆనందం వెల్లివిరుస్తోందని నాయకులు పేర్కొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భరోసా
- మద్దూరు తహసీల్దార్ ఏ. జి రహీమ్,
- మద్దూరు ఎంపిడిఓ చిలుముల శ్రీనివాస్

మద్దూరు నవంబర్20, ప్రజా వాణి,ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుటుంబానికి భరోసా కల్పించడానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రవేశపెట్టిందని అధికారులు తెలిపారు.శుక్రవారం మండలంలోని మర్మాముల గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ అధ్యక్షతన ఇందిరమ్మ జీవిత బీమా పథకం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఏ. జి రహీమ్, ఎంపిడిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ భీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దీనికి ప్రభుత్వం కుటుంబ యజమాని అకాల మరణం చెందితే 5లక్షల భీమాను అందిస్తుందని అన్నారు.పథకం విధి విధానాలను గ్రామస్థులకు వివరించారు. ఈ పథకంలో 18-59 ఏళ్లు నిండిన కుటుంబ యజమాని, నామిని పేరును సూచిస్తూ గ్రామస్థాయి అధికారులకు అందించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ బీమాకు ప్రతి సంవత్సరం రీనివల్ బిల్లు చేసుకుంటున్నారు. ఎవరికి ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు. గతంలో బీమా ఉన్న వారు కూడా ఇందులో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంలో నమోదు చేసుకొని కుటుంబానికి భరోసాగా నిలవాలని కోరారు.కుటుంబంలో ప్రధాన సంపాదకుడు(యజమాని) మరణిస్తే కుటుంబ సభ్యులు ఎన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించిందన్నారు.ప్రతి కుటుంబ యజమాని నమోదు చేసుకుని తెలియని వారికి సమాచారం అందించి వారిని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాలో భాగస్వాములు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తినీ సిద్దులు,ఎంపీఓ వెంకటేశ్వర్లు, క్యాంప్ సూపర్వైజర్ ఏ ఓ రామకృష్ణ, ఏపిఓ మంజుల, గ్రామ పంచాయతీ కార్యదర్శి బస్వరాజు అశోక్,వార్డు సభ్యులు , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఏ ఎన్ ఏం రేఖ, ఆశా,అంగన్వాడి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





గంజాయి ముఠాని అరెస్ట్ చేసిన శాయంపేట పోలీసులు

ప్రజావాణి శాయంపేట మండల కేంద్రంలోని శాయంపేట బొడ్రాయి సెంటర్ వద్ద పెట్రోలింగ్ చేయుచుండగా మోరె శివాజీ ప్రగతిసింగారం అనువ్యక్తి షేక్ అబ్బాస్ వెస్ట్ బెంగాల్, రాకేష్ రాయ్ ఒడిశా, అనువారి నుండి గంజాయిని ఒడిశా నుండి తక్కువ ధరకి కొని తీసుకొని వచ్చి ఎక్కువ ధరకి అమ్ముతుండగా శివాజీ అనువ్యక్తి శాయంపేటకి చెందిన మైనర్ బాలుడికి అమ్ముతుండగా శాయంపేట పోలీస్ వారు పట్టుకోగ వారి వద్ద నుండి 61.47 స్త్రతీఎ ఎండు గంజాయి, 3 మొబైల్ ఫోన్స్, మరియు ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకొని ఎస్సై జక్కుల పరమేశ్వర్ కేసు నమోదు చేయడం జరిగింది అక్రమంగా సరఫరా చేయడం, రవాణా చేయడం, నిల్వ ఉంచడం మరియు విక్రయించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు వెంటనే తమ అక్రమ కార్యకలాపాలను నిలిపివేయాలి.గంజాయి సరఫరా చేసే వ్యక్తులు, విక్రయించే పెడ్లర్లు, వారికి సహకరించే వ్యక్తులు మరియు ఈ అక్రమ వ్యాపారంలో భాగస్వాములయ్యే వారిపై శాయంపేట పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఇకపై ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు. నిందితులను గుర్తించి, ఆధారాల ప్రకారం ఎన్ డి పి ఎస్ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేసి, చట్టప్రకారం అరెస్టులు మరియు ఇతర కఠిన చర్యలు తీసుకోబడతాయి.ఇది సాధారణ హెచ్చరిక కాదు -- గంజాయి అక్రమ వ్యాపారానికి పాల్పడే వారందరికీ శాయంపేట పోలీసుల తీవ్ర హెచ్చరిక! గంజాయి సరఫరా వద్దు గంజాయి విక్రయాలు వద్దు -- యువత భవిష్యత్తును నాశనం చేయవద్దు.శాయంపేట పోలీసులు మాదకద్రవ్యాల రహిత సమాజమే మా లక్ష్యం అని శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి ఎస్సై పరమేశ్వర్ హెచ్చరించినారు



కొండయిగూడెంలో కొత్తగా 14 ఆసరా పెన్షన్లు మంజూరు

- మూడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..
- పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు గ్రామస్తుల కృతజ్ఞతలు



గరిడేపల్లి, నవంబర్ 20 (ప్రజావాణి):కొండయిగూడెం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన 14 ఆసరా పెన్షన్లను అందజేశారు. అదేవిధంగా ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కొండయిగూడెం గ్రామానికి ఈ పెన్షన్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ముఖ్యంగా భర్తను కోల్పోయిన వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు అందడం వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పించనుంది.

ఈ సందర్భంగా సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు నిరుపేద కుటుంబాలకు ఎంతో తోడ్పాటునందిస్తాయని అన్నారు. వృద్ధాప్యం, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే వారికి ఈ పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు పెన్షన్ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, ఆరోగ్య అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని అర్హులైన పేదలకు కొత్తగా 14 పెన్షన్లు, ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కర్నె శిరీష మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎన్. నరేష్, వార్డు సభ్యులు కేతిరెడ్డి చెన్నారెడ్డి, మాతంగి ప్రశాంత్, మాతంగి కోటేశ్వరి, గ్రామస్తులు కర్నె దామోదర్ రెడ్డి, కందుల రాంరెడ్డి, కుందూరు వీరారెడ్డి, కేతిరెడ్డి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శుద్ధ ఏకాదశి సందర్భంగా ఘనంగా ఏకాహోమము పూజలు..జరిగాయి.





పలాస ప్రజావాణి ప్రతినిధి లాస మండలం, మున్సిపాలిటీలో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఏకా హోమం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలాస మదనమోహన స్వామి ఆలయము కాశిబుగ్గ బృందావనచంద్ర రాధాకాంత ఆలయాలతో పాటు పొందర, కండ్ర వీదుల్లో ఏకా హోమమును జరిపారు.మూడు గంటలకు హోమాన్ని జపిస్తూ ఎనిమిది సార్లు హోమముతో నిర్వహణ 24 గంటల పాటు జాగరణ కార్యక్రమం, భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి ఆలయాల్లో జాగరణ చేసిన భక్తులకు అల్పాహారము, టీ వంటి సౌకర్యాలను నిర్వాహకులు కల్పించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేకపోయినా రూ.5 లక్షలు పొందోచ్చు..

- ఇందిరమ్మ బీమా పథకంపై కొత్త అప్డేట్..
- యాప్ ద్వారా దరఖాస్తులు..

హైదరాబాద్, నవంబర్ 20 (మన ప్రజావాణి): తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 19వ తేదీ నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. సిద్దిపేటలో జరిగిన భారీ బహిరంగ సభలో ఈ కొత్త పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. ఈ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం అందించనుంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యులకు రూ.5 లక్షల పరిహారం అందుతుంది. ఇందుకు లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించనక్కర్లేదు. ప్రభత్వం లబ్ధిదారుల తరపున ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. కుటుంబంలో ఒకరు కంటే ఎక్కువమంది సంపాదిస్తుంటే ఎవరి పేరుపై బీమా చేయించుకోవాలనే ఆప్షన్ను లబ్ధిదారులకే ప్రభుత్వం వదిలేసింది.

బిఅర్హతలు ఇవే..

వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించి ఉండాలి. ప్రస్తుతం 59 ఏళ్లలోపు ఉన్నా.. బీమా కవరేజీ స్టార్ట్ అయిన తర్వాత గరిష్ట వయో పరిమితి పెరిగే ఏడాది పాటు వారికి పథకం వర్తిస్తుంది. రేషన్ కార్డు లేకపోయినా ఈ పథకం కింద లబ్ధి పొందవచ్చు. నామినీ వివరాలు తప్పనిసరిగా నమోదు చేశారు. ఒకరి కంటే ఎక్కువమంది నామినీలను యాడ్ చేయాలంటే ఎవరికి ఎంత నిష్పత్తి అనేది పేర్కొనాలి.

ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే..?

నవంబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, వార్డు ఆఫీసుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి మీ ఆధార్, రేషన్ కార్డు తీసుకెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే సిబ్బంది ఇంటింటికి వచ్చి కూడా వివరాలు సేకరిస్తారు. రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ కార్డులోని డేటా ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. రేషన్ కార్డు లేనివారికి ప్రత్యేక దరఖాస్తు ఫారం ఉంటుంది.ఈ ఫారంలో మీ వివరాలు, కుటుంబసభ్యుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇతర జిల్లాల్లో నివసిస్తున్నవారు తమ సమీపంలోని కేంద్రానికి వెళ్లి అయినా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల కోసం సహకరించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఇంఛార్జ్ కూడా అందుబాటులో ఉంటారు. అలాగే ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వెబ్ సైట్, యాప్ కూడా తీసుకురానున్నారు. దీని ద్వారా ప్రజలే స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చు.ప్రస్తుతం గీత కార్మికులు,నేత కార్మికులు, మత్స్యకారులకు రూ.2 లక్షల జీవిత బీమా అందిస్తుండగా, ఇప్పుడు వారికి రూ.5 లక్షలకు పెంచారు. నెల రోజుల పాటు జరగనున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతీఒక్కరూ ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీని వల్ల ప్రతీ కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని స్పష్టం చేసింది.

శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్‌లో అక్రమ నాలా కన్వర్షన్లు!

- 15 నమోదుల్లో 6 ఎకరాల 38 గుంటల భూములపై అక్రమాల ఆరోపణలు
- ఆధారాలతో కలెక్టర్‌కు నాయిని సంతోష్ ఫిర్యాదు..
- అక్రమ కన్వర్షన్లు రద్దు చేయాలని డిమాండ్





మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 20, ప్రజావాణి:పెద్దపల్లి జిల్లా మంథని పరిధిలోని శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్ భూముల్లో అక్రమంగా నాలా కన్వర్షన్లు జరిగినట్లు ఆరోపిస్తూ మంథనికి చెందిన నాయిని సంతోష్ గురువారం జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో కూడిన ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా 15 నమోదులకు సంబంధించి సుమారు 6 ఎకరాల 38 గుంటల భూముల నాలా కన్వర్షన్ వివరాలను అధికారిక జాబితాతో సహా కలెక్టర్‌కు సమర్పించారు.శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్‌తో పాటు భవిష్యత్తులో చేపట్టనున్న భూసేకరణను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికతోనే కొన్ని భూములకు నాలా కన్వర్షన్లు చేయించుకున్నట్లు ఆయన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కేవలం 15 నమోదులకే పరిమితం కాకుండా ప్రాజెక్టు పూర్తి అలైన్‌మెంట్ పరిధిలోని అన్ని గ్రామాలు, సర్వే నంబర్లలో జరిగిన నాలా కన్వర్షన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన కన్వర్షన్లను రద్దు చేసి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో పాటు అవసరమైతే తెలంగాణ హైకోర్టును కూడా ఆశ్రయిస్తానని నాయిని సంతోష్ స్పష్టం చేశారు.

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే!

- డోర్నకల్ నుంచే మళ్లీ పోటీ చేస్తా..
- ఎమ్మెల్యేగా గెలుస్తా
- బీజేపీలో చేరే ప్రసక్తే లేదు..
- తెలంగాణలో ఆ పార్టీకి అవకాశమే లేదు
- ప్రస్తుత ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని గ్రామాలే తెలియవు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత రెడ్యానాయక్



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , నవంబర్ 20, ప్రజావాణి:

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రానున్న ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి తానే పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ధర్మసోత్ రెడ్యానాయక్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీలో చేరుతున్నానంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులెవరూ తనను సంప్రదించలేదని, ఆ పార్టీలో చేరే ఆలోచన కూడా లేదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తానని వెల్లడించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు కూడా సరిగ్గా తెలియవంటూ విమర్శించారు. శుక్రవారం తన పొలం వద్ద ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

బీజేపీ ప్రచారంలో నిజం లేదు!

బీజేపీలో చేరాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం సంప్రదించిందా? అన్న ప్రశ్నకు రెడ్యానాయక్ స్పందిస్తూ.. బీజేపీ నాయకులెవరూ తనను సంప్రదించలేదన్నారు. అసలు తెలంగాణలో ఆ పార్టీకి రాజకీయంగా అవకాశాలు లేవని, డోర్నకల్ నియోజకవర్గంలో కేడర్ కూడా లేదని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా విస్తృతమైన నేపథ్యంలో వాస్తవాలు తెలుసుకోకుండా అనేక ప్రచారాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ కావడంతోనే తాను బీఆర్ఎస్‌లో చేరానని, ఆ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా కూడా గెలిచానని గుర్తుచేశారు.

డోర్నకల్ నుంచే బరిలోకి!

రానున్న ఎన్నికల్లో డోర్నకల్ నుంచే పోటీ చేస్తారా? అన్న ప్రశ్నకు.. ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తాను ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

వరద నష్టాలకు పరిహారం ఏదీ?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024లో వచ్చిన భారీ వరదలతో నియోజకవర్గంలోని మున్నేరు, ఆకేరు వాగుల పరివాహక ప్రాంతాల్లో సుమారు 94 చెరువు కట్టలు, చెక్‌డ్యాంలు దెబ్బతిన్నాయని తెలిపారు. అయితే ఇప్పటివరకు వాటి మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి సారించలేదని ఆరోపించారు. అనేక గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నా కనీస మరమ్మతులు చేపట్టడం లేదని విమర్శించారు.

నా హయాంలోనే రోడ్ల నిర్మాణం!

తన హయాంలో నిధులు తీసుకొచ్చి నిర్మించిన రహదారులే ఇప్పటికీ నియోజకవర్గంలో కనిపిస్తున్నాయని రెడ్యానాయక్ పేర్కొన్నారు. కురవి, కందికొండ జాతరల సమయంలో అధికారులతో సమీక్షలు నిర్వహించి లైటింగ్, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించేవాడినని గుర్తుచేశారు. ప్రస్తుతం అలాంటి సమీక్షలు జరుగుతున్నాయో లేదో తెలియడం లేదన్నారు.

ప్రజా తీర్పును గౌరవించా!

తాను 1981లో ఉగ్గంపల్లి సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, అనంతరం సమితి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించానని తెలిపారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశానని పేర్కొన్నారు. 2009, 2023 ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజల తీర్పును గౌరవించానన్నారు. 2009లో తన స్వయంకృతాపరాధం వల్లే ఓటమి చెందానని అంగీకరించారు.

హామీల అమలుపై ప్రశ్నలు!

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలుకు నోచుకోలేదని రెడ్యానాయక్ విమర్శించారు. నిరుద్యోగ భృతి, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.1,500, రైతుబంధు, రైతు బీమా వంటి హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నప్పటికీ చార్జీలు పెంచారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గంలోని గ్రామాలపై సరైన అవగాహన లేకుండా అప్పుడప్పుడు వచ్చి వెళ్తున్నారని విమర్శించారు.

రెండు నియోజకవర్గాలపై ఇప్పుడే చెప్పలేం!

డీలిమిటేషన్‌లో భాగంగా డోర్నకల్ నియోజకవర్గం రెండుగా విడిపోయే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు.. ఇప్పటివరకు ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదని తెలిపారు. జనాభా లెక్కలు ఏ ప్రాతిపదికన తీసుకుంటారో స్పష్టత వచ్చిన తర్వాతే నియోజకవర్గాల సంఖ్యపై అంచనా వేయగలమని పేర్కొన్నారు. ప్రస్తుతం డోర్నకల్ రెండుగా మారుతుందా లేదా అనేది చెప్పడం సాధ్యం కాదన్నారు.

పానుగోడులో చేయూత పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ పత్రాలు అందజేత

- లబ్ధిదారులకు పత్రాలు అందించిన గ్రామ సర్పంచ్ కటకం వేణు



పానుగోడు, నవంబర్ 20 (ప్రజావాణి):గరిడేపల్లి మండలం పానుగోడు గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను గ్రామ సర్పంచ్ కటకం వేణు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసానిస్తూ వారి జీవనానికి అండగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, మాజీ ఎంపీపీ కటకం ఆశా రమేష్, నక్క మట్టయ్య, నేలపట్ల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి గురుస్వామి, చామకూరి వెంకన్న, చామకూరి సుధాకర్, నేలపట్ల సుధాకర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందించే సామాజిక భద్రత పథకాలను వినియోగించుకోవాలి

- మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం
- మద్దూరు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పర్షరాములు



మద్దూరు నవంబర్20, ప్రజా వాణి,ప్రభుత్వం అందించే సామాజిక భద్రత పథకాలను బ్యాంకు ఖాతాదారులు వినియోగించుకోవాలని మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం. పర్షరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మద్దూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం అందించే సామాజిక భద్రత పథకాలు అయిన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జన ధన్ ఖాతా, ప్రయోజనాలపై ప్రజలకు బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన రంగు కిరణ్ కుమార్ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చెక్కును నామిని, బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ప్రమాద బీమా తీసుకొని మృత చెందడంతో ఆయన కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా అందిన రెండు లక్షల చెక్కును నామినికి అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఫీల్డ్ ఆఫీసర్ వై,అయ్యప్ప ,అటెండర్ అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమం,విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో
- మేడారం, ఊరట్టం ఆశ్రమ పాఠశాలల్లో పీఓ ఆకస్మిక తనిఖీ.. విద్యార్థుల బ్యాంకు ఖాతాలు, ఆధార్ నమోదు ప్రక్రియ పరిశీలన



ఏటూరునాగారం, నవంబర్ 20,ప్రజావాణి:గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులకు సూచించారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని మేడారం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఊరట్టం ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్ మానిటరింగ్ పోర్టల్‌లో విద్యార్థుల బ్యాంకు ఖాతాల ప్రారంభం, వివరాల నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను భౌతికంగా పరిశీలించారు. అలాగే గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లోని విద్యార్థులందరి ఆధార్ నమోదు వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అనంతరం ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న మైండ్‌స్పార్క్ కంప్యూటర్ తరగతులను పీఓ పరిశీలించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలను ఏ విధంగా వినియోగించుకుంటున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల చదవడం, రాయడం నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి అభ్యాస స్థాయికి అనుగుణంగా మరింత మెరుగైన బోధన అందించాలని సూచించారు.విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, బ్యాంకు ఖాతాలు, ఆధార్ నమోదు వంటి కీలక వివరాల్లో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని పీఓ స్పష్టం చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాలతో పాటు డిజిటల్ అభ్యాసం, ప్రాథమిక భాషా నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.

వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కూకట్‌పల్లి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి: నవంబర్ 20 (ప్రజావాణి) నాగార్జునసాగర్ రోడ్డులోని జి.ఎస్.ఆర్, ఎస్.పి.ఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్స్‌లో నిర్వహించిన వివాహ వేడుకకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి హాజరయ్యారు. మిత్రులు జి. భాస్కరరావు, ఎం. పాండురంగారావు ఆహ్వానం మేరకు వేడుకకు విచ్చేసిన ఆయన నూతన వధూవరులను అభినందించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. తమ ఆహ్వానం మేరకు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావుకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కూకట్‌పల్లి రెండోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రాజనోళ్ల లక్ష్మీ.. బండి రమేష్ అభినందనలు

- మహిళా కాంగ్రెస్ బలోపేతానికి మరింత కృషి చేయాలి -- బండి రమేష్ ఆకాంక్ష





కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజావాణి): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండోసారి నియమితులైన రాజనోళ్ల లక్ష్మీకి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజనోళ్ల లక్ష్మీ బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్‌కు శాలువా కప్పి సత్కరించి, కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.రెండోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం ఆమె నాయకత్వంపై పార్టీకి ఉన్న నమ్మకానికి నిదర్శనమని బండి రమేష్ పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, పార్టీ అభివృద్ధికి, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాజనోళ్ల లక్ష్మీ మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంధ్య, రమాదేవి, కృష్ణవేణి, సరోజ, రజిని, రాజేశ్వరి, అపర్ణ, జయలక్ష్మి, జోజమ్మ తదితర మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

జుక్కల్‌లో వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 20 కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రానికి చెందిన ఎల్.ఎన్. గౌడ్ గారి కుమార్తె వివాహ వేడుకల్లో జుక్కల్‌లోని లక్ష్మి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు.అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల అధ్యక్షులు బొల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి వాసరే రమేష్, శివాజీ పటేల్, మాజీ ఉపసర్పంచ్ భాను ప్రసాద్ గౌడ్,పాకలి శ్రీనివాస్, యూత్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పండరి, విట్టల్ పటేల్, తదితరులు పాల్గొన్నారు..

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జుక్కల్ సర్పంచ్ సావిత్రి సాయ గౌడ్



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 20 కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం జూక్కల్ గ్రామ లక్ష్మీనారాయణ గౌడ్ గారి కుమార్తె వివాహ మహోత్సవానికి జుక్కల్ గ్రామ సర్పంచ్ సావిత్రి సాయగౌడ్ మరియూ జుక్కల్ ఉపసర్పంచ్ షేక్ ఫిర్దోస్ జూక్కల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.జుక్కల్ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించిన ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆత్మీయంగా ముచ్చటించారు. నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు. వారి దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాం.

వైద్య కళాశాలకు మదన్ మోహన్ పేరు పెట్టడం హర్షణీయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం



సిద్ధిపేట ప్రతినిధి (ప్రజావాణి) నవంబర్ 20, ఈ నెల 19 న జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి కి , పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కు సిద్ధిపేట 1టౌన్, 2 టౌన్ ,3 టౌన్, ట్రాఫిక్ పోలీసులకు , మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో ,ఆర్డీవో, అన్ని శాఖల అధికారులకు, కరెంట్ డిపార్ట్మెంట్ , మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బహిరంగ సభ కు తరలి వచ్చిన ప్రజలకు అందరికీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం శుక్రవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కి , హాస్పిటల్ కు దివంగత మాజీ మంత్రి మదన్ మోహన్ పేరును పెట్టాలని బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రకటించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భారీ పైతాన్ కొండచిలువను కాపాడిన ఫారెస్ట్ అధికారులు

- నేరడ గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ సూచన మేరకు స్పందించిన అధికారులు





ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం జిల్లా నేరడ రెవిన్యూలో కొండ చిలువ కలకలం రేపింది.రె ఒక రైతు పత్తి చేనులో ఈ రోజు పత్తి తీస్తున్న కూలీలకు భారీ పైతాన్ కొండచిలువ కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురై అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటన నేరడ రెవెన్యూ పరిధిలోని శ్రీ గంగమ్మ గుడి సమీపంలో చోటుచేసుకుంది.పత్తి చేనులో పని చేస్తున్న కూలీలకు భారీ కొండచిలువ కనిపించడంతో వారు భయంతో చేను నుంచి బయటకు వచ్చి గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీకి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సర్పంచ్ అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి స్థానికుల సహాయంతో చేనులో నక్కి ఉన్న భారీ పైతాన్ కొండచిలువ 70 కేజీల బరువున్న వన్యప్రాణిని పట్టుకున్నారు.కొండచిలువ ఇటీవల ఏదైనా జంతువును ఆహారంగా తీసుకుని ఉండవచ్చని, విశ్రాంతి కోసం చేనులోకి వచ్చి ఉండవచ్చని అటవీ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు.భారీ కొండచిలువను అటవీ సిబ్బంది సురక్షితంగా పట్టుకోవడంతో కూలీలతో పాటు గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్ సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరావు గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ చెవుల తిరుపతిరావు గ్రామపంచాయతీ సిబ్బంది కనకపూడి శంకర్రావు గుజ్జర్ల శంకర్రావు తదితరులు ఉన్నారు

మేడేపల్లిలో ముగ్గురాళ్లపైనే బీటీ రోడ్డు నిర్మాణం..!

- వార్తలు వచ్చినా స్పందించని అధికారులు....
- సబ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారా..!
- నాసిరకం పనులకు అధికారుల అండదండలా..!
- రూ.4 కోట్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరేనా..!



మన ప్రజావాణి మధిర ఆర్ సి నవంబర్ 20

ముగ్గురాళ్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారంటూ వార్తలు ప్రచురించినా సంబంధిత అధికారుల్లో చలనం కనిపించడం లేదు. రోడ్డు నిర్మాణానికి పనికిరాని ముగ్గురాళ్ల మట్టిని తొలగించి నాణ్యమైన మెటీరియల్‌తో పనులు చేపట్టాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అదే ముగ్గురాళ్లపై కంకర పోసి పనులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముదిగొండ మండలంలోని మేడేపల్లి నుంచి యడవల్లిలక్ష్మీపురం వరకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులకు నిబంధనల ప్రకారం ఉపయోగించాల్సిన నాణ్యమైన మట్టికి బదులుగా ముగ్గురాళ్లతో కూడిన మట్టిని వినియోగిస్తున్నారని గతంలోనే కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

వార్తలు వచ్చినా మారని తీరు..

ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని పలుమార్లు ప్రజలు కోరుతున్నా అధికారుల తీరు మారడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముగ్గురాళ్ల మట్టిని తొలగించకుండా దానిపైనే కంకర పోసి పనులు కొనసాగించడం వెనుక ఎవరున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్ల వ్యవహారశైలిపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పనుల నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. సబ్ కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కయ్యారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రజాధనం వృథా అయితే బాధ్యత ఎవరిది..!

రూ.4 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనుల ప్రారంభ దశలోనే నాణ్యతపై ప్రశ్నలు తలెత్తడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పనులు యథావిధిగా కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి నిర్మాణాలతో రోడ్డు కొద్దికాలానికే దెబ్బతింటే మళ్లీ మరమ్మతుల పేరుతో ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నాణ్యతతో రోడ్లు నిర్మించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా..! లేక కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యమే కొనసాగుతోందా..! అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పనులను నిలిపివేసి, వినియోగిస్తున్న మట్టి, కంకర నాణ్యతను సాంకేతిక నిపుణులతో పరీక్షించాలి. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్, సబ్ కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రూ.4 కోట్ల ప్రజాధనం వృథా అయినా పట్టించుకునే వారెవరనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే.

సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- నిర్దేశిత గడువులోగా రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి.
- నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు పోచారం సూచన
- రిజర్వాయర్ పనుల పురోగతిపై పోచారం శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన.





బాన్సువాడ/ప్రజావాణి:-సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రిజర్వాయర్ నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి,ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను ఆయన కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని,పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,ఎలాంటి నాణ్యతా లోపాలకు తావివ్వకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట వర్ని మండల,బాన్సువాడకు చెందిన నాయకులు,ప్రజాప్రతి నిధులు, సిద్దాపూర్ పరిసర గ్రామాల ప్రజలు ఉన్నారు.

అద్దె ఇంట్లో అనాథగా దిక్కుతోచని స్థితిలో జర్నలిస్ట్ కుటుంబం..!

- బాధిత కుటుంబానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ)
- రూ.5 వేల తక్షణ ఆర్థిక సాయం



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , నవంబర్ 20 ప్రజావాణి:

జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబానికి అండగా నిలిచిన యాకూబ్ ఆకస్మిక మృతితో ఓ నిరుపేద కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఇంటర్మీడియట్ చదువుతున్న కుమార్తె, ఏడో తరగతి చదువుతున్న కుమారుడు, సాధారణ గృహిణిగా ఉన్న భార్య.. ఇలా ముగ్గురిని ఒంటరిగా వదిలి యాకూబ్ కన్నుమూయడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

యాకూబ్ మృతి వార్త తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్‌తో పాటు యూనియన్ బాధ్యులు ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు. సొంత ఇల్లు కూడా లేక అద్దె ఇంట్లో నివసిస్తున్న యాకూబ్ కుటుంబం.. ఆయన మరణంతో భవిష్యత్తుపై ఆందోళనలో కూరుకుపోయింది. తండ్రిని కోల్పోయిన పిల్లలు, భర్తను కోల్పోయిన భార్య కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.

ఆపన్నహస్తం.. తక్షణ సాయం

కుటుంబం ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితిని గుర్తించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా యూనిట్ తమ వంతు బాధ్యతగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించింది. జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ మృతుడు యాకూబ్ కుమారుడికి ఈ మొత్తాన్ని అందజేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న బాలుడిని అక్కున చేర్చుకుని ఓదార్చి ధైర్యం చెప్పారు.

అండగా ఉంటాం..

ప్రభుత్వపరంగా జర్నలిస్టు కుటుంబానికి అందాల్సిన ప్రతి సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని, కుటుంబానికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీహెచ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగాచౌదరి, యూనియన్ బాధ్యులు మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ ఆర్థిక సహాయం



మద్దూరు నవంబర్20, ప్రజా వాణి,మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన విద్యావేత్త విద్యాప్రదాత విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రతికంఠ రామ్మూర్తి, ఇటీవల మృతి చెందడంతో జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మృతుని కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన చిలుక బాబు,అనే వ్యక్తి మృతి చెందడంతో మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారెళ్ళ భాస్కర్ రెడ్డితో పంపించి మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

● మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి:
అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్

చిలుకూరు నవంబర్20 (ప్రజావాణి): విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో కోదాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మందుల రూపంలో వైద్యుల సూచనల మేరకు వినియోగించే ఔషధాలు వేరు, నిషేధిత మాదకద్రవ్యాలు వేరని వివరించారు. గంజాయి, కొకైన్ వంటి నిషేధిత మాదకద్రవ్యాలను వినియోగిస్తే





చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అలాగే సెల్‌ఫోన్‌ల వినియోగానికి పరిమితులు విధించుకోవాలని, వాటిలోని మంచి విషయాలను మాత్రమే గ్రహించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని, దానికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని తెలిపారు.కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, న్యాయ సలహా కేంద్రం సభ్యులు నాగుల్ పాషా, ఉయ్యాల నరసయ్య, పాఠశాల కరస్పాండెంట్ నెల్లూరు సత్యనారాయణ, చిలుకూరు న్యాయవాది ఖన్నం సాహెబ్,నాగుల పాషా,చిలుకూరు ఏఎస్ఐ పోతులూరి చారి, పాఠశాల కరస్పాండెంట్ నెల్లూరీ సాయి శ్రియ,పాఠశాల ఉపాధ్యాయులు,పిఈటి షరీఫ్,న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నమ్మకమైన వివాహ వేదిక: శ్రీ లక్ష్మీ నరసింహ మ్యారేజ్ బ్యూరో



ఏటూరునాగారం నవంబర్ 20,ప్రజావాణి:
నేటి వేగవంతమైన జీవనశైలిలో తమ కుటుంబ సంప్రదాయాలకు, అభిరుచులకు తగిన వధూవరులను వెతకడం తల్లిదండ్రులకు పెద్ద సవాలుగా మారింది. ఈ సమస్యకు పరిష్కారంగా, అత్యంత విశ్వసనీయత మరియు పారదర్శకతతో కూడిన సేవలను అందిస్తూ "శ్రీ లక్ష్మీ నరసింహ మ్యారేజ్ బ్యూరో" పెళ్లిళ్ల వేదికగా ప్రజాదరణ పొందుతోంది.

ప్రత్యేకతలు, సేవలు: అన్ని వర్గాల వారికి సంబంధాలు: ఇక్కడ అన్ని కులాలు, ఉపకులాల వారికి తగిన వధూవరుల వివరాలు అందుబాటులో ఉంటాయి.

విద్యావంతులు, ఉద్యోగులు: డాక్టర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు మరియు విదేశాలలో స్థిరపడిన వారి వివాహ సంబంధాలు ఇక్కడ లభిస్తాయి.

పునర్వివాహ వేదిక: మొదటి వివాహ సంబంధాలతో పాటు, విడాకులు పొందిన వారికి మరియు పునర్వివాహం చేసుకోవాలనుకునే వారికి కూడా తగిన సంబంధాలను కుదర్చడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.

గోప్యత, నమ్మకం: వినియోగదారుల వ్యక్తిగత వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతూ, పూర్తిగా ధృవీకరించబడిన ప్రొఫైల్స్‌ను మాత్రమే అందిస్తారు.

"ప్రతి కుటుంబంలో శుభకార్యం జరగాలనే సదుద్దేశంతో, ఎటువంటి దాపరికం లేకుండా అత్యుత్తమ సేవలను అందించడమే మా ప్రధాన లక్ష్యం" అని శ్రీ లక్ష్మీ నరసింహ మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు తెలిపారు. వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు నేరుగా 9441070409 తోట సమ్మయ్య నీ సంప్రదించవచ్చని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య

● నారాయణపురం గ్రామపంచాయతిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పంపిణీ కార్యక్రమం

ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట 19వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇనుముల రేవంత్ రెడ్డి.సిద్దిపేటలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గసలహా, సూచనల మేరకు ఈరోజు అశ్వారావుపేట ఎంపీఓ.రాంరెడ్డి. నారాయణపురం సర్పంచ్ లిమడకం కుమారి ఆంధ్రయ్య.ఉప సర్పంచ్ లిఆకుల శ్రీను.నారాయణపురం సెక్రటరీ క్రాంతి కుమార్.జిపిఓ కె. రమేష్.ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి లిరూ. 5 లక్షల జీవిత బీమా18 నుండి 59 సంవత్సరాల.వయస్సు గల ప్రతి ఒక్కరూ అర్హులు.రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి ఈ





పథకానికి అర్హులు వయస్సు ధృవీకరణకు ఆధార్ కార్డ్ ప్రాతిపదిక.కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయం,ఈ సందర్భంగా సర్పంచ్ మడకం కుమారి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఫ్రీ బస్సు, గృహ జ్యోతి, పెన్షన్లు, రైతు భరోసా, రైతు బీమా, గ్రామ డెవలప్మెంట్ పథకాలు వంటి అనేక పథకాలను గ్రామ అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, చిన్నలు, పెద్దలు, గ్రామపంచాయతీ లో ఉన్న అక్కచెల్లెమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

కరీంనగర్‌లో 22న డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనం

● పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి
● పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఉడుత ముకుందం



మంథని నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 20, ప్రజావాణి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 22న ఆదివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాలకు చెందిన గెస్ట్ లెక్చరర్లు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి టి సి ఈ-జే ఏ సి చైర్మన్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఉద్యోగ భద్రత, వేతనాలు, సర్వీస్ రెన్యువల్ తదితర సమస్యలపై చర్చించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అతిథి అధ్యాపకుల అధ్యక్షుడు ఉడుత ముకుందం మాట్లాడుతూ.. గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. హక్కుల సాధనకు అధ్యాపకులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.నాలుగు ఉమ్మడి జిల్లాల గెస్ట్ లెక్చరర్లు పెద్ద సంఖ్యలో హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గా గంజే నాగరాజు..

● వైస్ చైర్ పర్సన్ గా వెన్నపూస లలిత..
● ప్రమాణం చేసిన జడ్పీ చైర్పర్సన్ గంజే నాగరాజు, వెన్నపూస లలిత, జడ్పిటిసి సభ్యులు

అనంత పురం బ్యూరో నవంబర్ 20 ప్రజా వాణి జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము చైర్ పర్సన్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారి ఓ.ఆనంద్ వారి అధ్యక్షతన 20-11-2026 తేదీన మధ్యాహ్నం 1:00 గంటలకు ప్రారంభించబడినది. ఈ సమావేశమునకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ అనంతపురము అర్బన్ శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు , రాయదుర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు , సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీ తదితరులు హాజరవ్వడం జరిగినది. ఈ సమావేశమున కు అనంతపురము జిల్లా నందు ఎన్నిక కాబడిన 31 మండలాల జడ్పిటిసి సభ్యులు హాజరవ్వడము జరిగింది. అనంతరము జిల్లా కలెక్టర్, అనంతపురము జడ్పిటిసి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించడమైనది.జడ్పిటిసి సభ్యుల ప్రమాణ స్వీకారం తర్వాత జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్, అనంతపురము వారు జడ్పిటిసి సభ్యులను తమ





ప్రతిపాదనలను తెలపవలసిందిగా కోరారు. అందులో భాగంగా వేలూరు రంగయ్య, యాడికి జడ్పిటిసి సభ్యులు వారు గార్లదిన్నె జడ్పిటిసి సభ్యులైన గంజే నాగరాజు ని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ప్రతిపాదించగా, తాడిపత్రి జడ్పిటిసి సభ్యులు అయిన రాజేంద్ర ప్రసాద్ బలపరిచారు.జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పదవికి ఒకటి ప్రతిపాదన వచ్చినందున బి.సి. సామాజిక వర్గానికి చెందిన గార్లదిన్నె జడ్పిటిసి సభ్యులైన గంజే నాగరాజు ని జిల్లా కలెక్టర్, అనంతపురము వారు, జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించినారు. జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా ఎల్లనూరు జడ్పిటిసి సభ్యులు అయిన వెన్నపూస లలిత ని బ్రహ్మసముద్రం జడ్పిటిసి అయిన శ్రీరాములు ప్రతిపాదించగా పెద్దవడుగూరు జడ్పిటిసి అయిన స్వరూపరాణి బలపరిచారు.జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పదవికి ఒకటి ప్రతిపాదన వచ్చినందున జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గా ఎల్లనూరు జడ్పిటిసి సభ్యులు అయిన వెన్నపూస లలిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించినారు. అనంతరము జిల్లా కలెక్టర్, అనంతపురము వారు ఎన్నిక కాబడిన అధ్యక్షులు ఉపాధ్యక్షుల చేత ప్రమాణ స్వీకారం చేయించడమైనది.ఈ విధంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను జిల్లా కలెక్టర్, అనంతపురము వారి అధ్యక్షతన నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు.

అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు మహాత్మా గ్రామర్ విద్యార్థి రుతిక్ ఎంపిక

● విద్యార్థిని ఘనంగా సత్కరించి అభినందించిన ప్రిన్సిపాల్ శంకర్ రావు.



సిరిసిల్ల,ప్రజావాణి మహాత్మా గ్రామర్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం , అశోక్ నగర్, సిరిసిల్ల విద్యార్థి డి . రుతిక్ అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. రుతిక్ సాధించిన ఈ ఘనత అతని కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం, క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ శంకర్ రావు రుతిక్‌ను ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రుతిక్ సాధించిన విజయం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పేర్కొంటూ అతనికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికై పాఠశాల కీర్తిని చాటిన రుతిక్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఐరాల జడ్పీటీసీగా ఎం. మహేష్ స్వేరో ప్రమాణ స్వీకారం

● మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా: మహేష్ స్వేరో.

ఐరాల, నవంబర్ 20: చిత్తూరు జిల్లా ఐరాల మండల జడ్పీటీసీగా జనసేన పార్టీ నాయకులు ఎం. మహేష్ స్వేరో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం జరిగిన జడ్పీటీసీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతల స్వీకారానికి సంబంధించిన ప్రమాణం చేశారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలపరిచిన జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన మహేష్ స్వేరో, 8,197 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.



ప్రమాణ స్వీకారం అనంతరం మహేష్ స్వేరో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అఖండ మెజారిటీతో గెలిపించిన ఐరాల మండల ప్రజలకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, ఓటర్లకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఐరాల మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. తనపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో పాటు కూటమి పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘట్‌కేసర్‌లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం

ఘట్‌కేసర్, నవంబర్ 20: తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఘట్‌కేసర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభించారు. ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, పథకం అమలు తీరుపై అవగాహన కల్పించారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

● జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ వినతి



రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా దుప్పట్లు, వేడినీటి సౌకర్యాలు కల్పించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. గురుకుల విద్యార్థులు కనీస వసతులు లేక చలితో ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల పరిస్థితిపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.విద్యార్థులకు సరిపడా దుప్పట్లు అందుబాటులో లేకపోవడం, ఉదయం వేళల్లో వేడినీటి సౌకర్యం లేక చల్లటి నీటితో స్నానాలు చేయాల్సి రావడం వారి ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు.జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేయాలని, ఉదయం వేళల్లో వేడినీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన దుస్తులు తదితర వసతి సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని కోరారు. సంబంధిత అధికారులు గురుకులాలను తక్షణమే తనిఖీ చేసి సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు చలి తీవ్రతతో ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కంచర్ల రవి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, బల్యాల ప్రవీణ్, చెట్టిపెల్లి హరీశ్, మారం కార్తికేయ పటేల్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్ విద్యార్థినికి ప్రథమ బహుమతి



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి నవంబర్ 20 భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ -- 2026 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (A)లో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన మరియు క్విజ్ పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్ -- 5086 విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీలలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్‌కు చెందిన విద్యార్థిని ఎం. రాధిక బీ. Sc (MPC) ప్రథమ బహుమతి సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా రాధిక బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకుంది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్నూర్ విద్యా, సాంస్కృతిక, క్రీడా మరియు వివిధ పోటీ పరీక్షల రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ రోజురోజుకూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థిని రాధిక సాధించిన ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

చెర్ల గోపులారంలో సమగ్ర భూ రీసర్వేకు శ్రీకారం

- 447 ఎకరాల 7 గుంటల భూముల సర్వే.. రైతుల హక్కులకు స్పష్టత.
- రైతులందరూ సహకరించాలి.





కొండాపూర్ నవంబర్ 20 (ప్రజావాణి):భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను డిజిటల్ రికార్డుల్లో నమోదు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ రీసర్వే చేపట్టిందని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పాండు, ఆర్డీవో రాజేందర్ సర్వే ఏ డి రాజు తెలిపారు. మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామంలో శుక్రవారం ఉప తహసీల్దార్ వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన గ్రామసభలో వారు పాల్గొన్నారు

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ పరిధిలో మొత్తం 447 ఎకరాల 7 గుంటల భూమి ఉందని, ఇందులో 144.35 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు, 302.12 ఎకరాల పట్టా భూములు ఉన్నట్లు వివరించారు. గతంలో నమోదైన భూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి గ్రామ పరిధిలోని భూములన్నింటినీ సమగ్రంగా సర్వే చేస్తామన్నారు. తొలుత గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాలయ భూముల హద్దులను గుర్తించి, అనంతరం పట్టా, వ్యవసాయ భూముల సర్వే నిర్వహిస్తామని తెలిపారు. డిజిటల్ సాంకేతికతతో కొలతలు నమోదు చేసి రోజుకు సుమారు 30 ఎకరాల వరకు సర్వే చేపడతామన్నారు.

డిజిటల్ రికార్డులతో భూ హక్కులకు భరోసా

రీసర్వే ద్వారా రైతుల భూముల ఖచ్చితమైన విస్తీర్ణం, సరిహద్దులు, సర్వే నంబర్లు, యాజమాన్య వివరాలకు స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో భూ వివాదాలు, హద్దుల సమస్యలు తగ్గడంతో పాటు భూ క్రయవిక్రయాలు, వారసత్వ బదిలీలు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు. సర్వే అనంతరం వివరాలపై అభ్యంతరాలు ఉంటే నిబంధనల ప్రకారం అప్పీల్ చేసుకోవచ్చని, అధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. మండలంలో చెర్ల గోపులారానికి ప్రాధాన్యత ఇచ్చి భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు రైతులు, పట్టాదారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ సుమలత ఆర్ ఐ లు నిఖిల్ శ్రీనివాస్ సర్పంచ్ మహేశ్వరి సతీష్, ఉప సర్పంచ్ పుణ్యమ్మ రాములు, వార్డు సభ్యులు పట్నం సురేష్, నవీన్, సుజాత, మంజుల, మాజీ సర్పంచ్ రత్నయ్య, జీపీఓలు రాఘవేందర్, రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

చిన్నారుల శుభకార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు

- సూతన వసంతాలం కరణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరు.. చిన్నారుల ఆయురారోగ్యాలు, ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీర్వచనాలు



కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజావాణి): వివేకానంద నగర్‌లోని చిత్తారమ్మ టెంపుల్ ఫంక్షన్ హాల్‌లో శ్రీ నరసింహాచారి -- శ్రీమతి విశ్వజ్ఞ లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వారి చిన్నారులు చిరంజీవి రిత్విక్ చారి, చిన్నారి తాన్యశ్రీల సూతన వసంతాలంకరణ మహోత్సవం అత్యంత వైభవంగా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ శుభకార్యక్రమానికి నరసింహాచారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భగవంతుని కరుణాకటాక్షాలు ఎల్లవేళలా చిన్నారులపై ఉండాలని, విద్యా విజ్ఞానాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వచనాలు అందించారు.సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఇలాంటి శుభకార్యక్రమాలు కుటుంబాల్లో ఆనందోత్సాహాలను నింపుతాయని ఈ వేడుక మరోసారి చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిన్నారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివాసి కుటుంబాలకు తప్పనిసరిగా జాబ్ కార్డు అందించాలి..

- అర్హులైన వారికి ఇందిరమ్మ "కుటుంబ జీవిత బీమా పథకం" నమోదు చేయాలి.
- ప్రైమరీ పాఠశాల పిల్లలకు తప్పనిసరిగా వారిదీ పుస్తకం లోని అంశాలు తెలిసేలా ఉపాధ్యాయులు బోధించాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్







దుమ్ముగూడెం, నవంబర్ 20 (మన ప్రజావాణి): "విబిజీ రాంజీ పథకం" ద్వారా ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజనులు తప్పనిసరిగా వారి గ్రామాలలోని పంట పొలాలలో, గ్రామంలో ఇతర పనులు చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి విబిజీ రాంజీ పథకం క్రింద సంబంధిత అధికారులు వారికి పనులు కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం రోజు దుమ్ముగూడెం మండలంలో క్షేత్రస్థాయిలో, గిరిజన రైతుల పంట పొలాలలో స్వయంగా నడుచుకుంటూ వెళ్లి, విబిజీ రాంజీ పథకం ద్వారా జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, విబిజీ రాంజీ పథకం క్షేత్రస్థాయిలో విధి విధానాలు గ్రామపంచాయతీలో జరిగిన పనుల వివరాలు, కూలీల హాజరు, వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక కింద పనుల గుర్తింపు ప్లాన్, ఇతర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులు విబిజీ రాంజీ పథకం కింద వివిధ రకాల పనులు చేసుకొని, ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకోవచ్చని, అందుకు తప్పనిసరిగా వారికి పనులు కల్పించాలని, జాబ్ కార్డు ఉన్నవారు అందరికీ స్కీమ్ వర్తించేలా చూడాలని, అలాగే రైతులు వారి పంట పొలాలలో గెట్లు వేసుకోవడం, ఇతర ఫామ్ పాండు నిర్మాణం చేసుకోవడం, వంటి పనులు చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం కమలాపురం గ్రామంలోని కోరం రాజేష్ పొలంలో విబిజి రాంజీ పథకం కింద నిర్మాణం చేపడుతున్న ఫామ్ పాండ్, ఎంపీపీఎస్ పాఠశాలకు వెళ్లే ఫారెమేషన్ రోడ్డు, ట్రైన్ ఎండ్ సోఫిట్ నిర్మాణం పనులను పరిశీలించి, వాటికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆర్లగూడెంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు వారధి పుస్తకానికి సంబంధించిన సామర్థ్యాలను, ఉపాధ్యాయుల బోధనను విద్యార్థులతో పాటు కూర్చొని పరిశీలించారు. వారధి పుస్తకంలోని ఇంగ్లీష్, గణితం సామర్థ్యాలు పరిశీలించి, విద్యార్థుల యొక్క ప్రగతి వారది పుస్తకంలోని అంశాలు ఆశించిన స్థాయిలో లేనందున ఉపాధ్యాయులకు పలు సూచనలు అందిస్తూ, ప్రతిరోజు తప్పనిసరిగా వారధి పుస్తకంలోని కాంపీటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు పిల్లలకు తప్పనిసరిగా బోధించాలని అన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, ఎస్సీఈఆర్పిలు వారధి పుస్తకంలోని అంశాలు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించేటప్పుడు విద్యార్థుల యొక్క స్పందనను గమనించాలని, ప్రతిరోజు ఉపాధ్యాయులు వారధి పుస్తకం యొక్క అంశాలు విద్యార్థులకు తెలుపుతున్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, ఏవో నవీన్ కుమార్, ఈజీఎస్ ఏపీవో సుకన్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, సర్పంచ్ టిపి వెంకటేష్, ఎఫ్ఏ వెంకటేష్, ఏ జి.హెచ్.ఎస్ హెచ్.ఎం సోమశేఖర్, ఎస్సీఆర్పిలు విటల్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక మండలంలో! ముగిసిన పంచాయితీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ"'

- సర్పంచ్ వార్డు సభ్యుల. స్థానాలకు. పోటాపోటీగా. నామినేషన్లు

మన ప్రజావాణి! నవంబర్.20. ఎటపాక మండలం. మండల పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది ఎన్నికల అధికారులు నిర్ణయించిన గడువు ప్రకారం వివిధ గ్రామపంచాయతీలో సర్పంచు..వార్డు..సభ్యుల స్థానాలకు పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు.. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అభ్యర్థుల వారి అనుచరులు గ్రామస్తుల సందడి నెలకొంది తమ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పలువురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపారు.. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తవడంతో తదుపరి దశలో అధికారులు నామినేషన్ పత్రాల పరిశీలన ఉపసంహరణ ప్రక్రియను నిర్వహించ నున్నారు. అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించానున్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కగా అభ్యర్థులు తమ ప్రచారానికి సన్నద్ధమవుతున్నారు గ్రామాల అభివృద్ధి తాగునీరు రహదారులు పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలు ఎన్నికల్లో. ప్రధాన చర్చనీయాంశాలుగా మారనున్నాయి.

పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనం బట్టబయలు

- 4.70 లక్షల పాత పెన్షన్లు తొలగించి 4.63 లక్షల కొత్త పెన్షన్లా ?
- కొత్త పెన్షన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తోంది.
- పెన్షన్ల పేరుతో ప్రజాధనం వృథా లబ్ధిదారులకు ఎదురుచూపులేనా?
- బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ధరావత్ సురేష్.



బాన్సువాడ/ప్రజావాణి:-రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని చందూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ధరావత్ సురేష్ నాయక్ విమర్శించారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత మూడేళ్లలో సుమారు 4 లక్షల 70 వేల పాత పెన్షన్లను తొలగించి, ఇప్పుడు మూడేళ్ల తర్వాత 4 లక్షల 63 వేల కొత్త పెన్షన్లు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం,మరోవైపు సుమారు 7 వేల పెన్షన్లను తగ్గించిందని ఆరోపించారు. పెన్షన్ల మంజూరు పేరుతో గ్రామగ్రామాన సభలు నిర్వహిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ఆయన విమర్శించారు. తొలుత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న పెన్షన్ నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించి,అనంతరం నవంబర్ 26న రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విడుదల చేస్తామని వాయిదా వేయడంపై ఆయన ప్రశ్నించారు.ముందుగా ప్రొసీడింగ్ లెటర్లు అందించి ఆ తర్వాత మరో సభ నిర్వహించి నిధులు విడుదల చేస్తామని ప్రకటించడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్నారు.ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించాలని,తొలగించిన పాత పెన్షన్లపై స్పష్టత ఇవ్వాలని ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.

వత్సవాయి గ్రామంలో కూటమి నుండి టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా "పెద్ది రామారావు" నామినేషన్



వత్సవాయి నవంబర్ 20 మన ప్రజావాణి వత్సవాయి గ్రామంలో కూటమి నుండి టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా "పెద్ది రామారావు" నామినేషన్ వేశారు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ర్యాలీ కార్యక్రమంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు యువకులు టీ షర్ట్ లు టోపీలతో సందడి వాతావరణం కనిపించింది వత్సవాయి గ్రామ ప్రధాన వీధులలో ర్యాలీ కొనసాగింది

ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల గ్రామ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గ్రామ అధ్యక్షులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల ఉల్లంఘనపై కఠిన చర్యలు తప్పవు





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-ములుగు జిల్లా కేంద్రంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.సమీకృత కలెక్టరేట్ సమావేశ హాల్ లో ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలను

జిల్లా సంక్షేమ అధికారి ఇ పి ప్రేమలత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ కృష్ణవేణి హాజరయ్యారు.నేటి బాలలే రేపటి పౌరులు అని ఆమె స్పష్టం చేశారు ఆనందకరమైన బాల్యంతోనే ఉత్తమ సమాజ నిర్మాణం జరుగుతుందని బాలల హక్కులను కాపాడటం ప్రభుత్వం తల్లిదండ్రుల బాధ్యత అని హక్కుల ఉల్లంఘన జరిగితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సమస్య వస్తే ధైర్యంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు చెప్పాలని పిల్లలకు సూచించారు పౌష్టికాహారం మంచి వాతావరణం పిల్లల హక్కు అని డీఎంహెచ్ఓ గోపాలరావు అన్నారు.

చదువుతో పాటు పౌష్టికాహారం కూడా అంతే అవసరమని,

చెడుదారి వైపు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ సూచించారు.బాల్యంలోనే లక్ష్యం పెట్టుకుని క్రమశిక్షణతో సాధించాలని విద్యార్థులు నృత్యాలు పాటలతో అందరినీ అలరించారు.పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు సురక్షిత స్పర్శ అసురక్షిత స్పర్శపై మాట్లాడే బొమ్మతో అవగాహన కల్పించారు.

వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా దిద్దికాటి పార్వతమ్మ నామినేషన్

- గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.. ఆశీర్వదించండి





పెద్దకడబూరు: నవంబరు 21 ప్రజావాణిపెద్దకడబూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కురువ దిద్దికాటి పార్వతమ్మ నిలిచారు. ఈ మేరకు శుక్రవారం రిటర్నింగ్ అధికారి దేవదానంకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పార్వతమ్మ తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో విజయం సాధించి పెద్దకడబూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ తనకు ఆశీర్వాదాలు అందించి సర్పంచ్‌గా గెలిపించాలని దిద్దికాటి పార్వతమ్మతో పాటు ఆమె కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలోని యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి , సైదాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన కుటుంబాలకు పథకం ద్వారా కలిగే ప్రయోజ నాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడకూడ దనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగినా , మరణించినా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. నవంబర్ 19 నుంచి ప్రారంభించిన ఈ పథకం ద్వారా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన



కుటుంబంలోని సంపాదించే వ్యక్తికి జీవిత బీమా సౌకర్యం కల్పించ నున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు మరణించిన సందర్భంలో వారి నామినీలకు ప్రభుత్వం రూ. 5 లక్షల బీమా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రమాద వశాత్తు మరణించిన కుటుంబాలకు కూడా నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించనున్నట్లు తెలిపారు. ప్రైవేటు బీమా సంస్థల ద్వారా అర్హులైన వారికి బీమా



సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పథకానికి సంబంధించి ఆధార్ కార్డు, స్మార్ట్ రేషన్ కార్డు , మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. ప్రతి పేద , మధ్యతరగతి కుటుంబానికి ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని , అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్ , కమిషనర్ , కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సోహమ్ అగ్రో ఇండస్ట్రీస్‌తో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

■ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్
■ విర్లపాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి -- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్
■ స్థానిక యువతకు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
■ గామీణ ప్రాంతాల అభివృద్ధికి కంపెనీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..
■ పరిశ్రమ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజలకు మేలు జరగాలి.. అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

ప్రజావాణి -- మిర్యాలగూడ నియోజకవర్గం । నవంబర్ 20నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం విర్లపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సోహమ్ అగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించి నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని తన అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు కేవలం కంపెనీల అభివృద్ధికే పరిమితం కాకుండా, ఆ ప్రాంత ప్రజల జీవితాల్లో కూడా మార్పు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పరిశ్రమ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.స్థానిక యువతకు ఉద్యోగ నియామకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: సోహమ్ అగ్రో ఇండస్ట్రీస్ యాజమాన్యం ఉద్యోగ నియామకాల సమయంలో విర్లపాలెం గ్రామంతో పాటు దామరచర్ల మండలం, అడవిదేవులపల్లి మండల పరిధిలోని నిరుద్యోగ యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువత విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. స్థానిక యువతకు అవసరమైన శిక్షణ అందించి పరిశ్రమలో పనిచేసేలా ప్రోత్సహించాలని అన్నారు.విర్లపాలెం గ్రామ అభివృద్ధికి కంపెనీ సహకరించాలి: పరిశ్రమ ఏర్పాటు వల్ల ప్రభావితమయ్యే గ్రామాల అభివృద్ధిపై కంపెనీ యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. స్థానిక ప్రజల సంక్షేమం కోసం సామాజిక బాధ్యతతో కంపెనీ ముందుకు రావాలని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం స్థానిక ప్రజల సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలు తెలియజేసేందుకు కీలకమైన వేదిక అని అన్నారు. ప్రజలు వెల్లడించే అభిప్రాయాలను కంపెనీ యాజమాన్యం, సంబంధిత అధికారులు గౌరవించి, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిశ్రమ వల్ల స్థానిక ప్రాంతానికి ఆర్థికంగా మేలు జరగడంతో పాటు యువతకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుబాటులోకి రావాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు.పరిశ్రమ అభివృద్ధి చెందాలి.. అదే సమయంలో స్థానిక ప్రజల ప్రయోజనాలు, యువత భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఉండాలి అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

● అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి -- డీఆర్డీఓ లక్ష్మీనారాయణ

తంగళ్లపల్లి, (ప్రజావాణి) నవంబర్ 20 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తంగళ్లపల్లిలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగెల రాజు, గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. కష్టకాలంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ



కుటుంబ జీవిత బీమా పథకంలో తమ పేరుతో పాటు నామినీ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ ఉంటే సరిపోతుందని, ఎలాంటి జిరాక్స్ పత్రాలు అవసరం లేదని, డబ్బులు చెల్లించాల్సిన అవసరం కూడా లేదని వివరించారు.రైతులకు రైతు బీమా ఏ



విధంగా అండగా నిలుస్తుందో, భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అదే విధంగా గొప్ప భరోసా కల్పిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రమేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, కార్యదర్శి సమీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నోరు జారిన ధర్మకర్త- పాలకమండలి వివరణ...

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

గతంలోనూ విలేకరులతో మాట్లాడిన దురుసు వ్యవ హారంలో కూడా వైటీడీ చైర్మన్ మన్నె సత్య నారాయణరెడ్డితో పాటు ఇతర సభ్యులు వివరణ ఇవ్వాల్సి వచ్చినట్లు గుర్తు చేస్తున్నారు. గత నెలలో పాలకమండలి చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతుండగానే గాలి వార్తలు రాయొద్దని మల్లయ్య గుప్తా వివాదాస్పద వ్యాఖ్యలతో పాలకమండలి సభ్యులు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ధర్మకర్తల మండలిలోని ఇతర సభ్యులు , సిబ్బంది భక్తులతో మర్యాద పూర్వకంగా వ్యవహ రిస్తున్నారు. కానీ , కొంత మంది ధర్మకర్తలు మాత్రం అందుకు విరుద్ధంగా



వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరో పిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠకు ఇబ్బందికరంగా మారుతున్నాయనే అభి ప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

నిబంధనలే ప్రామాణికం కావాలి...!

ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి నిబంధనల ప్రకారం దర్శన సౌకర్యం కల్పించడం దేవస్థానం బాధ్యత. ధర్మకర్తలు సిబ్బందికి ఆదర్శంగా నిలవాల్సింది పోయి.. సిఫారసుల పేరుతో ఒత్తిడి చేయడం తగదని పలు వురు వాపోతున్నారు. ఈ ఆరోపణల పై దేవస్థానం ఉన్నతాధికారులు వాస్తవాలను పరిశీలించి, సిబ్బందికి గౌరవప్రదమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని భక్తులు , స్థానికులు హిందూ సంఘాలు కోరుతున్నారు.

ప్రాణాలు తీస్తున్న ఆర్ అండ్ బి గుంతలు పట్టించుకోని అధికారులు

ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలం నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్న అశ్వారావుపేట టు భద్రాచలం మార్గంలో ఊట్లపల్లి గ్రామం వద్ద బ్రిడ్జి పై పెద్ద గుంతలు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ అధికారులు వాహనాలు ఈ గుంతలలో తప్పించబోయే క్రమంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుని వాహనదారులకు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతుంటే కనీసం అటువైపు కన్నెత్తి చూడని ఆర్ అండ్ బి శాఖ అధికారులు, బ్రిడ్జి ఐరన్ ఊసలు బయటకు కనిపించి బ్రిడ్జి కూలిపోయే పరిస్థితిలో ఉందని స్థానిక రాజకీయ నాయకులైన జోక్యం చేసుకొని ఈ గుంతలను పూడ్పించి మా ప్రాణాలను కాపాడండి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు,



వత్సవాయి గ్రామంలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంగిశెట్టి ముత్తయ్య నామినేషన్



వత్సవాయి నవంబర్ 20 మన ప్రజావాణి

వత్సవాయి గ్రామంలో వైసీపీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంగిశెట్టి ముత్తయ్య నామినేషన్ వేశారు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారుఈర్యాలీ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మత్తయ్య ఉత్సాహంగా కనిపించారు

వత్సవాయి మండలం అధ్యక్షులు శంకరరావు మరియు గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ఉత్సాహంగా కేరింతలు వేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

ఈ ర్యాలీ కార్యక్రమంలో అత్యధిక శాతం యువకులు, మహిళలు పాల్గొనడం గమనార్హం

చదువుకున్న మహిళగా గ్రామ సేవకు ముందడుగు !

● నౌలేకల్ నుంచి రెబల్ అభ్యర్థి సర్పంచ్ గా గొల్ల ఉమా నామినేషన్



పెద్దకడబూరు: నవంబరు 21 ప్రజావాణిగ్రామ అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టానని నౌలేకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గొల్ల ఉమా తెలిపారు. శుక్రవారం ఉదయం ఆమె సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.చదువుకున్న మహిళగా గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఒక్క అవకాశం కల్పిస్తే గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు.

తన భర్త గొల్ల శివప్పకు గత 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఆయన అనుభవానికి తన నైపుణ్యం తోడైతే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రజలతో కుటుంబ సభ్యుల్లా మమేకమై జీవిస్తున్నామని తెలిపారు.సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గొల్ల ఉమా స్పష్టం చేశారు. గ్రామ ప్రజలందరూ తనకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.

పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వూట్ల నాగమణి నామినేషన్ దాఖలు..



పెనుగంచిప్రోలు. నవంబర్ 20 మన ప్రజావాణిపెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వూట్ల.నాగమణి . వారి ప్యానల్ వార్డు.అభ్యర్థులు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు,ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల.నాగేశ్వరరావు, మాజీ ఆర్.బి.కె చైర్మన్ చుంచు బెనర్జీ, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని.కుమారి వైసిపి మాజీ గ్రామ్ పార్టీ అధ్యక్షు డు. పెద్ది కోటేశ్వరరావు.ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు శిరీష. మండల . ఎస్సీ సెల్ అధ్యక్షుడు. బొడ్డు రవి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ విజయవంతంగా కొనసాగింది.

పోలవరం జిల్లా నూతన జెడ్పీ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి ప్రమాణ స్వీకారం







ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం నవంబర్ 20పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం పోలవరం నూతన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉన్నతాధికారుల సమక్షంలో ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన చైర్‌పర్సన్ వంతల రాజేశ్వరి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, సహకరించిన ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ముఖ్యంగా ఏజెన్సీ మరియు మారుమూల గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, రహదారుల పోలవరం ప్రాజెక్టు సంబంధించిన బాధితులకు ఆర్ అండ్ ఆర్ స్టేక్కర్ పునరవాసు కల్పించే విధంగా చూస్తానని అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలను కలుపుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

● అధ్యక్షుడిగా మచ్చ నాగరాజు ఎన్నిక

ప్రజావాణి,ఇల్లంతకుంటఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మంద రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి నాయకులు కానాపురం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గుడ్రెంటి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మాదిగల హక్కుల సాధన కోసం సంఘటితంగా పనిచేయాలని, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ సభ్యులు

1,అధ్యక్షుడు: మచ్చ నాగరాజు, 2,అధికార ప్రతినిధి బూత్కూరు ఆంజనేయులు,3,ప్రధాన కార్యదర్శి,4, బర్ల భానుచందర్,5, ప్రధాన కార్యదర్శి మహంకాళి బాబు,6,ఉపాధ్యక్షులు మల్ల మల్రి రాజు, పొట్టి పెళ్లి ఆనంద్,కార్యవర్గ సభ్యుడు జుట్టు అనిల్.గా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

చిత్తూరు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయం

● జిల్లా పరిషత్ చైర్మన్ శైలజ తేజమూర్తి



చిత్తూరు నవంబర్ 20 ప్రజావాణి: మహిళా నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తూ పూతలపట్టు జడ్పీటీసీ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శైలజ తేజమూర్తి, చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారు. పూతలపట్టు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి, ర్యాలీగా వెళ్లిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. విద్యారంగంలో సేవలందిస్తున్న తనకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి మడిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దుగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చిత్తూరు జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. రాజకీయాలకు కొత్త అయినప్పటికీ జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సహకారంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శైలజ తేజమూర్తి పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

పంచముఖి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

ఆర్మూర్ టౌన్, నవంబర్ 20(మన సమగ్ర ప్రజావాణి): విద్యార్థులు విద్యలో రాణించడంతోపాటు, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ విశ్వవిద్యాలయ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఎన్. స్వామి సూచించారు. పంచముఖి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హైస్కూల్, వేల్పూర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ప్రత్యేక మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ఎన్. స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం, విద్యాభ్యాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. సోషల్ మీడియాను అవసరమైన మేరకు,



పరిమితంగా, సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. చదువు, వ్యక్తిగత జీవితం, సాంకేతిక పరిజ్ఞానం మధ్య సమతుల్యత పాటిస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ మోటివేషన్ తరగతుల ద్వారా విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి, సామాజిక బాధ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల ఆలోచనా విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వక్త సూచనలతో ప్రేరణ పొందారు. ఈ కార్యక్రమంలో పంచముఖి



ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అశోక్, కార్యదర్శి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి భాస్కర్, సభ్యులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమంలో రాజీ వద్దు ఐటీడీఏ పీఓ





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):–ఏటూరు నాగారం మండలంలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మిక తనిఖీ చేశారు.తాడ్వాయి మండలంలోని మేడారం బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించి ఊరట్టం ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలను క్షేత్రస్థాయిలో చూశారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని అధికారులకు సూచించారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని ఇ హెచ్ ఎం ఎస్ పోర్టల్ లో బ్యాంకు ఖాతాల వివరాలను పరిశీలించి ఆధార్ నమోదులో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఊరట్టంలో మైండ్ స్పార్క్ కంప్యూటర్ తరగతులను చూశారు.విద్యార్థుల చదవడం రాయడం నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి పిల్లల అభ్యాస స్థాయికి తగ్గట్టు బోధన ఇవ్వాలని సూచించారు.డిజిటల్ అభ్యాసం భాషా నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం అని పీఓ స్పష్టం చేశారు.

బుగులోని వేంకటేశ్వర స్వామి జాతర భద్రతా ఏర్పాట్ల పరిశీలన

● జాతరకు పటిష్ట బందోబస్తు - ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్





రేగొండ, నవంబర్ 20 (మన ప్రజావాణి):రేగొండ మండలం తిరుమలగిరి శివారులో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్న శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి జాతర భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం పరిశీలించారు.గుట్టపైకి చేరుకున్న ఎస్పీ ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతరకు వచ్చే భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పోలీస్ బందోబస్తుపై అధికారులకు సూచనలు చేశారు.జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రత కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా గుట్టపైకి వెళ్లే మెట్ల మార్గం, దర్శన క్యూలైన్ వద్ద ప్రత్యేక బలగాలను మోహరించాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో ఆయన వెంట అటవీ శాఖ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గౌతమి, వెంకట్, పోలీస్ అధికారులు , జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, గ్రామ సర్పంచ్ చల్లగురు గు ల సుదర్శన్, ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, మచ్చిక రాజకుమార్, మంతపురి తిరుపతి మాజీ చైర్మన్ రెంటాల వెంకటస్వామి, ఎంపిటిసి గంట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భైరాన్ పల్లి గ్రామాన్ని సందర్శించిన భాష సాంస్కృతిక సంచాలకులు నరసింహారెడ్డి

● పర్యాటక కేంద్రంగా భైరాన్ పల్లి తీర్చి దిద్దాలని సర్పంచ్ వినతి



మద్దూరు నవంబర్20, ప్రజా వాణి, మండలంలోని భైరాన్ పల్లి గ్రామాన్ని చారిత్రక పోరాటశీల గ్రామంగా గుర్తించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం కోసం గల అవకాశాలను పరిశీలించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పురస్కరించు కొని భైరాన్ పల్లి గ్రామ విశిష్టతను అధ్యయనం చేయడం కోసం తెలంగాణ భాషా సంస్కృతిక సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి 20– 11–2026 గ్రామాన్ని సందర్శించారు.భైరాన్ పల్లి గ్రామంలో ఉన్న రజాకార్లను ఎదిరించడానికి కట్టిన బురుజును,అంగడి వీరన్న గుడిని, పురాతన భైరవ దేవాలయాన్ని గ్రామ సర్పంచ్ బర్మా రాజు మల్లయ్యతో కలిసి సందర్శించారు.గతంలో ఇదే అంశం మీద హెరిటేజ్ సంచాలకులు అర్జున్ రావు ఇదే విషయమై అధ్యయనం చేసి వెళ్లారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్మా రాజమల్లయ్య ఈ గ్రామాన్ని వీరభైరాన్ పల్లి ప్రకటించాలని పర్యటక స్థలంగా గుర్తించాలని కోరారు.శుక్రవారం సందర్శించిన భాషా సాంస్కృతిక సంచాలకులు గతంలో సందర్శించిన హెరిటేజ్ సంచాలకులు కలిసి సంయుక్తంగా ప్రభుత్వానికి ఒక నివేదిక ఇస్తామని తెలిపారు.

ప్రభుత్వ ఎస్సి సంక్షేమ హస్టల్ ఏర్పాటు చేయాలి.

● ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇన్ఛార్జ్ శివకృష్ణ మాదిగ.

ఇబ్రహీంపట్నం ప్రజావాణి ప్రతినిధి నవంబర్ 20,ఇబ్రహీంపట్నం – రంగారెడ్డి జిల్లా.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ భవనం నూతన నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎస్సీ సంక్షేమ హాస్టల్ గర్ల్స్ లో మాదిగ విద్యార్థుల చైతన్య సమావేశాన్ని ఎంఎస్ఎఫ్ జిల్లా కో–ఇంచార్జి శివకృష్ణ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి డా. చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ లు హాజరై



ఉద్యమ ఆవశ్యకత మాదిగ విద్యార్థుల కర్తవ్యం భవిష్యత్తు ఉద్యమ లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఎంఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎంఎస్ఎఫ్ ఎస్సీ హాస్టల్ కమిటీ.అధ్యక్షురాలు కవ్వంపల్లి ప్రియాంక మాదిగ, అధికార ప్రతినిధి మారేపల్లి లిఖిత మాదిగ,ఉపాధ్యక్షులు డి అంజలి మాదిగ,జి అలేఖ్య మాదిగ,ప్రధాన కార్యదర్శి దేవరకొండ ప్రవళిక మాదిగ, కార్యదర్శులు సీత భాగ్యలక్ష్మి మాదిగ,అల్వాల అంకిత మాదిగ,పి శ్రీలేఖ మాదిగ,ఎన్ ఆశా మాదిగ,సోషల్ మీడియా ప్రియా మాదిగ,తదితర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.బుద్ధుడి నుండి మందకృష్ణ మాదిగ వరకు సాగుతున్న సామాజిక ఉద్యమ ప్రయాణాన్ని మాదిగ విద్యార్థుల కర్తవ్యాన్ని వివరిస్తూ సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు ఎంఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో భాగం కావాలని కోరడం జరిగింది.

ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రజలు ఉపయోగించుకోవాలి

● కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు

మంథని నియోజక వర్గ ప్రతినిధి, నవంబర్ 20, ప్రజావాణి: ఖాదీ పరిశ్రమల గ్రామీణ పరిశ్రమల ద్వారా సూక్ష్మ, లఘు, మధ్యతర పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు ముందుకు వస్తే వారికి సబ్సిడీతోపాటు రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా స్థాయి లో మంథని మండలం సూరయ్యపల్లి లో కుమ్మర వృత్తిపై కె.వి.ఐ.సి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం శుక్రవారం జరిగిన ముగింపు సమావేశానికి కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఖాదీ గ్రామీణ పరిశ్రమల ద్వారా వివిధ వృత్తుల కు సబ్సిడీతో రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని ఈ అవకాశాల్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కుమ్మర కులవృత్తి పై పది రోజులపాటు శిక్షణ పొందిన యువతి యువకులు మంచి నైపుణ్యంతో కుల వృత్తి తో చేసే మట్టి పాత్రలను వినియోగించుకొని వివిధ వ్యాధుల నుండి కాపాడుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ అల్యూమినియం పాత్రలతో పలు వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నందున మట్టి పాత్రలను ఉపయోగించి వ్యాధుల నివారణకు ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కె. శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆషాడపు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటికనపల్లి రవీందర్, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రేణుక, కుమ్మర కులవృత్తి శిక్షణ దారుడు రాతిపల్లి నాగేష్, రేపాక శంకర్ ,కల్వచర్ల రాజేందర్,రేపాక రాములు ,వెంకటేష్, మల్లయ్య, ఇందారపు రాజు,రవళి,కసకతార , శ్యామల,రాధ, తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాల కల సాకారమైన వేళ!

■ కేసముద్రంలో ఘనంగా నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే!

■ జర్నలిస్టుల చిరకాల స్వప్నానికి సాకారం.. ప్రజాస్వామ్యానికి మరో వేదిక..

■ పాత్రికేయుల ఆనందోత్సాహం!

కేసముద్రం, నవంబర్ 20, ప్రజావాణి.మూడు దశాబ్దాలుగా మనసులో పదిలంగా దాచుకున్న ఓ చిరకాల స్వప్నం.. ఎన్నో ఏళ్ల నిరీక్షణ.. ఎన్నో ప్రయత్నాలు.. మరెన్నో ఆశలు.. ఎట్టకేలకు నేడు సాకారమయ్యాయి. కేసముద్రం ప్రాంత జర్నలిస్టుల కల నూతన ప్రెస్ క్లబ్ రూపంలో సాకారం కావడంతో పాత్రికేయ లోకంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. జర్నలిస్టుల ఐక్యతకు, పట్టుదలకు, సంకల్పానికి ప్రతీకగా నిలిచే ఈ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం కేసముద్రం చరిత్రలో ఓ ప్రత్యేక ఘట్టంగా నిలిచింది.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్‌ను శుక్రవారం మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జర్నలిస్టుల కల సాకారం కావడం ఆనందంగా ఉంది.. ఎమ్మెల్యే! ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర అమూల్యమైనదని అన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచడంతో పాటు, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.కేసముద్రం జర్నలిస్టుల చిరకాల స్వప్నం నేడు సాకారం కావడం సంతోషకరమని పేర్కొంటూ, నూతన ప్రెస్ క్లబ్ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ పాత్రికేయుల ఐక్యతకు వేదికగా నిలవడమే కాకుండా ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలకు, సమాజ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి!

ఒక ప్రెస్ క్లబ్ అంటే కేవలం సమావేశాలకో, పాత్రికేయుల కలయికకో పరిమితమైన భవనం కాదు. అది ప్రజా గొంతుకకు





వేదిక.. అక్షరానికి గౌరవం.. వాస్తవాలకు నిలయం.. ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించే కేంద్రంగా ఈ ప్రెస్ క్లబ్ అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష ఈ సందర్భంగా వ్యక్తమైంది.మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరదించి, ఒక మంచి లక్ష్యాన్ని సాధించిన కేసముద్రం పాత్రికేయుల కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ చిరకాల స్వప్నం సాకారమయ్యే వేళ సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రోత్సాహం అందించిన నాయకులకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ముఖాల్లో ఆనందం..!

ఏళ్ల తరబడి ఎదురుచూసిన తమ సొంత ప్రెస్ క్లబ్ కల నిజం కావడంతో కేసముద్రం జర్నలిస్టుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇది ఒక్కరోజు విజయమో, ఒక్కరి కృషి ఫలితమో కాదని.. ఎన్నో ఏళ్లుగా సాగిన సమిష్టి ప్రయత్నం, ఐక్యత, పట్టుదలకు దక్కిన గౌరవమని పాత్రికేయులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవానికి జిల్లా డీపీఆర్ ఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ మండల అధికారి బి. వెంకన్న, పీఏసీఎస్ అంబటి మహేందర్ రెడ్డి, ఎస్సై క్రాంతి కిరణ్, మున్సిపల్ చైర్పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, వల్లందాస్ ఉమా రవి, భానోత్ విజయ బద్య, రావుల వినయ్ రెడ్డి, ఆగే రాము, జాటోత్ సుజాత హరీష్ నాయక్, దూదేపాక కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ , మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీలం యమునా సుమన్ నాయక్, నారాయణపురం సర్పంచ్, శివారపు శ్రీధర్, కంచె వెంకన్న, చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రాములు, ఉపాధ్యక్షులు సోమారపు శ్రీరాములు, మంద విక్రమ్, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి, కోశాధికారి మిట్టకడుపుల మహేందర్, అధికార ప్రతినిధి వేల్పుల రేవంత్, ప్రచార కార్యదర్శి బోడ ప్రశాంత్తో పాటు కార్యవర్త సభ్యులు, పాల్గొన్నారు.

జిల్లా అంబుడ్స్‌పర్సన్ నియామకంపై హర్షం

● ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు స్పందించాలి: బీజేపీ మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్

చిలుకూరు, నవంబర్ 20 ప్రజావాణి: గ్రామీణ ఉపాధి హామీ పథకం (విబ్-జి-రామ్ జి) అమలులో పారదర్శకత పెంపొందించేందుకు ప్రతి జిల్లాకు ఒక అంబుడ్స్‌పర్సన్‌ను నియమించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ చిలుకూరు మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్ హర్షం వ్యక్తం చేశారు. జాబ్ కార్డుల జారీ, వేతనాల చెల్లింపులో జాప్యం, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాల కొరత వంటి సమస్యలపై కూలీలు నేరుగా అంబుడ్స్‌పర్సన్‌కు ఫిర్యాదు చేసే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయంతో గ్రామీణ కూలీలకు న్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇదే సమయంలో చిలుకూరు మండలంలో ఉపాధి హామీ పనుల అమలులో



జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అవినీతి, అక్రమాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఓ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని, క్షేత్రస్థాయి సిబ్బంది కూలీల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఓ కూలీ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ (సీఆర్‌డీ) స్థాయి అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ విచారణలో జాప్యం జరుగుతోందని విమర్శించారు.విచారణ ఆలస్యాన్ని ఆసరాగా చేసుకుని రికార్డుల్లో తప్పుడు లెక్కలు సృష్టించి అక్రమాలను కప్పిపుచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, మధ్యవర్తుల ద్వారా లక్షలాది రూపాయల ముడుపులు చెల్లించి వ్యవహారాన్ని చక్కదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని మహేష్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబుడ్స్‌పర్సన్ వ్యవస్థ ద్వారా ఈ అవినీతి ఆరోపణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, మండలంలోని ఉపాధి కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పారెల్లి మహేష్ హెచ్చరించారు.

గోదావరి వంతెన కింద అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట

● జేసీబీతో కందకాలు తవ్వించిన పోలీసులు. ● ఏస్ ఐ. మెడ ప్రసాద్



బూర్గంపాడు,ప్రజావాణి: నవంబర్, 21.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గోదావరి వంతెన కింద జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇసుక అక్రమంగా తరలించేందుకు వినియోగిస్తున్న మార్గాలను నిలువరించే ఉద్దేశంతో బూర్గంపాడు ఎస్సై మేడా ప్రసాద్ జేసీబీ సహాయంతో కందకాలు తవ్వించారు.వంతెన కింద నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు.నిబంధనలను ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

4వ సారి ధర్మకర్తల మండలి సమావేశం...

■ లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న మండలి సభ్యులు.
■ కోటి పుష్పార్చన కార్యక్రమంలో సభ్యులు.
■ పదవి విరమణ తీసుకొన్న కాండూరి వెంకటా చార్యులకు సన్మానం.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంగా విరాజిల్లుతున్న యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలి నాల్గవ సమావేశం నిర్వహణ
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో శుక్రవారం రోజు ధర్మకర్తల మండలి నాల్గవ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నె



సత్యనారాయణ రెడ్డి , విజేందర్ గౌడ్ , ధర్మకర్తల మండలి సభ్యులు ఈశ్వరమ్మ యాదవ్ , చిల్లప్ప రాజు విజయ శీలం , గుండా మల్లయ్య , కే. లక్ష్మీనారాయణ , కార్య నిర్వహణాధికారి భవాని శంకర్ , ఎక్స్-అఫీషియో సభ్యులు కాండూరి వెంకటాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా చైర్మన్ , ధర్మకర్తల మండలి సభ్యులు స్వామి వారిని దర్శించుకుని , అనంతరం దేవస్థానంలో నిర్వహిస్తున్న కోటి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 3:00 గంట లకు దేవస్థానం సమావేశ మందిరంలో ధర్మకర్తల మండలి సమావేశం ప్రారంభమైంది. తొలుత వేద పండితులచే వేద మంత్రోచ్చారణ , వేద ఆశీర్వచనాలతో సమావేశాన్ని సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఎక్స్-అఫీషియో సభ్యులు గా సేవలందిస్తున్న కాండూరి వెంకటా చార్యులు ఈ నెలలో పదవీ విరమణ చేయ నున్న నేపథ్యంలో , దేవ స్థానం అభివృద్ధికి మరియు ధార్మిక కార్య క్రమాలకు అందించిన సేవలను గుర్తిస్తూ ధర్మ కర్తల మండలి తరఫున ఘనంగా సన్మానించి, వారి సేవలను కొనియాడారు.అనంతరం చైర్మన్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం కొనసాగింది.

గీత కార్మికులకు వితంతు, వృద్ధుల పెన్షన్లు పంపిణీ...

రాయపోల్, నవంబర్ 20 (ప్రజావాణి)



ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య ఆధ్వర్యంలో రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గీత కార్మికులకు వితంతు పింఛన్లు, వృద్ధుల పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు ఆర్థికంగా ఆదుకునేందుకే పెన్షన్లను పెంచినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామల మల్లేశం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాజు గ్రామ అధ్యక్షుడు కర్రి ఎల్లం, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర నర్సింలు, మాజీ అధికార ప్రతినిధి సిహెచ్ కృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు నర్ముల కృష్ణ, మన్నె బాలయ్య, పంగా రాజమల్లు, గ్రామస్తులు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

ప్రతి పనికి గడువు విధించి.. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

● వీటీఏడీఏ వైస్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
● రాజన్న ఆలయ విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు పనులపై సమీక్ష



రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా వేగంగా పూర్తి చేయాలని వీటీఏడీఏ వైస్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులను ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి, ప్రణాళికాబద్ధంగా పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పనికి ప్రత్యేక గడువు నిర్ణయించి, ఆ గడువులోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆర్ అండ్ బీ అధికారులు అభివృద్ధి పనులను ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజన్న ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనుల్లో మిగిలిన పనులను కూడా ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ ధార్మిక సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, అర్డీఓ కే.ఎస్.బీ. కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో విశ్వహిందూ పరిషత్ హితచింతక్ అభియాన్ సమావేశం

● నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం

దమ్మపేట,ప్రజావాణి న్యూస్,నవంబర్ 20: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ అశ్వారావుపేట ప్రఖండ సమావేశం నిర్వహించారు. ప్రఖండ అధ్యక్షులు కలకోటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నవంబర్ 22 నుంచి డిసెంబర్ 6 వరకు నిర్వహించనున్న హితచింతక్ అభియాన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై చర్చించారు.ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి మాట్లాడుతూ.. 1964లో స్వామీజీల మార్గదర్శకత్వంలో హిందూ ధర్మ పరిరక్షణ లక్ష్యంగా విశ్వహిందూ



పరిషత్ ఏర్పాటైందని తెలిపారు. హిందూ సమాజ సంఘటన, అంటరానితనం నిర్మూలన, మత మార్పిడుల నిరోధం, పునరాగమనం, గోరక్షణ, హిందూ కన్యల రక్షణ వంటి అంశాలపై సంస్థ నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు.హిందూ ధర్మంపై అభిమానం కలిగినవారు, సంస్థ శ్రేయోభిలాషులు, కార్యకర్తలను విశ్వహిందూ పరిషత్‌లో భాగస్వాములను చేయడమే హితచింతక్ అభియాన్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలోని ప్రతి ఒక్కరినీ హితచింతకులుగా చేర్చి హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు సమీకరించాలని పిలుపునిచ్చారుఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ సేవా ప్రముఖ్ గిద్దా కొండయ్య, ప్రఖండ ఉపాధ్యక్షులు చలపతిరావు, సూరిబాబు, ప్రఖండ కార్యదర్శి జంగాల రాము, ప్రఖండ ధర్మప్రసార్ ప్రముఖ్ బొంకూరి వీరవెంకయ్య, ప్రఖండ బజరంగ్ దళ్ సంయోజక్ దారా విష్ణు, అశ్వారావుపేట పట్టణ సామాజిక సమరసతా ప్రముఖ్ శ్రీనుతో పాటు వివిధ హిందూ సంస్థల కార్యకర్తలు, గ్రామాల విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

మంచాలలో ఘనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

● పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ మానస వినయ్, మండల అధికారులు
● మంచాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీల కృష్ణ ముదిరాజ్

మంచాల, నవంబర్ 20 ప్రజావాణి: మంచాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మానస వినయ్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందుగుల లింగం, వార్డు



సభ్యులు నీళ్ల పారిజాత కృష్ణ, ఎంపీడీవో వసంతలక్ష్మి, తహసీల్దార్ ప్రసాద్, మండల విద్యాధికారి రాందాస్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎంపీఓ ఉమారాణి, మండలంలోని వివిధ గ్రామ కార్యదర్శి , పాల్గొన్నారుఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమమని పేర్కొన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారి జీవనానికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మానస వినయ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మంచాల గ్రామపంచాయతీ పనిచేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఔషపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం...

ఘట్‌కేసర్, నవంబర్ 20: ఘట్‌కేసర్ పరిధిలోని పలు గ్రామాలు, కాలనీల్లో శనివారం (నవంబర్ 21) విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వెల్లడించారు.విద్యుత్ సరఫరా నిలిచిపోయే ప్రాంతాల్లో అంకుశాపూర్, అంకుశాపూర్ బీసీ కాలనీ, గ్రామపంచాయతీ కాలనీ, ఎస్సీ కాలనీ, బొక్కోనిగూడ, ఎదులాబాద్‌లోని వివిధ ప్రాంతాలు, వంజర బస్తీ, నిర్మల్ నగర్, రంగనాయక స్వామి ఆలయ పరిసరాలు, ఘనపురం, కొర్రెగూడ, మాదారం, మర్రిపల్లిగూడ, ఎన్ఎఫ్‌సీ నగర్, అయ్యప్ప కాలనీ, కమ్యూనిటీ హాల్ ప్రాంతం, దత్తాత్రేయ నగర్, లక్ష్మీనగర్, కేవీ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రాంతం, సందుపట్లగూడ తదితర ప్రాంతాలు ఉన్నాయి.
విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు.
ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఘట్‌కేసర్ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) ఎం. సైదా నాయక్ కోరారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కరువు రాకముందే ప్రభుత్వం మేల్కొనాలి!

● ప్రజలకు నీటి కోతలు.. పాలకులకు పూర్తి జీతాలా? : డా. చిలకల శ్రీనివాస్ యాదవ్

చిలుకూరు నవంబర్ 20(ప్రజావాణి): ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. కరువు వచ్చిన తర్వాత సమీక్షలు నిర్వహించడం కాకుండా, ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.మిషన్ భగీరథ ఉన్నప్పటికీ అనేక గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు ఎందుకు ఎదురవుతున్నాయని ప్రశ్నించారు. చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల పరిస్థితిని సమీక్షించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్ల మరమ్మతులు, పైప్‌లైన్ల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.సాగునీటి కొరతతో రైతులు నష్టపోకుండా ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల ద్వారా నీటిని అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే విధానాన్ని ముందుగానే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రజలు పన్నులు, నీటి బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ కనీస తాగునీరు అందక ఇబ్బందులు పడటం బాధాకరమన్నారు. ప్రజలకు నీటి కోతలు విధిస్తున్నప్పుడు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే పాలకులు, అధికారుల బాధ్యతపై కూడా జవాబుదారీతనం ఉండాలని ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమే సమగ్ర సమీక్ష నిర్వహించి తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని డా. చిలకల శ్రీనివాస్ యాదవ్, బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డిమాండ్ చేశారు.



రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు సమీపంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తీక్ (16) ఉరి వేసుకుని ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం ప్రజావాణి ప్రతినిధి నవంబర్ 20

నూతన గృహప్రవేశం ఉన్నందున ఇంటికి వెళ్లాలని ప్రిన్సిపల్ ను కోరగా పర్మిషన్ ఇవ్వకపోవడంతో మనస్తాపం చెందిన కార్తీక్ రూంలోకి వెళ్లి ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలిపిన విద్యార్థులు శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ కారణంగానే కార్తీక్ అనే విద్యార్థి ఉరివేసుకున్నట్లు తెలిపిన తోటి విద్యార్థులు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ వద్దకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన ఆదిభట్ల పోలీసులు

హ్యాండ్ బాల్ నేషనల్ కి ఎంపికైన ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థి.

- అండర్ 17లో చేతన్ ఎంపిక అవ్వడం జరిగింది.
- చేతన్ గెలుపుకు సహకరించిన పిడి వినయ్ కుమార్.



ఇబ్రహీంపట్నం ప్రజావాణి ప్రతినిధి నవంబర్ 20, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ విద్యార్థి చేతన్ అండర్ 17 లో హ్యాండ్ బాల్ లో ఘనత సాధించారు. మహబూబ్నగర్ జిల్లాలోని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో జరిగిన ఎంపికలు భాగంగా చేతన్ జాతీయస్థాయికి ఎంపికవ్వడం విద్యార్థులను పోటీ తత్వాన్ని మరియు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాయి. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ వినయ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉన్నతమైనటువంటి ఘనతను సాధించాలని చేతన్ కష్టపడినటువంటి కష్టం కృషి ఎటు పోలేదని సరైన ఫలితం దక్కిందని తెలిపారు. జాతీయస్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనబోతున్న చేతన్ కి ప్రిన్సిపల్ మరియు పిడి ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థుల ప్రతిభకు వేదికగా క్విజ్

- చిలిపిచెడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్ క్విజ్ - డిజిటల్ పరిజ్ఞానం పెంపే లక్ష్యం





చిలిపిచెడ్.నవంబర్ 20 మన ప్రజావాణి నియోజకవర్గం ప్రతినిధి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలిపిచెడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.విద్యార్థుల్లో సాధారణ విజ్ఞానం, విషయ పరిజ్ఞానం, తార్కిక ఆలోచనా శక్తి, డిజిటల్ పరిజ్ఞానాన్నిపెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులందరూ ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా క్విజ్‌లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీ విఠల్ పర్యవేక్షించగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రమేష్,శ్రీ దానమూర్తిశ్రీ నాగరాజు సమన్వయం చేశారు.మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పోటీతత్వాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత.. సీజ్ చేసి కేసు నమోదు



బెజ్జంకి,నవంబర్ 20 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు.బెజ్జంకి క్రాస్ రోడ్ గ్రామంలోని గుగ్గిళ్ల స్టేజ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఆషోక్ లేలాండ్ బడా దోస్త్ పికప్ వాహనం (టీఎస్ 08 యూఎల్ 0883)ను గుర్తించి పట్టుకున్నారు. వాహన డ్రైవర్ అనరాశి సంపత్‌ను ఇసుక రవాణాకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు చూపించాలని కోరగా, ఎలాంటి అనుమతులు లేకపోవడంతో అక్రమ రవాణా చేస్తున్నట్లు నిర్ధారించారు. విచారణలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ పరిధిలోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తవ్వి తరలిస్తున్నట్లు వెల్లడైంది.దీంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, ఇసుకతో పాటు వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వినా, రవాణా చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ఎదులాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

- రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా.. గోనె సంచులు ఇవ్వడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు



ఘట్‌కేసర్, నవంబర్ 20: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులాబాద్ డివిజన్ మాదారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ జరుగుతున్న తీరును, రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ధాన్యం విక్రయించేందుకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న జాప్యం, కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ ధాన్యాన్ని నింపేందుకు అవసరమైన గోనె సంచులు (బస్తాలు) అందించడం లేదని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ తహసీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిరాం, కావ్య, డీఎస్ఓ సుగుణ భాయ్, ఏఓ లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం గ్రామ చెరువుపై అక్రమ కబ్జాల ఆరోపణలు!

- ధర్మారం గ్రామ చెరువుపై అక్రమ కబ్జాల ఆరోపణలు!
- చెరువులో నీరు లేక ఎండిపోతున్న రైతుల పంటలు -- ఫిర్యాదులు చేసినా అధికారుల స్పందన ఏది?

ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గంమంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, ధర్మారం గ్రామం:ధర్మారం గ్రామ చెరువు భూమి అక్రమ కబ్జాలకు గురవుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు భూమిని కొందరు ఆక్రమించుకున్నారనే ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. చెరువు భూమి ఆక్రమణకు గురైతే నీటి నిల్వ సామర్థ్యం తగ్గి, గ్రామ రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చెరువులో నీరు లేకపోవడంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు భూముల పరిరక్షణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారా? అనే ప్రశ్నలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఫిర్యాదులు చేసినా చర్యలు ఎక్కడ?

ఈ సమస్యపై గతంలోనే జన్నారం తహసీల్దార్ కార్యాలయానికి, సంబంధిత అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ చెరువు భూమిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, ఆక్రమణల ఆరోపణలపై స్పష్టత ఇవ్వకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణి ద్వారా గతంలో కూడా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్య పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తహసీల్దార్ తక్షణమే స్పందించాలి!

ధర్మారం గ్రామ చెరువు భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమగ్ర భూ సర్వే నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చెరువు అసలు హద్దులను గుర్తించి, ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం వాటిని తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెరువు భూమి భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలకు గురికాకుండా శాశ్వత హద్దులు ఏర్పాటు చేసి, అవసరమైన చోట ఫెన్సింగ్ నిర్మించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి!

మంచిర్యాల జిల్లా కలెక్టర్, జన్నారం తహసీల్దార్, సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెరువులు ప్రభుత్వ ఆస్తులు మాత్రమే కాకుండా గ్రామ ప్రజల జీవనాధారాలు. చెరువుల పరిరక్షణ, నీటి నిల్వలు, రైతుల సాగు ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే వాటిని తొలగించి చెరువును పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా?

ధర్మారం గ్రామ చెరువుపై వస్తున్న కబ్జా ఆరోపణలకు అధికారులు విచారణ ద్వారా సమాధానం చెబుతారా? రైతుల సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతారా? లేక గ్రామస్తుల ఫిర్యాదులు కార్యాలయాలకే పరిమితం అవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు:

1. ధర్మారం గ్రామ చెరువుపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలి.
2. రెవెన్యూ రికార్డుల ఆధారంగా అధికారిక భూ సర్వే నిర్వహించాలి.
3. చెరువు భూమి ఆక్రమణ జరిగినట్లు నిర్ధారణ అయితే కబ్జాలను తొలగించాలి.
4. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
5. చెరువు చుట్టూ శాశ్వత హద్దులు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
6. చెరువును పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి.ధర్మారం గ్రామస్తుల విజ్ఞప్తి:లి జన్నారం తహసీల్దార్ తక్షణమే స్పందించి చెరువు భూములపై విచారణ జరిపి, రైతులకు న్యాయం చేయాలి.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రతి కుటుంబానికి అండా...

- బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పురపాలక సంఘం పరిధి లోని 6 , 7 , 18 , 35 వార్డులకు సంబంధించి ఆర్ బి నగర్ నెహ్రూ-- కెన్నెడీ పార్కులో శుక్ర వారం రోజు సాయంత్రం నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్య క్రమాన్ని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటుతో పాటు ఆర్థికంగా కూడా పెద్ద సమస్యగా మారుతుందని , అలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే గొప్ప ఆలోచన తో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబాలకు భవిష్యత్తు పై భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజల అవసరాలను గుర్తించి , వారి కుటుంబాల సంక్షే మానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం పలు కార్య క్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్ , బర్రె జహంగీర్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , కౌన్సిలర్లు , జంగిటి వినోద్, కుక్కదువు-సోమయ్య , కో అప్షన్ సభ్యులు, అధి కారులు , నాలుగు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పునకు మీడియా దిక్సూచి కావాలి!

- ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయుల పాత్ర కీలకం
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, నవంబర్ 20:-

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా మీడియా తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నవంబర్ 16న నిర్వహించిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చోటుచేసుకునే పరిణామాలకు మీడియా ప్రతిబింబమని, ప్రజలకు మరియు ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి దోహదపడే కథనాలను ప్రచురించాలని సూచించారు.

ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత విస్తరిస్తున్న నేపథ్యంలో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో వార్తల వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే ప్రచురించాలని జర్నలిస్టులకు సూచించారు. మీడియా విశ్వసనీయతను కాపాడటంలో నిష్పాక్షికత,నిబద్ధత,వృత్తిపరమైన బాధ్యత ఎంతో అవసరమన్నారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై పత్రికల్లో వచ్చే వార్తలను ప్రతిరోజూ పరిశీలిస్తున్నానని, జిల్లా స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై తక్షణమే స్పందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. నిర్మల్ ప్రెస్ క్లబ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మీడియా రంగంలో మహిళా జర్నలిస్టులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహించాలని సూచించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా బీమా భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.

జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేసి పథకం అమలు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు, ఆధార్ వివరాల ఆధారంగా అర్హ కుటుంబాలను గుర్తించి నమోదు చేస్తామని చెప్పారు. కుటుంబ సభ్యుల్లో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా నమోదు చేసుకునే వెసులుబాటు ఉందని, నామినీ మైనర్ అయితే వారి తరఫున అపాయింటీ వివరాలను కూడా నమోదు చేస్తామని వెల్లడించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ఆధార్ వివరాల ఆధారంగా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని, ఇంటర్నెట్ సదుపాయం లేని గ్రామాల్లోనూ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక ఆఫ్‌లైన్ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రయోజనాలు ప్రతి అర్హ





కుటుంబానికి చేరేలా పత్రికలు, టీవీ చానళ్ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు.

సీనియర్ జర్నలిస్టులకు ఘన సన్మానం

అనంతరం నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన గోడప్రతులను సీపీఓ గంగారెడ్డి, అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

చిలుకూరు, నవంబర్ 20 (ప్రజావాణి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల అభ్యున్నతికి రూ. 26 వేల విరాళాన్ని అందజేశారు.పాఠశాల గోడలపై విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేలా సైన్స్‌కు సంబంధించిన చిత్రాలు, తెలుగు ప్రముఖ రచయితల చిత్రాలు తదితర విద్యాపరమైన బొమ్మలను చిత్రించేందుకు ఈ మొత్తాన్ని కేటాయించారు. ఈ సందర్భంగా శుక్రవారం పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారాంకు రూ. 26 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి దాతలు, పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారాం, షేక్ జానిమియా, కైలాసపు వెంకటేశ్వర్లు,కోదండరాం,ఉపాధ్యాయ బృందం, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సోందు మియా,బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ పాషా, చారి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నూతన భవన ప్రారంభోత్సవం

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్
- లింగ సుధాకర్ రెడ్డి విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి







జమ్మికుంట నవంబర్ 20 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి భవన సముదాయ ప్రారంభోత్సవంలో పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఈ యొక్క నూతన భవన నిర్మాణం కోసం ఆరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందిఈరోజు మళ్లీ భవనం ప్రారంభోత్సవం కూడా చేసుకోవడం జరిగింది ఇట్టి భవన నిర్మాణం కోసం సహకరించిన దాతలకు పూర్వ విద్యార్థులకు ఈ యొక్క పాఠశాలను ముందుకు తీసుకెళుతున్న ప్రధాన చార్యులు కి ఆచార్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో మెదడుతూ మంచి విద్యాభ్యాలు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అలాగే మిమ్మల్ని చదివిస్తున్నటువంటి మీయొక్క తల్లిదండ్రులకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ఈ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్స్ శీలం శ్రీనివాస్,ఒగ్గు రమేష్,పోల్నేని అజయ్ పోలు భిక్షపతి,పోల్నేని వేణుగోపాల్,దిడ్డి రాము,మంద రాజేష్,ఆకుల రాజేందర్ పాఠశాల ప్రధానాచార్యులు ఆచార్యులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

స్వాతంత్ర్య సమరయోధుడు బస్వ మాణయ్య జయంతి వేడుకలు ఘనంగా

- నిజాం నిరంకుశ పాలన, రజాకార్లకు వ్యతిరేకంగ పోరాడిన ఉక్కు మనిషి బస్వ మాణయ్య
- ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించాలి





జోగిపేట । నవంబర్ 20 । మన ప్రజావాణి । జిల్లా ప్రతినిధిఅందోల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ శ్రీమాన్ బస్వ మాణయ్య జయంతి వేడుకలను జోగిపేట పట్టణంలోని చారిత్రాత్మక క్లాక్ టవర్ మధ్య రంగంలో జోగిపేట మున్సిపల్ పట్టణ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, బస్వ మాణయ్య కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నిర్వహించిన జయంతి సభలో వక్తలు మాట్లాడుతూ, బస్వ మాణయ్య చేసిన ప్రజాసేవలను కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యం నింపిందని, రజాకార్లను తరిమికొట్టేందుకు ప్రజలను సంఘటితం చేసిన ఉక్కు మనిషి అని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రోత్సాహం అందించడంతో పాటు అస్పృశ్యత నిర్మూలన, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాడారని గుర్తుచేశారు.జోగిపేట పట్టణ అభివృద్ధికి బస్వ మాణయ్య వేసిన పునాదులు చిరస్మరణీయమని, ఆయన సేవలు పట్టణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని, యువత ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్లు డీబీ నాగభూషణం ఎం. మల్లికార్జున్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం సార శ్రీధర్, బిర్ల శంకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డాకూరి శివశంకర్, కౌన్సిలర్ అరుణ్ కుమార్, బస్వ మాణయ్య కుటుంబ సభ్యులు బస్వ యుదిష్టర్, గాయత్రి, ఐత్రి, బస్వ సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...

- గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు వారోత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. భువనగిరి పట్టణం లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం రోజు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ ఆహ్వానం మేరకు నిర్వ హించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉ బహుమతుల ప్రధానోత్సవ కార్య క్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథా లయాలు విజ్ఞానానికి నిలయాలని , విద్యార్థులు , యువతలో పఠనాసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించు కోవడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో చదివే అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయ వారోత్సవాలు ఎంతగానో దోహదపడతా యని పేర్కొన్నారు. కార్య క్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఎమ్మెల్యే అభి నందించారు. అనంతరం విద్యార్థులకి బహు మతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి , వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల , స్థానిక కౌన్సిలర్ బెండె స్వరూప- లాల్ రాజ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు , కో అప్షన్ సభ్యులు , జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది , ఇతర అధికారులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో బుగ్గ జాతర అభివృద్ధి పనులు శరవేగం

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి





రంగారెడ్డి జిల్లా మంచాల, నవంబర్ 20 (ప్రజావాణి):
మంచాల మండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని ప్రసిద్ధ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 24న పౌర్ణమి సందర్భంగా ప్రారంభం కానున్న జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మొత్తం రూ.57 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, మరో రూ.25 లక్షలతో అతిథిగృహ నిర్మాణం, రూ.7 లక్షలతో తాగునీటి వసతుల కల్పనకు సంబంధించిన పనులు చేపట్టారు. భక్తులకు నీటి కొరత లేకుండా గురువారం రాత్రి నూతనంగా బోరు కూడా వేయించారు.జాతరకు సంబంధించిన అభివృద్ధి పనులను మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యుడు అనంగల్ల యాదయ్య, ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ప్రతిరోజూ దగ్గరుండి పరిశీలిస్తున్నారు.
ఈ సందర్భంగా వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులను కలుపుకొని జాతర ఏర్పాట్లలో అందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని తెలిపారు. 15 రోజులపాటు జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.
ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంపై

- సీపీఎం (CPM) రైతు సంఘం అధ్యక్షుడు కాసుల మహేందర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు...



రాయపోల్, నవంబర్ 20(ప్రజావాణి) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ రైతు సంఘం అధ్యక్షుడు కాసుల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడుతున్న యూరియా కొరత, కరెంట్ కోతలు, సకాలంలో వర్షాలు కురవకపోవడం, చెరువులు, కుంటలలో నీరు లేకపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. పశువుల మేత, నీరు వంటి విషయాల్లోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముఖ్యమంత్రి పర్యటనపై విమర్శించారు ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ, రాజకీయ సంక్షోభం, రాజకీయ ఎత్తుగడల పేరుతో బీ ఆర్ ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుంటూ సమయం వృథా చేశారని ఆయన విమర్శించారు.ఇంత పెద్ద బహిరంగ సభ పెట్టినా, రైతుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

బుగు లోని జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే, ఎస్పీ సమీక్ష

- భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు



రేగొండ, నవంబర్ 20 (మన ప్రజావాణి):రెండవ తిరుపతిగా పేరుగాంచిన బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుండి నాలుగు రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, శుక్రవారం బుగు లోనిగుట్టపై ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.గుట్టపైకి చేరుకున్న వారికి జాతర కమిటీ, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తుల కోసం వేస్తున్న తాత్కాలిక పందిళ్లు, దర్శన క్యూలైన్, మెట్ల మార్గం, తాగునీరు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తుపై అధికారులకు సూచనలు చేశారు.జాతరకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిసూచించారు.ఈ పరిశీలనలో అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రభాకర్, ఫారెస్ట్ అధికారులు, పోలీస్ అధికారులు, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, నిమ్మల విజేందర్, ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, మచ్చిక రాజకుమార్, కుర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం..



రాయపోల్, నవంబర్ 20(ప్రజావాణి) రాయపోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమం నిర్వహించారు ప్రతి కుటుంబానికి ఒక భరోసాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో కుటుంబానికి రూ.5 లక్షల వరకు జీవిత బీమా కల్పిస్తున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. రాయపోల్ ఇంచార్జ్ గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్ , ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో చేరి లబ్ధి పొందాలని సూచించారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి సమైక్య భవనానికి

- భూమిపూజ చేసిన సర్పంచ్ ఇరిక బాయి



కంట్లి, నవంబర్ 20, (ప్రజావాణి) కంట్లి మండల పరిధిలోని ఎట్లరేగాడి తండాలో శుక్రవారం మహిళా భవనానికి గ్రామ సర్పంచ్ ఇరిక బాయి,ఉప సర్పంచ్ ఇందిరా బాయి కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళా సంఘాల సమావేశాలు, ఐక్యత,పరస్పర సహకారం,మహిళల అభివృద్ధికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ఉంటూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బలరాం, మహిళా సంఘాల లీడర్ ప్రియాంక సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసేడు గ్రామంలోఇందిరమ్మ బీమా పథకం పత్రాలు పంపిణీ

- ప్రజా సంక్షేమమే లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు
- గ్రామ సర్పంచ్ సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల కుమార్



జమ్మికుంట నవంబర్ 20 (ప్రజావాణి)కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనిఅర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల కుమార్ చేతుల మీదుగాఇందిరమ్మ బీమా పథకం పత్రాలునూతన రేషన్ కార్డులు చేయూత ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ కాపీలను పంపిణీచేయడంజరిగిందిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగాఉందిప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలను అందించడం వారి సమస్యలకు పరిష్కారం చూపించడం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే మా ప్రధాన ధ్యేయంప్రజా సేవే మా బాధ్యత గ్రామ అభివృద్ధే మా లక్ష్యం ఈ కార్యక్రమంలో సిరిసేడు పాలకవర్గం కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హనుమండ్ల రాజిరెడ్డి...



రాయపోల్, నవంబర్ 20(ప్రజావాణి)సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా రాజిరెడ్డి కేసీఆర్‌తో కొద్దిసేపు ముచ్చటించారు. పార్టీ బలోపేతం, యువజన విభాగం కార్యక్రమాలు, రాయపోల్ ప్రాంతంలో పార్టీ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. కేసీఆర్ ఆయనను ఆశీర్వదించి, పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు.

పేదల సొంతింటి కల సాకారం.. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ!

- మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాల అందజేత





కూసుమంచి నవంబర్ 20 (మన ప్రజావాణి) ప్రతినిధి: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కూసుమంచి మండలంలో రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మంజూరైన ఇళ్ల పట్టాలను అందుకోవడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆశ నెరవేరుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జశ్వంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, రామసహాయం వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపహాడ్ పాఠశాలలో ఘనంగా 'స్వయం పరిపాలన దినోత్సవం'



పరిగి/కుల్కచర్ల:నవంబర్ 20, ప్రజావాణి: దినోత్సవాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ ప్రాథమిక పాఠశాలలో 'స్వయం పరిపాలన దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ తోటి విద్యార్థులకు ఉత్సాహంగా పాఠాలు బోధించారు. పాఠశాల నిర్వహణ బాధ్యతలను విద్యార్థులే స్వయంగా చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుజా నాయక్, ఉపాధ్యాయ బృందం శ్రీశైలం, వెంకటయ్య, వెంకటేష్, సతీష్, ప్రీ-ప్రైమరీ టీచర్ మమత, ఇతర సిబ్బంది రామలక్ష్మి, అనిత, అటెండర్ వెంకటయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

- "భూక్యా.సేవలాల్ నాయక్ " కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి.
- అంజనాపురం గ్రామపంచాయతీకి దక్కిన ప్రాతినిధ్యం



బూర్గంపాడు,(ప్రజావాణి) న్యూస్ నవంబర్,21. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా.సేవలాల్ నాయక్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించింది. ఈ నియామకంతో అంజనాపురం గ్రామపంచాయతీకి రాజకీయంగా గుర్తింపు లభించినట్లయింది.సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు కృషి చేస్తున్న భూక్యా.సేవలాల్ నాయక్ కు ఈ పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

సర్ 2026 కార్యక్రమం గడువు పొడిగింపుపై సమావేశం



మల్కాజిగిరి ప్రతినిధి (ప్రజావాణి నవంబర్ 20) మల్కాజిగిరి జోనల్ కమిషనర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) 2026 కార్యక్రమం గడువు పొడిగింపుకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పొడిగించిన షెడ్యూల్ గురించి మరియు పెండింగ్‌లో ఉన్న SIR సంబంధిత పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకత గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ప్రజల్లో అవగాహన కల్పించడం, ఓటర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు SIR ప్రక్రియ సజావుగా, విజయవంతంగా పూర్తయ్యేలా దోహదపడటం మరియు బ్లాక్, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. అలాగే, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.

చిన్నారి నృత్య ప్రతిభకు ప్రభుత్వ విప్ ప్రోత్సాహం...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్య క్రమంలో భువనగిరి పట్టణానికి చెందిన ఓ చిన్నారి ప్రదర్శించిన నృత్యం అందరినీ ఆకట్టు కుంది. చిన్నారి అద్భుత మైన నృత్య ప్రతిభను చూసి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారి ప్రతిభను అభి నందిస్తూ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి , ప్రోత్సాహకం గా రూ. 5,000 నగదు బహుమతిని అంద జేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూగ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని , ప్రతి ఒక్కరిలో పఠనాసక్తిని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు సమాజం పట్ల అవగాహన , మంచి ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవచ్చని తెలిపారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని , చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్స హించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చదువుతో పాటు కళలు , సాంస్కృతిక కార్య క్రమాలు , క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే అద్భుత మైన నృత్య ప్రతిభను కనబరిచిన ఈ చిన్నారిని అభినందిస్తూ, భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ప్రతిభావంతులైన చిన్నా రులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవి శ్వాసం పెరుగుతుందని, తమ లక్ష్యాలను సాధించేందుకు మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు , ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు , విద్యార్థులు , ఉపాధ్యాయులు , పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు నూతన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసినప ప్రణవ్

- ఇందిరమ్మ ఇళ్లు ఆత్మగౌరవానికి ప్రతీకవొడితల ప్రణవ్
- ఇళ్లల్లకు వెళ్ళే సమయంలో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేవు





జమ్మికుంట నవంబర్ 20 (ప్రజావాణి)జమ్మికుంటఇల్లందకుంట మండల పరిధిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరైన హుజురాబాద్ ఇంచార్జి వొడితల ప్రణవ్ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఇళ్లు కట్టుకోవాలనే వారి కలను నెరవేరుస్తున్నామని,ఇళ్లు ఆత్మగౌరవానికి ప్రతీక అని అలాంటి ఇంటికలను ఇందిరమ్మ ఇంటి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధి,ఇల్లందకుంట మండల కేంద్రం,లక్ష్మాజిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు,నూతన ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసే కార్యక్రమాలకు ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఎన్నేళ్ల నుంచో సొంతిల్లు కట్టుకోవాలని కోరిక ఉండేదని ఆ కోరిక కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రణవ్ నెరవేర్చారని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,సర్పంచులు, జమ్మికుంట పట్టణనాయకులు,ఇల్లందకుంట మండలనాయకులు,మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సామాజిక వాస్తవాలకు అక్షర రూపం.. 'జిట్టపులి' కథా సంకలనం!

- తెలంగాణ మాండలికంలో అట్టడుగు వర్గాల బతుకు చిత్రాలు.. సామాజిక స్పృహతో మ్యాకం రవికుమార్ రచనలు



కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజావాణి):తెలంగాణ గ్రామీణ జీవనశైలి, అట్టడుగు వర్గాల ఆవేదనలు, రైతుల కష్టాలు, కార్మికుల కన్నీళ్లు, గిరిజనుల బతుకు పోరాటాలను ప్రతిబింబించే విలువైన కథా సంపుటిగా జమ్మికుంటకు చెందిన మ్యాకం రవికుమార్ రచించిన 'జిట్టపులి' కథా సంకలనం నిలుస్తోందని హైకోర్టు అడ్వకేట్, జర్నలిజం విద్యార్థి కొండూరి కోటి బాబు పేర్కొన్నారు.
తెలంగాణ మాండలికానికి సహజమైన పదజాలాన్ని జోడిస్తూ సామాన్యుల జీవితాల్లోని వాస్తవాలను రచయిత హృద్యంగా అక్షరీకరించారని కొనియాడారు. సోషల్ వర్క్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన రవికుమార్‌కు క్షేత్రస్థాయి సామాజిక పరిస్థితులపై ఉన్న అవగాహన ఈ కథల్లో స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు.ఈ కథా సంకలనంలోని 'యాప చెట్టు', 'గొల్ల మల్లన్న', 'జిట్టపులి', 'సుక్కబ్రై' వంటి కథలు ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని, భూకబ్జాలు, క్వారీల కారణంగా గ్రామీణ జీవనం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని కళ్లకు కడతాయని వివరించారు. అడవుల విధ్వంసంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి రావడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి అంశాలను రచయిత సామాజిక కోణంలో విశ్లేషించారని పేర్కొన్నారు.
'బలిదానం', 'ఎదురుచూపులు', 'కంటెగోడ', 'ఎండిగిద్దెలు' కథల్లో నిరుద్యోగం, పట్టణ వలసలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బంధాల్లో వస్తున్న మార్పులను వాస్తవికంగా చిత్రించారని అన్నారు. 'జంగుబాయి' కథ గిరిజనుల జీవితాల్లోని దోపిడీ, అణచివేత, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆవిష్కరిస్తే, 'బుడ్డ శెనగ' కథ రైతుల అప్పుల బాధలను ప్రతిబింబిస్తుందని వివరించారు.
సంకలనంలోని చివరి కథ 'అర్ధరాత్రి ఫోన్ కాల్' ద్వారా రసాయన పరిశ్రమల్లో యాజమాన్యాల నిర్లక్ష్యం, కార్మికుల భద్రత పట్ల అలసత్వం, అధికారుల అవినీతిని రచయిత ప్రశ్నించారని తెలిపారు.కార్మికుల ప్రాణాలకు విలువ లేకుండా పోతున్న పరిస్థితులను ఈ కథ హృదయవిదారకంగా ఆవిష్కరిస్తుందని పేర్కొన్నారు.మొత్తంగా 'జిట్టపులి' కేవలం కథల సంకలనం మాత్రమే కాదని, సమకాలీన సమాజంలోని అసమానతలు, అణచివేతలు, జీవన సంఘర్షణలను ప్రతిబింబించే సామాజిక అద్దమని కొండూరి కోటి బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మాండలిక భాష, సహజమైన కథనశైలి, సామాజిక స్పృహ ఈ పుస్తకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, సాహిత్యాభిమానులు, సామాజిక కార్యకర్తలు తప్పక చదవాల్సిన రచనగా అభివర్ణించారు.
-- కొండూరి కోటి బాబు
హైకోర్టు అడ్వకేట్, జర్నలిజం విద్యార్థి సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్

2 వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమాతో ఆర్థిక భరోసా -
- మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి





జోగిపేట। నవంబర్ 20। మన ప్రజావాణి। జిల్లా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆందోల్--జోగిపేట మున్సిపాలిటీ రెండో వార్డులో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), వార్డు కౌన్సిలర్ కోషికే రాజశేఖర్ పాల్గొని లబ్ధిదారులకు రూ.5 లక్షల జీవిత బీమా ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా రూ.5 లక్షల బీమా సాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులైన రేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగిన కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు.
రెండో వార్డులో అర్హులైన లబ్ధిదారులకు బీమా ధ్రువీకరణ పత్రాలు అందజేయడం సంతోషకరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్. సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు పట్లోళ్ల శ్రీనివాస్, మర్రి అరుణకుమారి, తోట్ల రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు పిట్ల భాగ్యలక్ష్మి, లక్ష్మణ్, డేవిడ్, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ గౌడ్, అల్లే శ్రీకాంత్, దుర్గేష్, పిట్ల లక్ష్మణ్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పడిగే సత్యం, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో సహస్ర నామావళి సహిత కోటి పుష్పార్చన...

- మేళ తాళాలు వేద మంత్రోచ్ఛారణల నడుమ ఊరేగింపు సేవ.
- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు ఎబీర్ల ఐలయ్య.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 20

తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంలో నిర్వ హిస్తున్న కార్తీక వైభ వోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు ఉదయం శ్రీ స్వామివారి సహస్ర. నామావళి సహిత కోటి పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముందుగా దేవస్థాన అర్చకులు , వేద పండితులు శాస్త్రోక్తంగా అంతరాలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు , ఆరాధనలు నిర్వహించారు.అనంతరం కోటి పుష్పార్చన కోసం భక్తిశ్రద్ధలతో సేకరించిన వివిధ రకాల పుష్పాలను ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి స్వామి వారికి పూజలు నిర్వ హించారు. తదుపరి శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలు , వేద మంత్రోచ్ఛా రణల నడుమ శోభాయ మానంగా ఊరేగింపు సేవ నిర్వహించారు. ఈ ఊరేగింపు ఆలయ మాడ వీధుల మీదుగా





కొనసాగి, అక్కడ ఏర్పాటు చేసిన కోటి పుష్పార్చన మండప ప్రాంగణానికి చేరుకుంది.అనంతరం సహస్ర నామావళి పారాయణంతో కోటి పుష్పార్చన పూజా కార్యక్రమాలు ప్రారంభమ య్యాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో వేద పండితులు , వేద పాఠ శాల విద్యార్థులు , దేవ స్థానం సంస్కృత విద్యా పీఠం విద్యార్థులు , మహి ళలు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి సమర్పించేందుకు తీసుకువచ్చిన పుష్పా లను భక్తిశ్రద్ధలతో అంద జేసి పుష్పార్చనలో భాగ స్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, దేవస్థాన కార్య నిర్వహణాధికారి జె. భవానీ శంకర్ , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివారి ఊరేగింపు సేవలో భాగ స్వాములయ్యారు.కార్య క్రమం భద్రతా పరముగా దిగ్విజయ నిర్వహణ గాను స్థానిక డిఎస్పి శ్రీనివాస్ నాయుడు భాస్కర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు గావింప బడి భక్తులకు విచ్చేయు అతిధులకు ఎటువంటి అసౌకర్యములు కలగ కుండా ఏర్పాట్లు కావించ బడినవి. కార్తీక మాస పవిత్రతను చాటుతూ , భక్తి పరిమళాలను వెదజల్లేలా నిర్వహిస్తున్న కోటి పుష్పార్చన కార్య క్రమంతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

క్వాంటం టెక్నాలజీపై గీతంలో ఆరు రోజుల శిక్షణ

పటాన్చెరువు, నవంబర్ 20 (ప్రజావాణి):అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీ రంగంలో అధ్యాపకుల పరిజ్ఞానాన్ని, పరిశోధనా సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆరు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం, జాతీయ క్వాంటం మిషన్ సహకారం అందిస్తున్నాయి.గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ విభాగాలు, క్వాంటం సెంటర్ సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో క్వాంటం కంప్యూటింగ్, అల్గారిథమ్స్, క్వాంటం ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, క్రిప్టోగ్రఫీ, ఎర్రర్ కరెక్షన్‌తో పాటు క్విస్కిట్ సాఫ్ట్‌వేర్ వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు.ప్రముఖ శాస్త్రవేత్తలు, నిపుణుల ఉపన్యాసాలు, ముఖాముఖి చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు, ప్రయోగాత్మక శిక్షణ తరగతుల ద్వారా పాల్గొనేవారికి సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని అందించనున్నారు. అంతర్‌శాఖ పరిశోధనలను ప్రోత్సహించడం, విద్యాసంస్థల మధ్య పరిశోధనా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీటీఎస్-టీఐఎఫ్ఆర్ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ జైకుమార్ రాధాకృష్ణన్, ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ వెంకట వివేక్ కుమార్ కొప్పుల, కెనడాలోని వాటర్లూ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అశ్విన్ నాయక్, హైదరాబాద్ బిట్స్ పిలానీ ప్రొఫెసర్ తులసి మోహన్ మొల్లి, డాక్టర్ టి.ఎస్.ఎల్. రాధిక, విప్రోకు చెందిన కె.ఎస్.వి. అనురాగ్ తదితరులు నిపుణులుగా పాల్గొని ప్రసంగించనున్నారు.పూర్తి వివరాల కోసం సమన్వయకర్త డాక్టర్ ఎల్. శ్రీనివాస చక్రవర్తిని 98666 56855 నంబర్‌లో లేదా quantumcenter@gitam.edu ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

జాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్

మద్దూరు నవంబర్20, ప్రజా వాణి.దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ మాజీ ప్రదాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం గ్రామంలో స్థానిక సర్పంచ్ కమలాకర్ యాదవ్ అధ్యక్షతన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించి, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు



చేస్తున్న ఇలాంటి పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని, ఎవరూ ఆందోళన చెందకుండా సంబంధిత అధికారులకు సహకరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్,సర్పంచుల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ రాష్ట్ర ప్రబుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి గ్రామపంచాయతీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫహీం, ఎంపీఓ మోహన్ ,ఉప సర్పంచ్ పరుశరాంగౌడ్ ,వార్డ్ సబ్యులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,జూనియర్ అసిస్టెంట్,ఆపరేటర్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం తనిఖీ

మల్కాజిగిరి ప్రతినిధి (ప్రజావాణి నవంబర్ 20)



మల్కాజిగిరి జోనల్ కమిషనర్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, కొనసాగుతున్న కార్యక్రమాల పురోగతిని శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, దరఖాస్తులు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని మరియు ఈ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే, ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అప్పగించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.

ముర్కుంజాల్‌లో పింఛన్ల పంపిణీ.. ఇందిరమ్మ బీమాపై అవగాహన

- సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్

కంగ్టి, నవంబరు 20 (ప్రజావాణి): కంగ్టి మండలంలోని ముర్కుంజాల్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు.

నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ

నవంబరు 19 నుంచి డిసెంబరు 18 వరకు నెల రోజుల పాటు ఇందిరమ్మ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ కొనసాగుతుందని సర్పంచ్ తెలిపారు. సర్వే ద్వారా అర్హుల వివరాలను నమోదు చేస్తారని, లబ్ధిదారులు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని, బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

గ్రామానికి చెందిన 12 మందికి చేయూత పింఛన్లు





మంజూరయ్యాయి. పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవ్యత, గ్రామ పెద్దలు కలిసి మంజూరు పత్రాలను అందజేశారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందడం సంతోషకరమని పేర్కొంటూ,ఇందుకు సహకరించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు,మండల ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లక్ష్మీ పెంటన్న, మాజీ మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రామవ్వ మాణిక్,సాయి గౌడ్, వైజీనాథ్ రావు పాటిల్, సాయి గొండ, భాస్కర్ రెడ్డి, మల్ రెడ్డి,డీలర్ మల్లోండ,ముదిరాజ్ గంగాధర్, లాలయ్య,కురుమ భూదరి జ్ఞానేశ్వర్, గైని మల్లయ్య కురుమ జ్ఞానేశ్వర్, అంగన్వాడీ మేడం లలిత, అంగన్వాడి సిబ్బంది,గ్రామ పెద్దలు, పింఛన్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాచారంలో AMEYA ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మల్కాజిగిరి ప్రతినిధి (ప్రజావాణి నవంబర్ 20) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం, హెచ్ఎంటీ నగర్, బాపూజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన AMEYA ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఫిజియోథెరపీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వెన్ననొప్పి, నరాల సంబంధిత సమస్యలు, ప్రమాదాల అనంతరం పునరావాస చికిత్స అవసరమైన వారికి ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచుతూ, సేవాభావంతో ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బొంగోని సరిత బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ BRS పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ఎంఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఘట్‌కేసర్, నవంబర్ 20: మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలనే సంకల్పంతో ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం వార్డు వెంకటాపురం గ్రామంలో నవంబర్ 20న ఎంఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.



ఈ సందర్భంగా పలువురు యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని సామాజిక బాధ్యతగా రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మూల రవి, మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్, కందుల నవీన్, నీరుడి లింగం, కిషోర్, బాలకృష్ణ, చిందం రాములు, తరుణ్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.రక్తదానం చేసిన వారిని నిర్వాహకులు అభినందించారు.

జమ్మికుంటలో వొకేషనల్ కళాశాలలో జిల్లా 19వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

- ఎస్ఎఫ్ఐకరీంనగర్ జిల్లా 19వ మహాసభలను జయప్రదం చేయండి
- డిసెంబర్ 2, 3 తేదీల్లో జమ్మికుంట మండల కేంద్రంలో మహాసభలు
- జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

జమ్మికుంట నవంబర్ 20 (ప్రజావాణి) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 2, 3 తేదీల్లో జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించనున్న కరీంనగర్ జిల్లా 19వ మహాసభల కరపత్రాన్ని జమ్మికుంట వొకేషనల్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. తొలిసారిగా జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించనున్న ఈ మహాసభలను విద్యార్థులు యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ ఐజిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ పిలుపునిచ్చారుఈ సందర్భంగా గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూవిద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐకి ఉందని అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణకు



జమ్మికుంట వేదికకాబోతుందనితెలిపారుప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగం తీవ్రసంక్షోభంలోకొట్టుమిట్టాడుతోందని రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పేరుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారుమరోవైపు కొత్త చట్టాలు విధానాల పేరుతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంటోందని పేర్కొన్నారుఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా 19వ మహాసభల్లో విద్యారంగ సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు, యువత, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధిక్, అనిల్ నాయకులు మహేష్, అక్షయ్ అలీ, మహేందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

పెన్షన్ పత్రాలను అందచేసిన కాంగ్రెస్ నాయకులు పిట్టల శ్రీనివాస్



మల్కాజిగిరి ప్రతినిధి (ప్రజావాణి నవంబర్ 20) మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు సహకారంతో మంజూరు అయినా వికలాంగులు ఒంటరి మహిళ వీడో పింఛను మంజూరు పత్రాలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్ శ్రీకాంత్ ముదిరాజ్ షకీల్ అహ్మద్ లు లబ్ధిదారులు కు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టి వాటిని సక్రమంగా అమలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, పిట్టల నాగరాజు , మహిళలు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణ





ప్రజావాణి,నెల్లికుదురు:కుటుంబంలో మరణం సంపాదిస్తే ఆ కుటుంబాలు చటికెల పడిపోకుండా ఉండేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మేచరాజపల్లి, నెల్లికుదురు,ఆలేరు గ్రామాలలో శుక్రవారం ప్రారంభించారు.సంబంధిత అధికారులు అర్హులైన కుటుంబాల నుంచి దరఖాస్తులు తీసుకొని నమోదు చేసుకున్నారు. ఆయా గ్రామాలలో సర్పంచులు తూర్పాటి శంకరయ్య, పులి వెంకన్న, నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ లు తాళ్లపల్లి వెంకన్న గౌడ్, గన్న హరీష్,పంచాయతీ కార్యదర్శులు యాకూబ్ రెడ్డి,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల వ్యాప్తంగా: ఎంపీడీవో

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను నేటి(శనివారం) నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో సంబంధిత అధికారులు ప్రజల నుంచి స్వీకరిస్తారని ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు.ప్రయోగాత్మకంగా శుక్రవారం మూడు గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించగా ఆయా గ్రామాలలో ప్రజలు ఉత్సాహంగా ఇందిరమ్మ కుటుంబ భీమా పథకానికి దరఖాస్తులు చేసుకున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ఇథనాల్ కంపెనీ ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-BLR



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం నవంబర్ 20ఈరోజు దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ఇథనాల్ కంపెనీ నిర్వహిస్తున్న ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-BLR అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు..అదే విధంగా MLA మాట్లాడుతూ ఘత చాలా సంవత్సరాలుగా దామరచర్ల మండలం లో ఎన్నో ఫ్యాక్టరీ లు పడ్డాయి ... కానీ స్థానిక ప్రజలకు న్యాయం చేకూరేలా ఇప్పుడు ఉన్న మాట తరువాత ఉండకుండా వ్యవహరించే తీరు జరిగితే నేను ఊరుకోను... అప్పటి లెక్క వేరు ఇప్పటి లెక్క వేరు అని హెచ్చరికలు జారీ చేశారు... ఉదాహరణకు యాదాద్రి పవర్ ప్లాంట్ కి నిరుపేద రైతులు భూములు ఇచ్చి ఇప్పటికి చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు అప్పటి పాలకులు నెరవేర్చని హామీలు ఇచ్చి కమీషన్ లు దండుకొని రైతులకు అన్యాయం చేశారు ..ఉద్యోగాల పేరిట , భూములను వాడుకొని డబ్బులు ఇవ్వకుండా,ఇలా ఎన్నో నష్టం వాటిల్లే పని చేశారు. అందుకే మీకు హెచ్చరిస్తున్న నా హయాంలో అటువంటివి జరగకూడదు నేను అటువంటి వాటిని ఆపేక్షించే వ్యక్తిని కాదు అని అన్నారు... జూ= నిధులు నేరుగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకొని చుట్టూ ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయాలి ... ప్రజలు లీడర్ల మీద ఆధారపడకుండా ఉండేలా కంపెనీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి... గత ప్రభుత్వంలో లియాదాద్రి ప్లాంట్ లో ప్రజల సొమ్ముని లీడర్లు కాజేసే వాతావరణం అప్పుడు జరిగింది ఇప్పుడు పారదర్శకంగా భూములు కొనుగోలు గానీ , యువత కు ఉద్యోగాలు గానీ , ఊర్ల అభివృద్ధి కానీ జరగాలి నన్ను నమ్ముకున్న ప్రజల కోసం నేను ప్రతిపక్షాలను కూడా కలుపుకొని పోయి అభివృద్ధి చెయ్యడానికి సిద్ధం అని అన్నారు

నిజామాబాద్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి- జిల్లా ఇన్‌చార్జి, మంత్రి సీతక్క

- త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జిల్లా సమస్యలను నివేదిస్తాం.
- నూతన పెన్షన్ల మంజూరు పత్రాలు పంపిణీ





ఆర్మూర్ టౌన్ నవంబర్ 20(మన సమగ్ర ప్రజావాణి): వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయూత పథకం కింద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంత్రి సీతక్క లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నిజామాబాద్ జిల్లా ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గత మూడు సంవత్సరాల నుండి రోడ్ల నిర్మాణాలు తదితర వాటికి నిధులు కేటాయిస్తున్నామని, అయితే ఇంకనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాల్సి ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లాకుచెందినప్రజాప్రతినిధులతో కలిగి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతామని, ఈ ప్రాంత పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా నివేదిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనేక ఇబ్బందులుఎదురవుతున్నప్పటికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే చేయూత పథకం కింద వివిధ వర్గాల వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇదే తరహాలో బీడీ కార్మికులకు సంబంధించి కూడా వారిని అన్ని విధాలుగా ఆదుకునేలా త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలకు ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. మహిళలు సంఘాలలో సభ్యులుగా చేరి ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలుఅందజేయడంతో పాటు వ్యాపార లావాదేవీల నిర్వహణకు ఊతమందిస్తోందని గుర్తు చేశారు. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లను వెచ్చిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అన్నారు. గత పాలకులు అనాలోచిత విధానాలతో ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ఎక్కడ కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో కృషి చేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలుస్తామని, డిచ్ పల్లిలో అన్ని వసతులతో కూడినఅంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి, నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ అమలు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి 3150 మందికి నూతనంగా చేయూత పెన్షన్ లు జారీ కాగా, మంత్రి సీతక్క పలువురికి లాంచనంగా మంజూరీ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు

- హసన్‌పర్తిలో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షలు.. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన





హసన్‌పర్తి, నవంబర్ 20, మన ప్రజావాణి:ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు లయన్ గోపరాజు యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లయన్ గోపరాజు యాదగిరి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మధుమేహం అనేకమందిని ప్రభావితం చేస్తున్న వ్యాధిగా మారిందని అన్నారు. మధుమేహాన్ని ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన వైద్య చికిత్స, క్రమబద్ధమైన ఆహార నియమాలు, నిత్య వ్యాయామం ద్వారా వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, ఉచిత వైద్య సేవలు అందించడం, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజ అభ్యున్నతికి కృషి చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ పాపిశెట్టి శ్రీధర్, తోట సంపత్, కృపాకర్, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్ట్



ఘట్‌కేసర్, నవంబర్ 20: ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన ఐశ్వర్య (22) ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటనలో నిందితుడు జామ కిరణ్ కుమార్‌ను ఘట్‌కేసర్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐశ్వర్యకు నిందితుడు జామ కిరణ్ కుమార్‌తో ఉన్న ప్రేమ సంబంధం, వివాహం చేసుకునే విషయమై నెలకొన్న వివాదంపై విచారణ జరిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో ఆధారాలు సేకరించి, వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి చట్టప్రకారం తదుపరి చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఇంటి పైనుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు..

- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన!
- ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలి





పాల్వంచ, (ప్రజావాణి) న్యూస్ నవంబర్, 21 :
పాల్వంచ మండలంలోని 41వ డివిజన్ బాపూజీనగర్‌లో డాల్బంజన్. రైచేల్ ఇంటిపై నుంచి వెళు న్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇంటి పైభాగానికి సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో ఇంటి యజమాని డాల్బంజన్ రైచేల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.విద్యుత్ తీగలు ఇంటిపై నుంచి ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో కుటుంబ సభ్యులు తిరుగుతున్న సమయంలో విద్యుత్ తీగల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ఇటువంటి సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ఇంటిపై నుంచి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సురక్షితంగా తొలగించడం లేదా అవసరమైన విధంగా మార్పులు చేయడం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకముందే ముందస్తు చర్యలు తీసుకోవడం విద్యుత్ శాఖ అధికారుల బాధ్యత. ఇప్పటికైనా అధికారులు స్పందించి డాల్బంజన్ రైచేల్ కుటుంబానికి భద్రత కల్పించాలని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్యను వెంటనే పరిష్కరించాలని కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మరియు -- ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలిపాక సాయికిరణ్





జవహర్ నగర్,నవంబర్ 20 (ప్రజావాణి ప్రతినిధి)మేడ్చల్ -- మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్, ఆధ్వర్యంలో జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దొంతగాని శాంతి కోటేష్, అధ్యక్షతన, జవహర్‌నగర్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ కొలిపాక సాయికిరణ్, ప్రత్యేక చొరవతో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కినేని మను చౌదరి, ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని అర్హులైన ఎస్సీ (మాదిగ) లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల మంజూరు విషయంపై జిల్లా కలెక్టర్ గారితో ప్రత్యేకంగా చర్చించడం జరిగింది.ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత, పేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఎంతో దోహదపడతాయని కొలిపాక సాయికిరణ్ గారు కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దీనిపై జిల్లా కలెక్టర్,సానుకూలంగా స్పందిస్తూ, ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు సంబంధించిన అర్హతలు, విధివిధానాలు మరియు దరఖాస్తు ప్రక్రియ గురించి వివరించడం జరిగింది.

ఎస్సీ వర్గాల అభ్యున్నతి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలిపాక సాయికిరణ్ గారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు అభినందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.

జవహర్ నగర్‌మాజీ అధ్యక్షులు సత్యం వంశరాజ్, జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శి డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్,మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, రాజు యాదవ్,తదితరులు ఉన్నారు.

దళితుల సంక్షేమమే లక్ష్యం -- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలే అండగా నిలవాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆశయం.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా వార్డుల్లో నూతన నియామకాలు

- పార్టీని పటిష్టం చేసేందుకు ముడంచేల వ్యూహంతో ముందుకు వెళ్తున్నాం
- పార్టీకి కార్యకర్తలే వెయ్యి ఏనుగుల బలం : పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్
- నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్



జహీరాబాద్, నవంబర్ 20 (ప్రజావాణి): కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ముడంచేలా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, పార్టీకి కార్యకర్తలే వెయ్యి ఏనుగుల బలమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ పార్టీని బలోపేతం చేసే దిశగా వార్డుల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకాన్ని పట్టణ అధ్యక్షులు చేతుల మీదుగా అందజేశారు. హోతి కే 7 వ వార్డు నూతన అధ్యక్షుడిగా మొహమ్మద్ షకీల్, ఉపాధ్యక్షుడిగా బోల్గరి శేఖర్ నియమితులైయ్యారు. వారి నియామక పత్రాన్ని పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ వారికీ అందజేశారు. నూతనంగా వార్డు అధ్యక్షులుగా నియమితులను మొహమ్మద్ షకీల్ మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి వార్డు అధ్యక్షులుగా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు అని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని, కిందిస్థాయి నుంచి కష్టపడి వచ్చిన వారికి పార్టీ అధిష్టానం అందాలం ఎక్కిస్తుందని, పార్టీ కోసం కష్టపడే వారిని పార్టీ నిరంతరం గుర్తిస్తుందని రాబోయే రోజుల్లో వారికి మరిన్ని పదవులు కట్టబెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 7 వ వార్డు కౌన్సిలర్ వకీల్ చవాన్, మొహమ్మద్ షకీల్, బోల్గరి శేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకత్వం.. అభివృద్ధికి కొత్త బాట!

- ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు!
- రేషన్ సరుకుల నుంచి ఆర్టీసీ బస్సు వరకు.. విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు
- ఎమ్మెల్యే సహకారంతో కోట్లాది రూపాయల నిధులు.. ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యువ సర్పంచ్ దుర్గావార్ గణేష్

నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, తనూర్ నవంబర్ 20:-రాజకీయాల్లో యువత ప్రవేశిస్తే అభివృద్ధికి కొత్త ఆలోచనలు, ప్రజాసేవకు కొత్త మార్గాలు ఏర్పడతాయని నిరూపిస్తున్నారు నిర్మల్ జిల్లా తనూర్ మండలం భామిని గ్రామ సర్పంచ్ దుర్గావార్ గణేష్. 2025 సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యంత తక్కువ వయసులో సర్పంచ్‌గా విజయం సాధించిన ఆయన, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గ్రామాభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తూ తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

40 ఏళ్ల సమస్యకు పరిష్కారం.. గ్రామంలోనే రేషన్ పంపిణీ!

భామిని గ్రామంలో సుమారు 300 కుటుంబాలు గత 40 ఏళ్లుగా రేషన్ సరుకుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చాయి. గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలోని మహాలింగి గ్రామంలోని రేషన్ దుకాణానికి వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, నిరుపేదలు అనేక అవస్థలు పడేవారు. ఈ సమస్యను ఎన్నికల సమయంలో గుర్తించిన గణేష్, గ్రామంలోనే రేషన్ సరుకుల పంపిణీకి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆ హామీని నిలబెట్టుకొని గ్రామంలోనే రేషన్ డీలర్ ద్వారా సరుకుల పంపిణీకి ఏర్పాట్లు చేయించారు. దీంతో సుమారు 300 కుటుంబాలకు దశాబ్దాల సమస్య నుంచి ఉపశమనం లభించింది.

గ్రామానికి ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులకు ఊరట!

గ్రామ ప్రజల రవాణా సమస్యలను గుర్తించిన సర్పంచ్ గణేష్, స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో భామిని గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేశారు. గతంలో మూడు కిలోమీటర్ల దూరంలోని మహాలింగి గ్రామానికి వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఉండగా, ప్రస్తుతం భామిని గ్రామ ప్రజలకు అందుబాటులోకి బస్సు సౌకర్యం తీసుకురావడంలో కీలకంగా వ్యవహరించారు.

విద్యుత్ సమస్యకు చెక్.. రూ.2.87 కోట్లతో 33 కేవీ సబ్‌స్టేషన్!

గ్రామంలోని రైతులు వ్యవసాయ బోరుబావులపై ఆధారపడి పంటలు సాగు చేస్తుండటంతో విద్యుత్ వినియోగం అధికమై సరైన విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో భామిని గ్రామానికి రూ.2 కోట్ల 87 లక్షల వ్యయంతో 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడంలో కృషి చేశారు. అదేవిధంగా గ్రామంలో ఒక విద్యుత్ డీటీఆర్ ఏర్పాటు చేయించడంతో పాటు మరో 37 కొత్త విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట..

గ్రామాభివృద్ధిలో భాగంగా మహిళా సంఘాలకు ఉపయోగపడేలా రూ.10 లక్షలతో వీవో బిల్డింగ్, మరో రూ.10 లక్షలతో వీవో షెడ్ మంజూరు చేయించారు. రైతుల అవసరాల కోసం రూ.30 లక్షలతో గోదాం నిర్మాణానికి నిధులు సాధించారు. గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

పేదల సొంతింటి కలకు చేయూత.. 42 ఇందిరమ్మ ఇళ్లు!

గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా సర్పంచ్ ప్రత్యేక చొరవ చూపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో 30 ఇళ్లు, రెండో విడతలో మరో 12 ఇళ్లు మంజూరు చేయించడంలో కృషి చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లకు సంబంధించి 14 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందేలా చర్యలు తీసుకున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యేలా కృషి చేశారు.

సొంత ఖర్చుతో బోరుబావి.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు!

గ్రామ ప్రజల తాగునీటి సమస్యను గుర్తించిన సర్పంచ్ గణేష్ తన సొంత ఖర్చులతో బోరుబావి తవ్వించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. మరోవైపు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి విద్యార్థుల సంఖ్యను 36కు పెంచడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. గ్రామంలో విద్య, తాగునీరు, విద్యుత్, రవాణా వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు.

కుటుంబ పాలనకు స్వస్తి.. ప్రజల పాలనకు ప్రాధాన్యత!

గ్రామంలో గతంలో కొనసాగిన కుటుంబ ఆధిపత్య రాజకీయాలకు స్వస్తి పలుకుతూ, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించడమే తన లక్ష్యమని సర్పంచ్ దుర్గావార్ గణేష్ చెబుతున్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగితే గ్రామాల రూపురేఖలు మార్చవచ్చని తన పనితీరుతో చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సహకారంతో మరిన్ని ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి భామిని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువత రాజకీయాల్లోకి రావాలి.. ప్రజాసేవను లక్ష్యంగా చేసుకోవాలి అనే సందేశంతో భామిని గ్రామంలో యువ సర్పంచ్ దుర్గావార్ గణేష్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల మధ్య ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయడమే తన ప్రాధాన్యతగా ఆయన ముందుకు సాగుతున్నారు.

రాష్ట్రస్థాయి మరియు ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులులిలి



మధిర.: మన సమగ్ర ప్రజావాని నవంబర్ 20 ఈరోజు కొత్తగూడెం జిల్లా ప్రకాశం స్టేడియంలో ఖమ్మం మరియు కొత్తగూడెం జిల్లాల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) నిర్వహించిన అండర్-14 కబడ్డీ క్రీడాకారుల ఎంపికలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి రెడ్డి భువన్ తక్షక్ (తండ్రి: రెడ్డి మాధవరావు) పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు ఈ విద్యార్థి ఈనెల 22. 23. 24. తేదీలలో మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు.అదేవిధంగా, ఈరోజు స్థానిక మామునూరులో నిర్వహించిన అండర్-17 బాలికల కబడ్డీ పోటీల్లో మధిర జట్టు తరఫున పాల్గొన్న శ్రీనిధి విద్యార్థినులు బట్టు చైత్ర, ఉదయశ్రీ మరియు అమ్ములు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి రెండు జిల్లాల స్థాయికి ఎంపికయ్యారు. ఒకే రోజు ముగ్గురు విద్యార్థులు కబడ్డీ క్రీడల్లో తమ ప్రతిభను చాటుతూ ఉన్నత స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి. అంజన్ బాబు, డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, పీడీ ప్రవీణ్ కుమార్, పీఈటీ శివ, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.. క్రీడల్లో శ్రీనిధి విజయ పరంపర కొనసాగుతోంది!

రిటైర్డ్ కార్మికుల దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లింపు ఎప్పుడు..?



మన ప్రజావాణి, మందమర్రి:-గత ఆర్థిక సంవత్సరం 2025-26 లో సింగరేణి సాధించిన లాభాల నుండి పనిచేస్తున్న కార్మికులకు బోనస్ చెల్లించిన యాజమాన్యం రిటైర్డ్ కార్మికులను మర్చిపోవడం సరికాదని, వారికి సైతం వెంటనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులకు చెల్లింపులు అనేసరికి లేనిపోని నిబంధనలు గుర్తుకు తెచ్చుకొని, గత ఆర్థిక సంవత్సరంలో క్వార్టర్ ఖాళీ చేస్తేనే ఇస్తామనే విధంగా కొర్రీలు పెట్టకుండా, వారి సేవలను గుర్తించి, లాభాలలో వారి కష్టాన్ని గుర్తు చేసుకొని వెంటనే వారికి దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ను 8 లక్షల నుండి 10 లక్షలకు పెంచుతామని ప్రకటించి, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. గత దసరా లాభాల వాటా సందర్భంగా సొంతింటి కల అమలు చేస్తామని చెప్పినా నేటికీ విధివిధానాలు ప్రకటించకపోవడం వల్ల రిటైర్ అవుతున్న కార్మికులు క్వార్టర్ ఖాళీ చేయకుండా ఉండిపోయి గ్రాట్యుటీ నష్టపోతున్నారని తెలిపారు. వెంటనే సొంతింటి కల పథకాన్ని రిటైర్డ్ కార్మికులకు సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తోటి పాస్టర్‌కు ఆర్థిక భరోసా.. మానవత్వం చాటుకున్న పాస్టర్స్ ఫెలోషిప్

- అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ నతానేలుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



గరిడేపల్లి, నవంబర్ 20 (ప్రజావాణి):

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని గరిడేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు చాటిచెప్పారు. మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన సహచర పాస్టర్ నతానేల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా మండలంలోని పాస్టర్లందరూ కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ నతానేల ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి కష్టకాలంలో ఆయన కుటుంబానికి అండగా నిలిచారు.

తోటి పాస్టర్ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి తోడ్పాటు అందించడం, సేవాభావంతో సమాజానికి ఆదర్శంగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమం నిరూపించింది.

ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ బెంజమిన్, అధ్యక్షులు జాన్ వెస్లీ, గౌరవ అధ్యక్షులు జాకబ్, గౌరవ సలహాదారులు మత్తయి, ఉదయ్ బాబు, లాజర్, సహకార దర్శి యోహాన్, ట్రెజరర్ ఎం. విజయ్, కార్యవర్గ సభ్యులు అనంత, సైదులు, అశోక్, ప్రభాకర్, ఇశ్రాన్, రాజు, రాబర్ట్, సైదులు, నరేష్, ప్రవీణ్, స్వప్న తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలి

- ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి





ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నవంబర్ 20 (ప్రజావాణి): మంచాల గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, ఉపాధి హామీ కూలీలకు, రైతులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా.. నేడు ఉదయం 9 గంటలకు మంచాల గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించబడుతుంది.

ఈ గ్రామసభలో ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన పనులు, కూలీలకు కల్పించిన పనిదినాలు, కూలీలకు అందిన వేతనాలు, పనుల అమలు తీరు తదితర అంశాలపై చర్చించి, సామాజిక తనిఖీ నిర్వహించనున్నారు. పథకం అమలులో పారదర్శకతను పెంపొందించడంతో పాటు, ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించడం ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశం.

కావున గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ గ్రామసభకు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేసి గ్రామసభను విజయవంతం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్ చేసారు తెలియజేశారు.

పాలమాకులలో ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ బీమా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

- రైతులకు, అర్హులైన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచన





నంగునూరు, నవంబర్ 20:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటించి పలు ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కేంద్రాన్ని, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆయా కార్యక్రమాల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుల నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన కుటుంబాలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.అనంతరం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం సేకరణ, కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరడంతో పాటు రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా సకాలంలో సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓజెల్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మండల పరిషత్ సూపరిండెంట్ ప్రభాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం రాహత్ పథకంపై ఐటీఐ విద్యార్థులకు అవగాహన సదస్సు



మన ప్రజావాణి, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్) ఆడిటోరియంలో శుక్రవారం దేశంలో రహదారి భద్రతకు సంబంధించిన పీఎం రాహత్ పథకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ఎంవీఐ కోల రవీందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంవిఐ రవీందర్ మాట్లాడుతూ, ప్రపంచంలో అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న, మన దేశంలో వాటిని నివారించడానికి రూపొందించిన విశిష్ట పథకమే పీఎం రాహత్ పథకం అని అభివర్ణించారు. రాష్ట్రంలో, జిల్లాలో రోడ్లపై ప్రమాదాలకు గురైన వారందరూ గరిష్టంగా 7 రోజుల వరకు 1,50,000 రూపాయల వరకు ఉచిత వైద్య చికిత్స పొందే అర్హత కలిగి ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఈ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మంచిర్యాల ట్రాఫిక్ సీఐ హన్నన్ మాట్లాడుతూ, విద్యార్థులంతా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ఆదర్శ పౌరులుగా సురక్షిత ప్రయాణాలు కొనసాగించాలని, నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తాను గత 40 ఏళ్లుగా రాష్ట్ర రహదారులపై సురక్షిత ప్రయాణాలు చేస్తున్నానని, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులంతా రహదారులపై సరైన ప్రవర్తనతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ప్రధాన వక్తగా వచ్చిన సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నీలం సంపత్ మాట్లాడుతూ, ప్రపంచ వాహనాల్లో 1 శాతం వాహనాలు కలిగిన మన దేశంలో ప్రపంచ రోడ్డు ప్రమాదాలలో 12 శాతం జరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో చేర్పించి కాపాడే వారికి రాహ్-వీర్ గుర్తింపుతో పాటు 25 వేల రూపాయల బహుమతి లభిస్తుందని, బాధితులకు 1,50,000 రూపాయలు ఉచిత వైద్య సదుపాయం లభిస్తుందని తెలిపారు. సేఫ్ జర్నీ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ సదస్సులో రవాణా శాఖ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం అందించిన ప్రభుత్వ విప్ విజయరమణారావు

- వివాహ వేడుకకు హాజరై అక్షత--శివరాంలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



ఓదెల, పెద్దపల్లి, తెలంగాణ గళం ప్రతినిధి:రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన ఎర్ర కిరణ్--పద్మ దంపతుల ప్రథమ పుత్రిక అక్షత, శివరాం వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరై నూతన వధూవరులను ఆత్మీయంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ప్రేమానురాగాలతో, పరస్పర అవగాహనతో సాగాలని ఆకాంక్షించారు. జీవితంలో ఒకరికొకరు తోడుగా నిలుస్తూ, కుటుంబంలో ఆనందం, ఆప్యాయతలను పంచుకుంటూ ఉన్నతమైన జీవన ప్రయాణాన్ని కొనసాగించాలని ఆశీర్వదించారు.వివాహ వేడుకలో ప్రభుత్వ విప్ విజయరమణారావు పాల్గొనడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. నూతన వధూవరులకు ఆశీస్సులు అందిస్తూ వారి జీవితంలో ఈ శుభ ఘడియలు చిరకాలం మధుర జ్ఞాపకాలుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ప్రతి కుటుంబానికి ప్రయోజనం



మన ప్రజావాణి మందమర్రి:-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో అర్హత గల ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరుతుందని జెడ్పి సీఈఓ గణపతి, గ్రామ సర్పంచ్ పెంచాల మధు లు తెలిపారు. శుక్రవారం మండలంలోని పొన్నారం గ్రామ పంచాయతీలో పథకం నిర్వహణలో భాగంగా డేటా ఎంట్రీ ప్రక్రియను గ్రామ సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా జడ్పీ సీఈవో గణపతి, మండల ప్రత్యేక అధికారి అనిత, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, ఎంపీఓ మహేష్ లు హాజరై, లాంఛనంగా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈఓ గణపతి, సర్పంచ్ పెంచాల మధు లు మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ పథకంతో కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు, వార్డు సభ్యులు, మండలంలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్, జిల్లా కార్యదర్శి బానోతు నీలయ్య, మండల ఉపాధ్యక్షులు మాసు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు రజియా కన్నుమూత



మన ప్రజావాణి మందమర్రి:-జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు రజియా గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఆమె నివాసంలో రజియా భౌతికకాయాన్ని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ సందర్శించి, ఘనంగా నివాళులు అర్పించి, ఆమె కుటుంబ సభ్యులు పరామర్శించి, ఆమె మృతికి సంతాపం తెలుపుతూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీకి ఆమె చేసిన సేవలు మర్చిపోలేమని తెలిపారు. పార్టీలో ఆమె కుటుంబ సభ్యురాలుగా వ్యవహరించేదని, ఆమె మృతి దురదృష్టకరమన్నారు. రజియా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రజియా అంతిమయాత్రలో పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఎండి అబ్బాస్, బర్ల సదానందం, ఎండి మజార్, సలావుద్దీన్, జూల శ్రీనివాస్, సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, అనిల్ రావు, కలీం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రౌడీ షట్టర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై సాయి కృష్ణ



నసురుల్లాబాద్ నవంబర్ 20 (ప్రజావాణి) నసురుల్లాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సాయికృష్ణ సూచనసనసుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లతో ఎస్ఐ సాయికృష్ణ సమావేశమై వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, శాంతియుతంగా జీవించాలని, ఎలాంటి నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా మంచి పౌరులుగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడటం, గొడవలు, బెదిరింపులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ బాధ్యతలను గుర్తించి, సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించాలని తెలిపారు.రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా, పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ సాయికృష్ణ కోరారు.

ఎంఏ (ఎంసీజే) జర్నలిజంలో ఉత్తీర్ణత సాధించిన జానంపేట శివరాజ్ గౌడ్



ప్రజావాణి న్యూస్ నవంబర్ 20షాబాద్ మండలం, చెర్లగూడ గ్రామానికి చెందిన జానంపేట శివరాజ్ గౌడ్ ఎంఏ (ఎంసీజే) మాస్టర్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ రావు చేతుల మీదుగా పీజీ జర్నలిజం సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో ఉన్నత విద్యను అభ్యసించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పేదలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలవడం జర్నలిస్టుల బాధ్యత అని అన్నారు. వార్తల సేకరణ, రచన, ప్రచురణలో నైతిక విలువలు, నిజాయితీ, నిష్పక్షపాత ధోరణి పాటించాలని పేర్కొన్నారు. ఈ విద్య తన వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు విద్యాబోధన చేసిన ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ రావు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా జర్నలిజం రంగంలో కొనసాగుతూ ప్రజలకు, సమాజానికి సేవ చేస్తానని వెల్లడించారు.

తీగలవేణి లో సురక్షిత గ్రామ అవగాహన సదస్సు



గూడూరు మండల ప్రతినిధి:- నవంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి): – మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, తీగలవేణి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సురక్షిత గ్రామ కార్యక్రమం లో భాగంగా, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలికల పై లైంగిక దాడులు, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, టోల్ ఫ్రీ నంబర్స్ మొదలగు విషయాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎఫ్ ఎమ్ ఎమ్ ఎస్ ఎస్ ఎస్, మై ఛాయిస్ ఫౌండేషన్ టీమ్ సమర, శిరీష, భరోసా టీమ్ పార్వతి పాల్గొన్నారు.

వరి వద్దంటున్నారు.. ప్రత్యామ్నాయ పంటలకు విద్యుత్ భరోసా ఏది?

- ఎల్‌నినో అవగాహన సభలో రైతుల ప్రశ్నల వర్షం..
- విద్యుత్ సరఫరాపై అధికారులను నిలదీత

రామాయంపేట, నవంబర్ 20 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్)

ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని, రానున్న యాసంగి సీజన్‌లో వరి సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. ఈ నేపథ్యంలో రామాయంపేట మండలంలోని కాట్రియాల్, పర్వతాపూర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక అవగాహన గ్రామసభలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న, సజ్జ, రాగి, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. జొన్న, మొక్కజొన్న విత్తనాలను 40 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. పశుగ్రాసం సాగు, పామాయిల్ పంటలు, బిందు సేద్యం విధానాలపై రైతులకు



అవగాహన కల్పించారు. అలాగే చెరువులు, కుంటల్లోని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, అనుమతులు లేకుండా విచ్చలవిడిగా బోర్లు వేయరాదని రెవెన్యూ అధికారులు సూచించారు.

విద్యుత్ సరఫరాపై రైతుల ప్రశ్నలు

అధికారుల సూచనలపై స్పందించిన రైతులు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి వద్దని చెబుతున్న అధికారులు ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేస్తే వ్యవసాయానికి రోజుకు ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తారో స్పష్టంగా చెప్పాలని ప్రశ్నించారు.ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు చేయడం మాత్రమే కాకుండా, విద్యుత్ సరఫరాపై కూడా స్పష్టమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ భరోసా లేకుండా పంటలు ఎలా సాగు చేయాలని అధికారులను నిలదీశారు. రైతుల సందేహాలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చర్చ జరిగింది.

ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో షాజలొద్దీన్, విద్యుత్ శాఖ ఏఈ తిరుపతిరెడ్డి, సర్పంచులు కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా, తార్య నాయక్, ఉపసర్పంచ్ బాబు నాయక్, కట్ట ఈశ్వర్, పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

- ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి
- చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు

కొత్తగూడ మండల ప్రతినిధి:- నవంబర్ 20. (మన సమగ్ర ప్రజావాణి):– మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 9 నా హైదరాబాద్ లో జరుగు ఆదివాసీల బారీ బహిరంగ సభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం కొత్తగూడ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తుర్సా దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథిగా హాజరైన తుడుం దెబ్బ జాతీయ నాయకుడు కల్తి వీరస్వామి మాట్లాడుతూ... అక్రమంగా ఎస్టీ హోదా పొంది అసలైన ఎస్టీ కులాలైనా ఆదివాసీ సమాజానికి విద్యా, ఉద్యోగ అలాగే రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, నిజమైన ఆదివాసీ సమాజానికి న్యాయం జరగాలంటే లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, ఐదవ షెడ్యూల్ పటిష్ట అమలు, పీసా చట్టం, 1/70 చట్టం, అటవీ హక్కుల పరిరక్షణతో పాటు జల్ జంగిల్ జమీన్ హక్కుల సాధన కోసం డిసెంబర్ 9 బుధవారం రోజున హైదరాబాద్ లో జరుగు ఆదివాసీల బారీ బహిరంగ సభ విజయవంతం కోసం, కొత్తగూడ మండలం లోని ప్రతి గూడెం నుండి ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా నాయకులు పుల్సం మునేష్ కుమార్ ఈక సమ్మయ్య మండల నాయకులు పెనక విజయ్ కుమార్ పేనుక జంపయ్య ఇరుప బలరాం, ఈక సుమన్, తదితరులు పాల్గొన్నారు

ప్రతి ఇంటికి ఆర్థిక భరోసా.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా

- ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసానే ఇందిరమ్మ బీమా లక్ష్యం
- కుటుంబ పెద్దను కోల్పోయినా ఆర్థికంగా అండగా నిలిచే పథకం:
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య
- మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి

ప్రజావాణి న్యూస్ //చేవెళ్ల, నవంబర్ 20

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.

చేవెళ్ల పట్టణంలోని కేజీఆర్ గార్డెన్‌లో శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ సమత వెంకటరెడ్డితో పాటు ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇందిరమ్మ



కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు పథకంపై అవగాహన పెంచుకొని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ



పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్లలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురు వైద్యులపై సస్పెన్షన్ వేటు

- జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్
- విధులకు గైహాజరుపై కొరడా...!

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, సమయపాలన పాటించని మధిర ఏరియా ఆసుపత్రికి చెందిన నలుగురు వైద్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19న మధిర ఏరియా ఆసుపత్రిలో జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ నిర్వహించిన సమావేశంలో వైద్యులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ, శుక్రవారం (20.11.2026) నాడు నిర్దేశిత సమయానికి విధులకు హాజరుకాకపోవడంతో ఆసుపత్రి కార్యకలాపాలకు, ప్రజలకు అందాల్సిన వైద్య సేవలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించామని తెలిపారు.

మధిర ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఇచ్చిన నివేదిక మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం, తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు-1991 లోని రూల్ 8(1)(ఎ) కింద నలుగురు వైద్యులను తక్షణమే సస్పెండ్ చేస్తూ



ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ తెలిపారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ కె. అనిల్ కుమార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పిడియాట్రిక్స్) డాక్టర్ డి. శ్రీను, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఆర్థోపెడిక్స్) డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (రేడియాలజీ) డాక్టర్ పి. శ్రీకాంత్ ఉన్నారన్నారు. సస్పెన్షన్ కాలంలో వీరందరి హెడ్ క్వార్టర్స్ ఖమ్మంగా నిర్ణయించబడిందని, ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, తమ వద్ద ఉన్న రికార్డులు, ఫైళ్లు, పరికరాలను మెడికల్ సూపరింటెండెంట్‌కు సూచించిన అధికారికి అప్పగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కేంద్ర ఆసుపత్రుల సూపరింటెండెంట్ డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- గజవాహనం, గరుడవాహనం, పంచమి తీర్థానికి ప్రత్యేక పోలీస్ బందోబస్తు
- సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర నిఘా
- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్





తిరుపతి, నవంబర్ 20: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా టీటీడీ జేఈవో డాక్టర్ ఏ. శరత్, టీటీడీ ముఖ్య నిఘా, భద్రతాధికారి (సీవీ అండ్ ఎస్ఓ) కె.వి. మురళీకృష్ణ, ఐపీఎస్‌తో కలిసి ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులు ఆలయ నాలుగు మాడ వీధులు, వాహన మండపం, క్యూ లైన్లు, పద్మ పుష్కరిణి తదితర ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

టీటీడీ జేఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ, పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాహన సేవలతో పాటు భక్తులందరికీ అమ్మవారి మూలమూర్తి దర్శనం సజావుగా జరిగేలా క్యూ లైన్లు, దర్శన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నిరంతర తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య సేవలు, రవాణా, భద్రత వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ గజవాహనం, గరుడవాహనం, పంచమి తీర్థం వంటి ప్రధాన ఘట్టాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్, భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ వీఐపీల రాకపోకల వల్ల సాధారణ భక్తుల దర్శనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఆలయ పరిసరాలు, వాహన సేవల మార్గాలు, రద్దీ ప్రాంతాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులు చేపడతామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.టీటీడీ సీవీ అండ్ ఎస్ఓ కె.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ టీటీడీ ఈవో ఆదేశాల మేరకు, జేఈవో పర్యవేక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం, టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ విభాగాలు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు. పంచమి తీర్థం సందర్భంగా భక్తుల రద్దీని నియంత్రించేందుకు హోల్డింగ్ ఏరియాలను సిద్ధం చేస్తున్నామని, అగ్నిమాపక శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అనంతరం పూడి రోడ్డులో భక్తులు వేచి ఉండేందుకు ఏర్పాటు చేస్తున్న షెల్టర్లను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నవజీవన్ ఆసుపత్రి సమీపంలోని ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయనున్న హోల్డింగ్ పాయింట్లను అధికారులు పరిశీలించారు.

టీటీడీ, తిరుపతి జిల్లా పోలీస్ శాఖ, విజిలెన్స్, అగ్నిమాపక శాఖల సమన్వయంతో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

10వ వార్డులో నెలల తరబడి డ్రైనేజీ సమస్య

- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.. ప్రజారోగ్యంపై ఆందోళన



రామాయంపేట, నవంబర్ 20 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్)రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నెలల తరబడి డ్రైనేజీ సమస్య కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల పక్కనే మురుగునీరు నిల్వ ఉండటంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొని దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని వాపోతున్నారు. మురుగునీటి సమస్య కారణంగా నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారని, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించాలని, తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారం చూపాలని 10వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం: నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



ప్రజావాణి,నంగునూరు, నవంబర్ 20 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడంపై నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సభ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. సభను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించినప్పటికీ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. సిద్దిపేట సభలో రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించడంతో పాటు జిల్లాలో రూ.544 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సాదుల పవన్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

చండూరు లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం

- లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ







నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణిచండూరు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం పిఆర్ గెస్ట్ హౌస్ చండూరు నందు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన చేయూత పెన్షన్ ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో అందజేయడం జరిగింది. అక్కడ పెన్షన్ ప్రొసీడింగ్స్ తీసుకొని లబ్ధిదారులకు పిఆర్ గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మరియు పాలక వర్గం సభ్యుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థిక సహాయం అందించడం వల్ల ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.

ఐకెజెబిపి వివరాలు:-

కుటుంబాన్ని పోషించే 18-59 ఏళ్ల వయస్సు గల సభ్యుడు భీమా పొందే వ్యక్తిగా ప్రతిపాదించబడతారు.

వయస్సు ధృవీకరణకు ఆధార్ కార్డు ప్రతిని ప్రాతిపదికగా తీసుకుంటారు.

బీమా పొందే వ్యక్తి మరణిస్తే నామినీకి రూ.5 లక్షలు అందజేస్తారు.

ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసుకోవచ్చు. వారికి అందాల్సిన వాటాలను శాతాల వారీగా పేర్కొనాలి.

బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.

అవసరమైన రేషన్ కార్డు, ఆధార్ కార్డులను ఆయా వార్డు క్యాంపులకు తీసుకురావాలి.

దరఖాస్తుల స్వీకరణ గడువు:-

19 నవంబర్ -- 18 డిసెంబర్ 2026.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొనెడ్డి మధు, కో-ఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ వెంకన్న,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత

- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా



రామాయంపేట, నవంబర్ 20 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్)పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు.మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరగా ప్రారంభించి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, ఉపసర్పంచ్ బాబు నాయక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి డబుల్ జీవిత ఖైదు.. రూ.10 వేల జరిమానా

- నల్లగొండ జిల్లా పోలీస్ సమగ్ర దర్యాప్తు తో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం సంచలన తీర్పు



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణినల్లగొండ జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సమర్పణతో హత్య కేసులో నిందితుడికి డబుల్ జీవిత ఖైదు విధిస్తూ నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. నేరం చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు శిక్ష తప్పదని, నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి, కోర్టులో పటిష్టమైన ఆధారాలు సమర్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. కేసు వివరాలు:

నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 27-08-2025 రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో డీవీకే రోడ్డులోని ప్రతీక్ రెడ్డి మెమోరియల్ బాయ్స్ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ సమీపంలో నాంపల్లి మండలం,వడ్డేపల్లి గ్రామానికి చెందిన చింతకింది రమేష్ (40) అనే వ్యక్తి రాత్రి నిద్రించే స్థలం విషయంలో రమేష్‌కు, కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లాకు చెందిన షేక్ సిరాజ్ అలియాస్ సిల్లు (40) కు మధ్య చిన్నపాటి వివాదం తలెత్తింది. దీంతో ఆగ్రహానికి గురైన నిందితుడు షేక్ సిరాజ్, రమేష్ తలపై బండరాయితో బలంగా కొట్టి హత్య చేశాడు. తేది 28-08-2025 ఉదయం మృతుడి బంధువులకు ఈ విషయం తెలియడంతో మృతుడి బావ బుషిపాక వెంకటయ్య నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ రాజశేఖర్ రెడ్డి, క్రైమ్ నంబర్ 238/2025గా భారతీయ న్యాయ సంహిత (దీఎస్) సెక్షన్ 103(1), ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం సెక్షన్ 3(2)(ఱు) కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా సీసీటీవీ కెమెరాల ఫుటేజీ అత్యంత కీలకంగా మారింది. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిందితుడిని గుర్తించి పట్టుకోవడంతో పాటు హత్య జరిగిన తీరును స్పష్టంగా నిర్ధారించారు. నిందితుడు రమేష్‌పై దాడి చేసిన విధానం సీసీటీవీ ఫుటేజీలో నిక్షిప్తమై ఉండటంతో, ఆ దృశ్యాలు సమగ్ర దర్యాప్తు, సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను కోర్టు లో సమర్పించారు. ఈ కేసుకు సంబంధించి నల్లగొండ సెషన్స్ కేసు నంబర్ 138/2026లో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం మరియు రెండవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి 20-11-2026 న తీర్పు వెలువరించారు. విచారణలో నేరం రుజువు కావడంతో నిందితుడు షేక్ సిరాజ్ అలియాస్ సిల్లు (40) కు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 103(1) ప్రకారం హత్య నేరానికి జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం సెక్షన్ 3(2)(ఱు) కింద కూడా జీవిత ఖైదుతో పాటు మరో రూ.5,000 జరిమానా విధించారు. ఈ జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. రెండు జీవిత ఖైదు శిక్షలు ఏకకాలంలో అమలు కావాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో నిందితుడికి డబుల్ జీవిత ఖైదుతో పాటు మొత్తం రూ.10,000 జరిమానా విధించబడింది.ఈ కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించిన నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, అప్పటి నల్లగొండ వన్ టౌన్ సీఐ ఎ. రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ జె. సైదులు పోలీస్ అధికారులుగా కీలకంగా వ్యవహరించారు. అదేవిధంగా న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-1 ఎస్. శోభారాణి, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, లైజన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్‌ల కృషిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది : సర్పంచ్ ఉమ సంజీవ్ రెడ్డి



రామాయంపేట, నవంబర్ 20 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్)రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించింది. రామాయంపేట మండలం ఆర్. వెంకటాపూర్ గ్రామానికి చెందిన నడిపోల్ల అరుణ్ కుమార్ గత ఏడాది రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వైద్య ఖర్చుల కోసం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమ సంజీవ్ రెడ్డి బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో తోడ్పాటునిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేవతి గట్టయ్య, తాడె హరీశ్, పుర్ర స్వామి, కవిత చిరంజీవి, నాగరాణి రాజుగౌడ్, రాచపల్లి ఎల్లయ్య, అక్షిత సంతోష్, పంచాయతీ కార్యదర్శి కొత్తేనుగు యాదగిరి, కారోబర్ రత్నం, మొగుళ్ల మల్లేశం, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

అటహాసంగా కుటుంబ బీమా ఆన్లైన్ నమోదు ప్రక్రియ ఈ పథకం తెలంగాణకే కలమానికం.వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 3, 4 మరియు 15 వార్డులలో ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఈ బీమా సౌకర్యాన్ని నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి దిలీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిరాజ్ ఎంపికపై రాజకీయ దుమారం



మతం పేరుతో పక్కనపెట్టారన్న కాంగ్రెస్ ఎంపీ.. ఆరోపణలను ఖండించిన బీజేపీ

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కకపోవడం రాజకీయ వివాదానికి దారితీసింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో సిరాజ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంచి ప్రదర్శన చేస్తున్నప్పటికీ సిరాజ్‌ను ఎంపిక చేయకపోవడానికి ఆయన పేరే కారణమై ఉండవచ్చని, మతపరమైన వివక్ష జరిగిందని ఆరోపించారు.సిరాజ్ గతంలో జట్టుకు ఎన్నో విజయాలు అందించారని, కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ప్రతిభను నిరూపించుకున్నారని మసూద్ పేర్కొన్నారు. మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ జట్టులో స్థానం కల్పించకపోవడం వెనుక వివక్ష ఉందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.**బీజేపీ తీవ్ర అభ్యంతరం** కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. క్రికెట్‌లో మతాన్ని తీసుకురావడం సరికాదని, ఆటగాళ్ల ఎంపిక ప్రతిభ, జట్టు అవసరాలు, పరిస్థితుల ఆధారంగా జరుగుతుందని స్పష్టం చేశారు. సిరాజ్‌ను ఎంపిక చేయకపోవడాన్ని మతపరమైన వివక్షగా చిత్రీకరించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తోందని విమర్శించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సైతం కులం, మతం ఆధారంగా ఎవరికీ అవకాశాలు నిరాకరించడం లేదని పేర్కొన్నారు. **క్రికెట్ దిగ్గజాల అసంతృప్తి** సిరాజ్‌కు తుది జట్టులో చోటు కల్పించకపోవడంపై మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరాజ్ అనుభవం, బౌలింగ్ సామర్థ్యం, పోరాట పటిమను పరిగణనలోకి తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ చక్రంలో 11 మ్యాచ్‌ల్లో 43 వికెట్లు తీసి భారత బౌలర్లలో అత్యధిక వికెట్లు సాధించిన సిరాజ్‌ను పక్కనపెట్టడం చర్చనీయాంశమైంది. **జట్టు కూర్పే కారణమన్న యాజమాన్యం** మరోవైపు భారత జట్టు మేనేజ్‌మెంట్ సిరాజ్ ఎంపిక కాకపోవడంపై వివరణ ఇచ్చింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ జట్టు అవసరాలు, పిచ్ పరిస్థితులు, బౌలర్ల సామర్థ్యాలను పరిశీలించిన తర్వాతే తుది జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. సిరాజ్ విషయంలో ఎలాంటి సమస్య లేదని, జట్టు సమతుల్యతను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని కోటక్ స్పష్టం చేశారు. క్రీడలను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. ఆటగాళ్ల ఎంపికపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే సరైన ఆధారాలు లేకుండా మతపరమైన వివక్ష ఆరోపణలు చేయడం క్రీడా స్ఫూర్తికి మంచిది కాదు. అదే సమయంలో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత జట్టు యాజమాన్యంపై ఉంది. దేశం తరఫున ఆడే ప్రతి ఆటగాడికి మతం, ప్రాంతం, కులంతో సంబంధం లేకుండా ప్రతిభే ప్రామాణికం కావాలి. క్రికెట్ మైదానంలో భారతీయులందరినీ ఏకం చేసే జాతీయ భావనకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆసియా కప్‌లో భారత్ ఆచితూచి అడుగు



- నేపాల్‌తో తొలి పోరులో భారత యువ ఆటగాళ్లకు పరీక్ష.. రాణించని అభిషేక్, వైభవ్

దోహా: ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత్-ఎ జట్టు ఆచితూచి ఆడుతోంది. శుక్రవారం నేపాల్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత యువ ఆటగాళ్లకు గట్టి పరీక్ష ఎదురైంది. టాస్ గెలిచిన నేపాల్ తొలుత బౌలింగ్ ఎంచుకోవడంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. స్టార్ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. అభిషేక్ 13 బంతుల్లో 9 పరుగులు చేసి వెనుదిరగగా, వైభవ్ 32 బంతుల్లో 26 పరుగులు సాధించి వికెట్ కోల్పోయాడు.**నేపాల్ బౌలర్ల కట్టడి** నేపాల్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టారు. పిచ్‌పై బంతి నెమ్మదిగా రావడంతో భారీ షాట్లు ఆడేందుకు భారత బ్యాటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడో స్థానంలో వచ్చిన ఆయుష్ బదోని కూడా రెండు పరుగులకే పెవిలియన్ చేరడంతో భారత్ తొలి 11 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయింది. దీంతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాల్సిన బాధ్యత కెప్టెన్ తిలక్ వర్మ, మిగతా మధ్య వరుస బ్యాటర్లపై పడింది. **యువ ఆటగాళ్లకు కీలక అవకాశం** ఈ టోర్నీ భారత యువ క్రికెటర్లకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తోంది. కెప్టెన్ తిలక్ వర్మ నాయకత్వంలోని జట్టులో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్ వంటి ప్రతిభావంతులున్నారు. గత ఏడాది సెమీఫైనల్లో బంగ్లాదేశ్-ఎ చేతిలో సూపర్ ఓవర్‌లో ఓటమి పాలైన భారత్ ఈసారి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది. ముఖ్యంగా టీ20 క్రికెట్‌లో దూకుడుగా ఆడే యువ బ్యాటర్లు 50 ఓవర్ల ఫార్మాట్‌కు అనుగుణంగా తమ ఆటతీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. **పాకిస్థాన్‌తో తదుపరి పోరు** గ్రూప్-బిలో భారత్-ఎ, నేపాల్‌తో పాటు పాకిస్థాన్-ఎ, యూఏఈ జట్లు ఉన్నాయి. నవంబర్ 22న పాకిస్థాన్-ఎతో భారత్ తలపడనుంది. ఈ పోరు జట్టుకు మరో కీలక పరీక్ష కానుంది. యువ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి సమష్టిగా రాణిస్తే టైటిల్ వేటలో భారత్‌కు మెరుగైన అవకాశాలుంటాయి. యువ ప్రతిభకు రైజింగ్ స్టార్స్ వేదిక మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే పేరున్న ఆటగాళ్లు జట్టులో ఉండటం మాత్రమే విజయానికి సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా ఆడటం, వికెట్లను కాపాడు కోవడం, కీలక సమయాల్లో బాధ్యత తీసుకోవడం అవసరం. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందుకోవాల నుకునే యువ క్రికెటర్లు ఈ టోర్నీని సద్వినియోగం చేసుకోవాలి.



మోదీని కలిశాక మారిన అదృష్టం!

● ప్రధాని భేటీతో మళ్లీ పరుగుల వరద.. ఫామ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్



ముంబై: టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన కెరీర్‌లో ఎదురైన ఒడిదుడుకుల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన తర్వాత తన అదృష్టం మారిందని, మళ్లీ పరుగులు సాధించడం ప్రారంభించానని తెలిపాడు. ఇటీవల ఓ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ప్రధాని మోదీతో జరిగిన భేటీని గుర్తుచేసుకున్నాడు.**45 నిమిషాల పాటు సాగిన భేటీ** ప్రధానిని కలిసేందుకు వెళ్లినప్పుడు ఐదు లేదా పది నిమిషాలు మాత్రమే మాట్లాడతానని భావించానని, అయితే ఆ సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిందని సూర్యకుమార్ తెలిపాడు. ఈ భేటీలో తన కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారని, తన జీవితంలో మధురమైన సందర్భాల్లో ఇదొకటని పేర్కొన్నాడు. ప్రధానితో మాట్లాడిన అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని వెల్లడించాడు. **ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై చర్చ** క్రికెట్‌లో ఒత్తిడిని ఎదుర్కోవడం, క్లిష్ట పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉండటం గురించి ప్రధానితో చర్చించినట్లు సూర్యకుమార్ తెలిపాడు. మ్యాచ్‌ల సమయంలో ఒత్తిడిని అధిగమించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుందని, దేశ ప్రధానిగా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ మోదీ వాటిని ఎలా సమర్థంగా ఎదుర్కొంటారో తెలుసుకోవాలనే ఆసక్తి తనకు కలిగిందని చెప్పాడు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రధాని ఓపికగా సమాధానాలు ఇచ్చారని వివరించాడు.**మళ్లీ ఫామ్‌లోకి సూర్యకుమార్** టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఫామ్ కోల్పోవడంతో భారత జట్టులోనూ స్థానం కోల్పోయాడు. అయితే ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో వరుసగా రెండు అర్ధశతకాలు సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. దీంతో మళ్లీ భారత జట్టులోకి పునరాగమనం చేస్తాడనే ఆశలు పెరిగాయి. **ఆత్మవిశ్వాసమే విజయానికి బాట** క్రీడాకారుల జీవితంలో విజయాలు, అపజయాలు సహజం. ఒక దశలో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు మరో దశలో ఫామ్ కోల్పోవచ్చు. అలాంటి సమయంలో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. సూర్యకుమార్ యాదవ్ తాజా ప్రదర్శన కూడా అదే విషయాన్ని తెలియజేస్తోంది. తిరిగి తనదైన ఆటతీరుతో రాణించి జాతీయ జట్టులో స్థానం సంపాదించడమే ఇప్పుడు అతడి ముందున్న లక్ష్యం.

ఢిల్లీ క్యాపిటల్స్‌కు మహేళ జయవర్ధనే...

క్రికెట్ డైరెక్టర్‌గా శ్రీలంక మాజీ కెప్టెన్ నియామకం.. 2027 మహిళల ప్రీమియర్ లీగ్‌పై ప్రత్యేక దృష్టి



న్యూఢిల్లీ: శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనే ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2027 మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) సీజన్‌కు ముందు ఈ నియామకం జరిగింది. జట్టు వ్యూహరచన, ప్రతిభావంతులైన క్రీడాకారిణుల గుర్తింపు, ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అభివృద్ధి వంటి కీలక బాధ్యతలను ఆయన పర్యవేక్షించనున్నారు. మహిళా క్రికెట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ నియామకం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. **అంతర్జాతీయ అనుభవం.. విజయవంతమైన నాయకత్వం** మహేళ జయవర్ధనే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. శ్రీలంక తరఫున 149 టెస్టులు, 448 వన్డేలు ఆడి వరుసగా 11,814, 12,650 పరుగులు సాధించారు. 2014లో శ్రీలంక టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన జట్టులో ఆయన కీలక సభ్యుడిగా ఉన్నారు. ఆటగాడిగా మాత్రమే కాకుండా కెప్టెన్‌గా, కోచ్‌గా కూడా విశేష అనుభవం సంపాదించారు. **ముంబై ఇండియన్స్‌కు మూడు టైటిళ్లు** కోచింగ్ రంగంలోనూ జయవర్ధనే తనదైన ముద్ర వేశారు. ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన సమయంలో 2017, 2019, 2020 సంవత్సరాల్లో మూడు ఐపీఎల్ టైటిళ్లను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. టీ20 క్రికెట్‌లో జట్టు నిర్మాణం, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాత్మక నిర్ణయాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఈ అనుభవం ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టుకు ఉపయోగపడుతుందని ఫ్రాంచైజీ యాజమాన్యం ఆశిస్తోంది. **టైటిల్ లక్ష్యంగా ఢిల్లీ క్యాపిటల్స్** ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్య ప్రతినిధులు మహేళ నియామకంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం, ఆధునిక క్రికెట్‌పై అవగాహన జట్టుకు కొత్త దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఉన్న జట్టులో మరింత నిలకడ తీసుకురావడం, ఆటతీరును మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని మహేళ తెలిపారు. డబ్ల్యూపీఎల్‌లో ఇప్పటివరకు నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు వచ్చే సీజన్‌లో తొలి టైటిల్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. **మహిళా క్రికెట్‌కు కొత్త బలం** ప్రపంచ వ్యాప్తంగా మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో అనుభవజ్ఞులైన మాజీ క్రికెటర్లకు కీలక బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఆటగా ళ్లలో నైపుణ్యాన్ని పెంపొందించడం, యువ ప్రతిభను వెలికితీయడం, మెరుగైన శిక్షణా విధా నాలను అమలు చేయడం ద్వారా జట్ల స్థాయిని పెంచవచ్చు. మహేళ జయవర్ధనే వంటి అనుభవజ్ఞుడి నాయకత్వం ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టుకు ఎంతవరకు విజయాలను

బాల్ టాంపరింగ్ వివాదం మళ్లీ రగిల్చిన ఖవాజా!

ఆత్మకథలో సంచలన విషయాలు.. తీవ్రంగా స్పందించిన ఫ్యానీ డివిలియర్స్

స్పోర్ట్స్ డెస్క్: ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 బాల్ టాంపరింగ్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబర్'లో వెల్లడించిన విషయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఫ్యానీ డివిలియర్స్ ఘాటుగా స్పందించినట్లు వార్తలు వెలువడ్డాయి. **ఆత్మకథలో సంచలన వ్యాఖ్యలు** 2018లో దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ ఇసుక కాగితంతో బంతి స్వభావాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూ కెమెరాలకు చిక్కాడు. ఈ ఘటన అప్పట్లో ప్రపంచ క్రికెట్‌లో పెను సంచలనం సృష్టించింది. అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు ఏడాది పాటు నిషేధం విధించగా, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం పడింది.అయితే ఈ ఘటనలో కేవలం ముగ్గురికే సంబంధం ఉందన్న అప్పటి అధికారిక వాదనను ఖవాజా తన ఆత్మకథలో ప్రశ్నించాడు. జట్టులోని చాలామందికి బంతి ఆకారాన్ని మార్చే ప్రయత్నాల గురించి తెలుసని, డ్రెస్సింగ్‌రూమ్‌లో ఈ అంశంపై చర్చలు జరిగాయని పేర్కొన్నాడు. తాను స్వయంగా బంతిని దెబ్బతీయలేదని, కానీ జరుగుతున్న విషయాలు తనకు తెలుసని అంగీకరించాడు. జట్టుగా అందరూ బాధ్యత తీసుకోవాల్సి ఉండగా, ముగ్గురిపైనే నింద పడటం సరికాదన్నది ఆయన అభిప్రాయం. **సహచరులపై నమ్మకద్రోహమా?** ఖవాజా వెల్లడించిన విషయాలు క్రికెట్ వర్గాల్లో భిన్నాభిప్రాయాలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో ఫ్యానీ డివిలియర్స్ ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టినట్లు ఆంధ్రజ్యోతి కథనం పేర్కొంది. ఆత్మకథ ద్వారా పాత వివాదాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావడం, సహచర ఆటగాళ్లను వివాదంలోకి లాగడం సరైన చర్య కాదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. జట్టు అంతర్గత విషయాలను బహిరంగంగా వెల్లడించడం ద్వారా సహచరుల నమ్మకాన్ని దెబ్బతీశారన్న అభిప్రాయాలు వినిపించాయి.**ఖవాజా వివరణ** తన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలకు ఖవాజా కూడా స్పందించాడు. తాను ఎవరినీ ఇబ్బందుల్లోకి నెట్టాలని ప్రయత్నించలేదని స్పష్టం చేశాడు. ఈ ఘటనలో తనతో పాటు పర్యటనలో పాల్గొన్న వారందరూ బాధ్యత తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపాడు. నిషేధానికి గురైన ముగ్గురు ఆటగాళ్లు మిగతావారి తరఫున కూడా శిక్ష అనుభవించారని, వారికి న్యాయం జరగాలన్నదే తన ఉద్దేశమని వివరించాడు. **మళ్లీ చర్చకు వచ్చిన ఎనిమిదేళ్ల నాటి ఘటన** ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన బాల్ టాంపరింగ్ వివాదం ఖవాజా ఆత్మకథతో మరోసారి చర్చనీయాంశమైంది. అప్పట్లో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణలో వెల్లడైన అంశాలు, ఇప్పుడు ఖవాజా చెబుతున్న విషయాల మధ్య వ్యత్యాసాలు కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆటగాళ్ల మధ్య పరస్పర ఆరోపణలు, పాత జట్టు వ్యవహారాలపై భిన్నమైన వాదనలు ఆస్ట్రేలియా క్రికెట్‌లో మరోసారి కలకలం రేపుతున్నాయి.





విజయ్ సేతుపతి రూట్లో నస్లెన్

'ప్రేమలు'లో అమాయకమైన లవర్ బాయ్‌గా కనిపించిన నస్లెన్ ఇప్పుడు సూర్యకే విలన్‌గా మారిపోయారు. 'సీన్' సినిమాలో ఈశ్వరన్ పాత్రతో తనలోని మరో యాంగిల్ చూపించారు. అంతకుముందు 'లోకా'లో కళ్యాణి ప్రియదర్శన్‌తో కలిసి నటించారు. ఇప్పుడు 'బ్యాచిలర్ పార్టీ డ్యూక్స్'లోనూ పెద్ద తారాగణంతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. హీరోగా మంచి క్రేజ్ వచ్చినా సోలో సినిమాల కోసమే ఎదురుచూడకుండా ఇలా విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్న తీరు చూస్తుంటే విజయ్ సేతుపతి గుర్తుకొస్తున్నారు. విజయ్ సేతుపతి కూడా తన కెరీర్‌లో హీరో పాత్రలకే పరిమితం కాలేదు. '96'లో ప్రేమికుడిగా మెప్పించిన ఆయన 'విక్రమ్ వేద', 'మాస్టర్', 'విక్రమ్', 'జవాన్' సినిమాల్లో నెగెటివ్ పాత్రలతో అదరగొట్టారు. మరోవైపు 'మహారాజ'తో సోలో హీరోగానూ భారీ విజయం అందుకున్నారు. స్టార్ హీరోలతో కలిసి నటించడానికి ఎప్పుడూ వెనకాడలేదు. పాత్ర నచ్చితే తన ఇమేజ్ గురించి పెద్దగా పట్టించుకోకుండా సినిమాలు చేయడం సేతుపతికి బాగా కలిసొచ్చింది. ఇప్పుడు నస్లెన్ కూడా దాదాపు అలాంటి రూట్‌లోనే వెళ్తున్నారు. 'ప్రేమలు'తో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించిన తర్వాత వరుస ప్రేమకథలు చేసే అవకాశం ఉన్నా, సూర్య 'సీన్'లో సైకో కిల్లర్ పాత్రకు ఓకే చెప్పారు. దర్శకుడు జీతూ మాధవన్ కూడా నస్లెన్ లాంటి యంగ్ హీరో ఈ పాత్రకు అంగీకరిస్తారా అని మొదట అనుకున్నారట. కానీ నస్లెన్ తన కొత్త ఇమేజ్‌ను వదిలి ఇంత డార్క్ క్యారెక్టర్ చేయడం విశేషం. అయితే విజయ్ సేతుపతి జర్నీలో నస్లెన్ నేర్చుకోవాల్సిన మరో విషయం కూడా ఉంది. ఒక దశలో సేతుపతికి విలన్ ఆఫర్లు ఎక్కువయ్యాయి. స్టార్ హీరోల సినిమాల్లో తన సన్నివేశాలు ఎడిటింగ్‌లో తగ్గిపోయిన సందర్భాలున్నాయని కూడా చెప్పారు. దీంతో కొంతకాలం విలన్ పాత్రలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. నస్లెన్ కూడా వరుసగా పెద్ద హీరోల సినిమాల్లో విలన్ పాత్రలు చేస్తే, హీరోగా సంపాదించుకున్న గుర్తింపు కంటే నెగెటివ్ క్యారెక్టర్లకే డిమాండ్ పెరిగే ఛాన్స్ ఉంది.

పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సమంత..



ప్రముఖ నటి సమంత మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తున్నారు. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని సమంత, ఆమె భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరు స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.బాబు చిన్ని వేళ్లు సమంత వేలిని పట్టుకున్న అపురూపమైన చిత్రాన్ని పంచుకుంటూ తమ కుమారుడి పేరును 'దేవ్ నిడిమోరు'గా ఖరారు చేసినట్లు ప్రకటించారు. 2026 నవంబరు 19న తమ బాబు జన్మించాడని, ఈ సమయం తమ జీవితంలోనే అత్యంత ఆనందకరమైన క్షణమని ఈ జంట భావోద్వేగంతో రాసుకొచ్చారు.బాబు రాకకు ముందే, నవంబరు 17న వీరి ఇంట్లో కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తల్లీబిడ్డల ఆరోగ్యం, సుఖ ప్రసవం కోసం 'మాతృ శిశు మంగళ ఆశీర్వాదం' పేరుతో వేడుక జరిగింది. ఈ పూజలో సమంత ఎరుపు రంగు సాంప్రదాయ దుస్తుల్లో మెరవగా, రాజ్ క్రీమ్ కలర్ కుర్తా, తెల్లటి పైజామాలో కనిపించారు. కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ, శ్రీసూక్తం, గాయత్రీ దేవి హోమంలో వారు పాల్గొన్నారు.ఈ వేడుక విశేషాలను రాజ్ సోదరి సోషల్ మీడియాలో పంచుకున్నారు. కుటుంబంలోని పిన్నమ్మలు, పెద్దమ్మలు అందరూ ఒకచోట చేరి సమంతకు, పుట్టబోయే బిడ్డకు దీవెనలు అందించారని ఆమె పేర్కొన్నారు. పద్మశ్రీ శోభారాజు ప్రత్యేకంగా స్వరపరిచిన గీతాన్ని కుటుంబ సభ్యులు ఆలపించి వేడుకను మరింత ఘనంగా మార్చారు.సమంత, రాజ్‌లు 2025 డిసెంబరు 1న కోయంబత్తూరులోని ఇషా యోగా సెంటర్ లింగ భైరవి ఆలయంలో అత్యంత సన్నిహితుల మధ్య వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ', 'మా ఇంటి బంగారం' వంటి చిత్రాల్లో వీరిద్దరూ కలిసి పనిచేశారు. ఆ తర్వాత 2026 జూన్‌లో తాను గర్భవతినన్న విషయాన్ని వెల్లడించిన సమంత, 'మా ఇంటి బంగారం' చిత్రం అనంతరం ప్రసవం కోసం నటన నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు బాబు రాకతో ఆ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది.

ఆకలేస్తే చిరంజీవి గారి ఇంటికెళ్లి భోజనం చేసేవాడిని
: నాజర్ భావోద్వేగం



సినీ పరిశ్రమలో విలక్షణ నటనతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటుడు నాజర్, తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టడానికి ముందు, ఆ తర్వాత అవకాశాల కోసం తిరుగుతున్న సమయంలో ఎన్నో ఆకలి రోజులను చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్లిష్ట సమయంలో మెగాస్టార్ చిరంజీవి కుటుంబం తనకు అందించిన మద్దతును ఆయన ఎంతో భావోద్వేగంతో పంచుకున్నారు.అవకాశాల కోసం చెన్నైలో ఎదురుచూస్తున్న రోజుల్లో భోజనానికి కూడా ఇబ్బంది పడిన సందర్భాలు ఎదురయ్యాయని నాజర్ వెల్లడించారు. అలాంటి సమయాల్లో తాను చిరంజీవి ఇంటికి వెళ్లి భోజనం చేసేవాడ్నని తెలిపారు. అప్పట్లో చిరంజీవి వరుస షూటింగులతో బిజీగా ఉండేవారని, తన స్నేహితుడి ద్వారా చిరంజీవి అర్ధాంగి సురేఖను సంప్రదించి, ఇంట్లో భోజనం ఉందో లేదో తెలుసుకునేవాడ్నని వివరించారు. భోజనం అందుబాటులో ఉందని తెలియగానే అక్కడికి వెళ్లి తిని వచ్చేవాడ్నని చెప్పారు. ఒక్కోసారి తాను వెళ్లి భోజనం చేసి వచ్చిన విషయం చిరంజీవికి తెలిసేది కాదని, ఆయన షూటింగులో ఎక్కడో ఉండేవారని తెలిపారు. వారి కుటుంబం తనకు చేసిన ఆ సాయం వెలకట్టలేనిదని నాజర్ పేర్కొన్నారు.నటన వైపు అడుగులు వేయడంలో తన తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని నాజర్ తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి సినీ రంగంలోకి వెళ్లమని తండ్రే సూచించారని చెప్పారు. ఆ తర్వాత చెన్నై చేరుకుని ఓ చిన్న ఉద్యోగంలో చేరారు. యాక్టింగ్ స్కూల్ ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో, ఆఫీస్ సమయం ముగిసిన తర్వాత అదనంగా చిన్న చిన్న పనులు చేస్తూ డబ్బు ఆదా చేసుకున్నారు. చిత్రపరిశ్రమలో ఒక నటుడిగా నిలదొక్కుకోవడానికి తనకు దాదాపు 15 ఏళ్ల సమయం పట్టిందని ఆయన వివరించారు.ఇక తెలుగు చిత్రపరిశ్రమలో తన అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన 'చంటి' సినిమాతో తాను టాలీవుడ్‌కు పరిచయమయ్యానని తెలిపారు. ఆ సమయంలో తనకు తెలుగు భాష అస్సలు రాదని, కానీ స్టార్ హీరో అయినప్పటికీ వెంకటేశ్ ఎంతో ఓపికగా ప్రతి డైలాగ్‌ను వివరించి, పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకునేలా ప్రోత్సహించారని చెప్పారు.కష్టకాలంలో చిరంజీవి, సురేఖ చూపిన దాతృత్వం.. అలాగే వెంకటేశ్ అందించిన సహకారం తన సినీ ప్రయాణంలో ఎప్పటికీ మరచిపోలేనివని నాజర్ కృతజ్ఞతతో స్మరించుకున్నారు. ఎటువంటి గుర్తింపును ఆశించకుండా నిస్వార్థంగా చేసే సాయమే అత్యంత గొప్పదని ఆయన అన్నారు.

తెలిసిన వారినే ప్రశ్నించడానికి ఎందుకు వెనుకాడుతున్నాం?



సమాజంలో ఎక్కడైనా చిన్నపిల్లలపై లైంగిక వేధింపుల ఘటన జరిగినప్పుడు అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడి ఆవేదన వ్యక్తం చేస్తాం. కానీ ఆ వార్త పాతబడగానే మళ్లీ ఎప్పటిలాగే మౌనంలోకి జారిపోతామన్నది అంతే నిజం. తాజాగా ఈ అంశంపై బాలీవుడ్ నటి విద్యాబాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై జరిగే ఇలాంటి అఘాయిత్యాలను అరికట్టే బాధ్యత పిల్లలది కాదని.. పూర్తిగా పెద్దలదేనని కుండబద్దలు కొట్టారు. 2018 నుంచి -అర్పణ్- అనే స్వచ్ఛంద సంస్థకు గుడ్‌విల్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న విద్యాబాలన్.. చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా సమాజంలోని లోపాలను ఎత్తి చూపారు. వేధింపులకు పాల్పడే వ్యక్తులు ఎవరూ పట్టుబడరనే ధీమాతోనే రెచ్చిపోతున్నారని విద్యాబాలన్ అభిప్రాయపడ్డారు. పిల్లల మౌనం.. కుటుంబ పరువు పోతుందనే పెద్దల భయం.. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సమాజం వెనుకాడే ధోరణే నేరగాళ్లకు కొండంత అండగా మారుతుందన్నారు. కఠినమైన అడుగులు వేయాల్సిన చోట పెద్దలంతా ఆగిపోతున్నారని.. మనకు ఎంతో నమ్మకమైన.. తెలిసిన వారినే ప్రశ్నించడానికి ఎందుకు వెనుకాడుతున్నామని విద్య సూటిగా ప్రశ్నించారు. సొంత కుటుంబంలోనే కొన్ని కఠినమైన హద్దులు గీయడం.. ఒక చిన్నారి ధైర్యం చేసి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పినప్పుడు దాన్ని గుడ్డిగా కొట్టిపారేయకుండా నమ్మడం పెద్దల కనీస బాధ్యత అని విద్యాబాలన్ గుర్తు చేశారు. ఇంటి పరువు బజారున పడుతుందనే భయంతో నిజాన్ని నాలుగు గోడల మధ్యే సమాధి చేయడం వల్ల నేరగాళ్లకు మరింత బలం చేకూరుతుందని హెచ్చరించారు. పోక్సో చట్టం ఎంత కఠినంగా ఉందో? ప్రజల్లోకి తీసుకెళ్లి నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. గతంలో తాను నటించిన -కహానీ 2- సినిమాలో దుర్గా రాణి పాత్ర చేస్తున్నప్పుడే బాలల వేధింపుల వెనుక ఉన్న చేదు నిజాలు.. బాధితులపై జీవితాంతం ఉండే మానసిక గాయాల గురించి లోతుగా అర్థమైందని విద్యాబాలన్ గుర్తు చేసుకున్నారు. ఆ సినిమా విడుదలైన తర్వాతే ఇన్నాళ్లూ కార్పెట్ కింద దాచిపెట్టిన ఈ సున్నితమైన అంశంపై ఇళ్లలో చర్చ మొదలైందన్నారు. అయితే ఇలాంటి కథలను తెరకెక్కించేటప్పుడు దర్శక,నిర్మాతలు బాధితులను తప్పుపట్టకుండా.. సంచలనాల కోసం కాకుండా ఎంతో బాధ్యతగా చూపించాలని సూచించారు.కవలం సినిమాలు తీయడం వల్లనో? సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వల్లో? చిన్నారులకు రక్షణ దక్కదని విద్యాబాలన్ తేల్చి చెప్పారు. సినిమాలు కేవలం ఒక చర్చను మాత్రమే మొదలుపెట్టగలవని ఆ తర్వాత క్షేత్రస్థాయిలో పనిచేసే సంస్థలకు అండగా నిలవడం.. బాధితులకు న్యాయం జరిగేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. ఇటీవలే విద్యాబాలన్ -జైలర్ 2- లో కాంత పాత్రతో ఎలా అలరించారో తెలిసిందే. కల్పక్ ఫ్యామిలీ వారసురాలిగా విద్య ఓ రేంజ్ లో అదరగొట్టారు. ప్రస్తుతం విద్య బాలన్ నటిస్తోన్న మరో మూడు బాలీవుడ్ చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

'ఆయనతో ఒక్క ఫోటో చాలనుకున్నా..



ప్రముఖ నటి, దర్శకురాలు రేణూ దేశాయ్ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై కనిపించబోతున్నారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఓం' చిత్రంతో ఆమె నటిగా పునరాగమనం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఈ అవకాశం ఎలా వచ్చింది, తన ఆరోగ్య రహస్యం ఏంటి అనే విషయాలపై ఆసక్తికరమైన వివరాలు పంచుకున్నారు.మమ్ముట్టి లాంటి గొప్ప నటుడితో కలిసి నటించే అవకాశం రావడం తనను ఆశ్చర్యపరిచిందని రేణూ దేశాయ్ అన్నారు. "గతేడాది ఆయన సినిమాలు చూస్తూ, ఎప్పటికైనా ఆయన్ను కలిసి ఒక ఫొటో దిగితే చాలనుకున్నాను. కానీ ఆయన సరసన నటించే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు" అని తెలిపారు. మహాశివరాత్రి రోజున తాను కామాఖ్య దేవాలయంలో ఉన్నప్పుడు చెన్నై నుంచి ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఫోన్ చేసి మమ్ముట్టి సినిమాలో భార్య పాత్రకు ఆఫర్ చేశారని చెప్పారు. మొదట దాన్ని ఒక ప్రాంక్ కాల్ అనుకుని నమ్మలేకపోయానని ఆమె గుర్తుచేసుకున్నారు. రెండు నెలల తర్వాత చిత్రానికి 'ఓం' అని పేరు ప్రకటించగానే తనకు గూస్‌బంప్స్ వచ్చాయని, ఇదంతా దైవ సంకల్పమేనని భావిస్తున్నానని అన్నారు.గత ఏడాది తనకు ఒక సర్జరీ జరిగిందని, దానివల్ల దాదాపు ఆరు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకున్నానని రేణూ దేశాయ్ తెలిపారు. ఆ సమయంలో కిచిడీ, పెసరపప్పు, సొరకాయ వంటి తేలికపాటి ఆహారం మాత్రమే తీసుకున్నానని చెప్పారు. ఈ ఆహార నియమాలు, విశ్రాంతి వల్లే శరీరంలో వాపు తగ్గి ఇప్పుడు మరింత ఫ్రెష్‌గా కనిపిస్తున్నానని తన ఆరోగ్య రహస్యాన్ని వెల్లడించారు. సోషల్ మీడియాలో సాధారణంగా కనిపించే తనకు భిన్నంగా, ఓ నటిగా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉందని రేణూ దేశాయ్ పేర్కొన్నారు.

బన్నీ రేసులో బోయపాటి నెంబర్ - 4!



-పుష్ప- విజయంతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను శాసిస్తున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి సినిమాల విషయం లో పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం బన్నీ చేతిలో ఉన్న క్రేజీ ప్రాజెక్టుల జాబితా చూస్తే? అసక్తి అంతకంతకు రెట్టింపు అవుతుంది. అందులో మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను స్థానం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. అల్లు అర్జున్ తదుపరి సినిమాల రేసులో బోయపాటి ప్రాజెక్ట్ నాలుగో స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బన్నీ ఫోకస్ అంతా తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ -రాకా- పైనే పెట్టారు. సన్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరు గుతోంది. గతంలో ఇద్దరి కాంబినేషన్‌లో రిలీజ్ అయిన -సరైనోడు- బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ నేపథ్యంలో బన్నీ కోసం బోయపాటి పవర్‌ఫుల్ మైథలాజికల్ టచ్ ఉన్న కథను సిద్ధం చేస్తున్నారని.. అది బన్నీకి బాగా నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జరుగుతోంది.అయితే ఏ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందన్నది అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. లోకేష్ ప్రాజెక్ట్ మాత్రం వచ్చే ఏడాది పట్టాలెక్కుతుంది. ఈ సినిమా షూటింగ్ కూడా లోకేష్ వేగంగానే పూర్తి చేస్తారు. ఈ విషయంలో లోకేష్ పెద్దగా సమయం తీసుకోరు. చిత్రీకరణ ముగించే విషయంలో లోకేష్ -లియో- స్ట్రాటజీ అనుసరిస్తారని చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. ఎలా చూసుకున్నా? బోయపాటి ప్రాజెక్ట్ పట్టాలెక్కాలంటే? ఎలా లేదన్నా రెండున్నరేళ్లకు పైగా సమయం పడుతుంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net